ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక


ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com
సుఫల
# అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 19 ఆగస్టు 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా
పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 152 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## అక్కచెల్లెల్లందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు : సీఎం రేవంత్‌రెడ్డి



# హైదరాబాద్ అభివృద్ధిలో క్షత్రియుల పాత్ర ఎనలేనిది

**కాంగ్రెస్‌కు అధికారంలోకి రావడంలో బోసురాజు క్రియాశీల పాత్ర**
**రాబోయే ఎన్నికల్లో క్షత్రియులకు టికెట్లు ఇస్తాం**
**క్షత్రియ సేవా సమితి అభినందన సభలో సీఎం రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్, ఆగస్టు 18 (అక్షరం న్యూస్ ):**

హైదరాబాద్ సర్వతోముఖాభివృద్ధిలో క్షత్రియుల పాత్ర ఎనలేనిదని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఆదివారం క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాజులకు శ్రమ, పట్టుదల ఎక్కువని, వారు ఏ రంగంలోనైనా రాణిస్తారని కొనియాడారు. సినీ రంగంలో కృష్ణంరాజు ఉన్నత స్థాయికి ఎదిగితే.. ఇప్పుడు ఆయన వారసుడు ప్రభాస్ హాలీవుడ్‌తో పోటీపడేలా రాణిస్తున్నారని ఉదహరించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో బోసురాజు అత్యంత క్రియాశీల పాత్ర పోషించారని చెప్పారు.కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ రాకపోయినా పార్టీ విజయం కోసం బోసురాజు కష్టపడి పనిచేశారని, అందుకే ఆయనకు రాహుల్ గాంధీ మంత్రి పదవి ఇచ్చారని తెలిపారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో క్షత్రియులకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. క్షత్రియుల తరఫున శ్రీనివాసరాజును తమ ప్రభుత్వంలో సలహాదారుగా నియమించామని, యంగ్ ఇండియా సిల్ యూనివర్సిటీ కో-చైర్మన్‌గా శ్రీనిరాజును నియమించామని చెప్పారు. ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెట్టాలని క్షత్రియులకు పిలుపునిచ్చారు. క్షత్రియభవన్ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించడంతోపాటు అవసరమైన సహకారాన్ని అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కర్ణాటక మంత్రి బోసురాజు, కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ తదితరులు పాల్గొన్నారు



# పబ్‌లు, స్పా సెంటర్లపై పోలీస్ అటాక్



**హైదరాబాద్, ఆగస్టు 18 (అక్షరం న్యూస్ ):**
హైదరాబాద్ నగరంలోని పబ్‌లలో ఎక్సైజ్ పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. కాగా జూబ్లీహిల్స్‌లోని పబ్స్ లో నిర్వహించిన తనిఖీల్లో మరోసారి డ్రగ్స్ కలకలం రేగింది. ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో 12 బృందాలు పాల్గొని హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని పబ్‌లలో డ్రగ్స్ సేవించిన 50మందిని అదుపులోకి తీసుకున్నారు.ఈ నేపథ్యంలో డ్రగ్స్ తీసుకున్నట్లు అనుమానంతో స్పాట్ డ్రగ్ టెస్టింగ్ చేశారు. పబ్‌లలో ఎవరైన డ్రగ్స్ సంబంధిత నేరాలకు పాల్పడితే ఆ పబ్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి తేల్చిచెప్పారు. హైదరాబాద్‌లోని పబ్స్‌పై నిరంతరం నిఘా ఉంటుందని, పబ్‌లలో డ్రగ్స్ సంబంధిత నేరాలపై సమాచారం ఇవ్వాలంటే 8712659638 నంబర్‌కు సమాచారం అందించాలని ఆయన తెలిపారు.డ్రగ్ ఫ్రీ హైదరాబాద్ డ్రైవ్ లో భాగంగా ఇటువంటి తనిఖీలు మరిన్ని జరుగుతాయని ఆయన తెలిపారు. కస్టమర్లను క్షుణ్ణంగా తనిఖీ చేశాకే అనుమతించాలని, పబ్ సిబ్బంది ఎవరైనా డ్రగ్ సంబంధిత నేరాలకు పాల్పడితే ఆ పబ్ లైసెన్స్ రద్దు చేస్తామని ఈ సందర్భంగా ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి తెలిపారు.

# సర్దార్ సర్వాయి పాపన్న జీవితం అందరికీ ఆదర్శం

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, ఆగస్టు 18 (అక్షరం న్యూస్ ):**
హైదరాబాద్ నగరంలోని రవీంద్రభారతిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న జీవితం అందరికీ ఆదర్శం అని అన్నారు.భవిష్యత్ తరాలకు పాపన్న స్ఫూర్తి గాథలు తెలియాలని అభిప్రాయపడ్డారు. పాపన్న గౌడ్ జయంతి రాష్ట్ర వ్యాప్తంగా అధికారికంగా నిర్వహించడం బలహీనవర్గాల పట్ల రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అని పేర్కొన్నారు. సర్వాయి పాపన్న స్వగ్రామాన్ని పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దుతామని కీలక వ్యాఖ్యలు చేశారు. పర్యాటక కేంద్రం నిర్మాణానికి రూ. 4.70 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.దీని బాధ్యత మంత్రి పొన్నం ప్రభాకర్ అని సూచించారు. ఇక అంతేకాదు.. సర్దార్ సర్వాయి పాపన్న జీవిత చరిత్ర గురించి ప్రజలకు తెలిసేలా పాకెట్ పుస్తకాలను ముద్రిస్తామని కీలక ప్రకటన చేశారు. ఇందిరమ్మ రాజ్యానికి కూడా సర్వాయి పాపన్న ఆలోచనలే మార్గదర్శకం అని అన్నారు. సర్దార్ పాపన్న చరిత్ర చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. గోల్కొండను కూడా దాదాపు 6 సంవత్సరాల కాలం పాటు పాలించాడంటే చాలా గొప్ప వీరుడనే చెప్పాలి.



# రుణమాఫీ పేరుతో మోసం..

## రాహుల్, ఖర్గేకు కేటీఆర్ లేఖ

**హైదరాబాద్, ఆగస్టు 18 (అక్షరం న్యూస్ ):**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్%ా% ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీకి లేఖరాశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రుణమాఫీ గుర్తు చేస్తూ.. అమలులో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును వివరించారు. తెలంగాణ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పేరుతో మోసం చేసిందని చెప్పారు.రాష్ట్రంలో రుణమాఫీ అందని లక్షలాది మంది రైతుల తరఫున ఈ లేఖ రాస్తున్నానని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా రోడ్లపై ఆందోళనలు చేస్తున్నారని.. రైతులందరికీ రుణమాఫీ చేయకుంటే వారి తరఫున కాంగ్రెస్ పార్టీపై పోరాడతామని ఆ లేఖ ద్వారా హెచ్చరించారు.

వరంగల్ రైతు డిక్లరేషన్ పేరిట రైతులకు రెండు లక్షల రుణమాఫీ హామీ ఇచ్చారని, కానీ ఈ ప్రభుత్వం అనేక షరతులు పెట్టి 40 శాతం మందికి మాత్రమే రుణమాఫీ చేసిందని కేటీఆర్ మండిపడ్డారు. 40 వేల కోట్ల రూపాయల రుణమాఫీ అని చెప్పి కేవలం 17 వేల కోట్ల రుణమాఫీతో రైతులను నట్టేట ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మీరు ఇచ్చిన హామీని నిలబెట్టుకుని రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యాప్తంగా రైతులు ఇప్పటికే రోడ్లపై ఆందోళనలు చేస్తున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి మాయ మాటలు చెప్పి రైతులను మోసం చేస్తున్నారని కేటీఆర్ చెప్పారు. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు లక్షరూపాయల రుణమాఫీ చేస్తేనే 17 వేల కోట్లు ఖర్చయిందని..ఏకంగా 36 లక్షల మంది రైతులు రుణవిముక్తులై లబ్ది చేకూరిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్నట్టు రెండు లక్షల రుణమాఫీ పూర్తయితే.. లబ్దిదారుల సంఖ్యతోపాటు రుణమాఫీ మొత్తం పెరగాలి, దాదాపు రెట్టింపు కావాలి. కానీ కేవలం 17,900 కోట్లతో రెండు లక్షల రుణమాఫీని పూర్తిచేశామనడం ముఖ్యమంత్రి డొల్లవాదనకు నిదర్శనమన్నారు. రైతులందరికీ రుణమాఫీ చేయకపోతే తాము వారి తరఫున పోరాడుతామని స్పష్టం చేశారు.



# తెలంగాణకు ఐదు రోజులపాటు వర్ష సూచన..



# బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకోం

ఆ ఖర్మ బీజేపీకి లేనే లేదు
కాంగ్రెస్, బీఆర్ఎస్ నాటకాలు
ప్రజలను డైవర్ట్ చేసేందుకే విలీనం అంశం
రైతు రుణమాఫీపై నిలదీస్తున్న జనం
బండి సంజయ్ హాట్ కామెంట్స్



# మంకీపాక్స్‌పై ప్రధాని మోడీ అప్రమత్తం

## అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష



# మంకీపాక్స్‌పై ప్రధాని మోడీ అప్రమత్తం

ఢిల్లీ: పలు దేశాల్లో డేంజర్ బెల్స్ మోగిస్తున్న మంకీపాక్ భారత్‌లోకి రాకుండా అడ్డుకునడమే లక్ష్యంగా ప్రధాని మోదీ ఆదివారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇప్పటికే ఈ వ్యాధిపై ప్రపంచ దేశాలకు హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ప్రిన్సిపల్ సెక్రటరీ డా.పీకే మిశ్ర నేతృత్వంలోని అధికారులతో బృందంతో ప్రధాని ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. మంకీపాక్స్‌ని ఎలా ఎదుర్కోవాలనే విషయంపై అధికారులు సమీక్షించారు.

మోదీ మాట్లాడుతూ.. "రాష్ట్రాల్లో టెస్టింగ్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలి. వ్యాధిని త్వరగా గుర్తించేలా చర్యలు చేపట్టాలి. ఈ ఏడాదిలో ప్రపంచ వ్యాప్తంగా 15,600 మంకీపాక్స్ కేసులు నమోదయ్యాయి. ఇప్పటికే మంకీపాక్స్‌తో 537 మంది మృతి చెందారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆరోగ్య అత్యవసర స్థితిని ప్రకటించింది. భారత్‌లో ఈ ఏడాది ఒక్క మంకీ పాక్స్ కేసు కూడా నమోదు కాలేదు" అని తెలిపారు. ఆఫ్రికాలోని అనేక రాష్ట్రాల్లో మంకీపాక్స్ విస్తరిస్తున్న దృష్ట్యా ప్రపంచ ఆరోగ్య సంస్థ.. ను పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీ ఆఫ్ ఇంటర్నేషనల్ కన్సర్న్ గా ప్రకటించింది.

కేసులను సత్వరమే గుర్తించాలి..

కేసులను సత్వరమే గుర్తించేందుకు నిఘా పెంచాలని, సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని ప్రధానమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ అధికారులను ఆదేశించారు. ముందస్తు రోగ నిర్ధారణ కోసం టెస్టింగ్ ల్యాబ్స్‌ని సిద్ధం చేయాలని సూచించారు. ప్రస్తుతం 32 ల్యాబ్‌లను పరీక్షల కోసం రెడీ చేశారు. వ్యాధిని అడ్డుకోవడానికి అందరూ కలిసికట్టుగా పని చేయాలని తెలిపారు. మంకీపాక్స్ లక్షణాలపై ప్రజల్లో విస్తృతమైన అవగాహన కల్పించాలని చెప్పారు.

# రాజ్యాంగంపై దాడి.. ప్రధాని మోదీపై రాహుల్ ఫైర్..

ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మోదీ రాజ్యాంగంపై, రాజ్యాంగ వ్యవస్థలపై దాడి చేస్తున్నారని అన్నారు. ఉన్నత ఉద్యోగాల్లో లేటరల్ రిక్రూట్‌మెంట్ ద్వారా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను బహిరంగంగానే లాక్కుంటున్నారని రాహుల్ గాంధీ విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగా నియామకం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ద్వారా కాకుండా.. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) ద్వారా జరుగుతోందని ఆరోపించారు. అత్యున్నత బ్యూరోక్రసీ వ్యవస్థతో పాటు దేశంలోని అన్ని అత్యున్నత స్థానాల్లో అణగారిన వర్గాలకు ప్రాతినిధ్యం లేదని తాను ఎప్పటినుంచో చెబుతూ వస్తున్నానని, ఆ వ్యవస్థను మెరుగుపరచడానికి బదులు, లేటరల్ ఎంట్రీ ద్వారా అణగారిన వర్గాలకు అత్యున్నత స్థానాల్లో చోటులేకుండా చేస్తున్నారని రాహుల్ గాంధీ విమర్శించారు. కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన లేటరల్ విధానం యుపిఎస్‌సికి సిద్ధమవుతున్న ప్రతిభావంతులైన ఎంతోమంది యువత హక్కులను దోచుకునేలా ఉందన్నారు. ఈ విధానాన్ని అణగారిన వర్గాలకు చెందాల్సిన రిజర్వేషన్లను లాక్కోవడంతో పాటు సామాజిక న్యాయంపై దాడిగా రాహుల్ పేర్కొన్నారు.

ఆ విధానానికి వ్యతిరేకం-రాహుల్ గాంధీ

లేటరల్ విధానం ద్వారా కేంద్రప్రభుత్వం ఐఏఎస్‌లను ప్రైవేటీకరిస్తుందని ఆరోపించారు. రిజర్వేషన్లను అంతం చేయడానికి ఇది మోదీ ఇచ్చిన హామీగా పేర్కొన్నారు. కీలకమైన ప్రభుత్వ పదవుల్లో బయట వ్యక్తులను కూర్చోబెట్టడం ద్వారా కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు ఎలాంటి దోపిడీ చేస్తారో చెప్పడానికి సెబీ ఉదాహరణ అని రాహుల్ గాంధీ తెలిపారు. ప్రయివేట్ రంగం నుండి వచ్చిన వ్యక్తిని మొదటిసారి చైర్‌పర్సన్‌గా నియమించారని ఆయన అన్నారు. ఇలాంటి చర్యల కారణంగా పరిపాలనా నిర్మాణం, సామాజిక న్యాయం రెండూ దెబ్బతింటున్నాయని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఇలాంటి చర్యలను ఇండియా కూటమి తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు.

నిరసనలకు అఖిలేష్ పిలుపు..



యూపీఎస్సీలో లేటరల్ విధానాన్ని సమాజ్‌వాదీ, బహుజన్ సమాజ్‌వాదీ పార్టీలు వ్యతిరేకించాయి. ఈ పథకానికి వ్యతిరేకంగా అక్టోబర్ 2న పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్ తెలిపారు. ప్రభుత్వ వ్యవస్థలను నిర్వీర్యం చేయడాన్ని సహించబోమన్నారు. మరోవైపు బీఎస్పీ చీఫ్ మాయావతి సైతం లేటరల్ స్కీమ్‌ను వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించారు. ఈ పథకం ప్రస్తుతం ఉన్న అధికారులతో పాటు యువత భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి అవకాశాలు లేకుండా చేస్తుందని మాయవతి పేర్కొన్నారు. 45 ఉన్నత ఉద్యోగాల్లో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ నిర్ణయం సరికాదన్నారు. ఎలాంటి నియమాక ప్రక్రియ లేకుండా ఖాళీలను భర్తీ చేయడం సరికాదని.. ఇలా చేయడం రాజ్యాంగ విరుద్ధమని మాయావతి పేర్కొన్నారు.

# ప్రభాస్ లేకుండా బాహుబలిని ఊహించలేము : సీఎం రేవంత్

హైదరాబాద్ లో క్షత్రియ సేవా సమితి నిర్వహించిన అభినందన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. క్షత్రియులు గెలుపుకు, నమ్మకానికి మారుపేరని అన్నారు. క్షత్రియులు కష్టపడే గుణం కారణంగా ఎక్కడైనా విజయం సాధించవచ్చన్నారు.

ఇదే సామాజికవర్గానికి చెందిన ప్రభాస్ తెలుగు సినిమా ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశారన్నారు. ప్రపంచాన్ని మన తెలుగు చిత్ర పరిశ్రమ వైపు తిప్పింది మన బాహుబలి అని.. ప్రభాస్ లేకుండా బాహుబలిని ఊహించలేము అని తెలిపారు. ఈ సందర్భంగా దివంగత నటుడు కృష్ణంరాజుతో తనకున్న అనుబంధాన్ని రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు.

"నాకంటే గొప్పవాళ్లు వేదిక ముందు వినయంగా ఉన్నారు. అదీ క్షత్రియుల గొప్పతనం, కొంపల్లిని పెద్ద నగరంగా చేసింది క్షత్రియులే. మీడియాలో కూడా రాజులే రాణిస్తున్నారు. వారు ఏ రంగంలోకి వచ్చినా రాణిస్తారు. కృష్ణంరాజు పేరు లేకుండా తెలుగు సినిమా పేరు చెప్పలేం. ఆయన మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం. బాలీవుడ్లో సత్తా చాటిన దర్శకుడు రామ్గోపాల్ వర్మ నాకు మంచి మిత్రుడు. హాలీవుడ్ రేంజ్ సినిమా బాహుబలిని ప్రభాస్ లేకుండా ఊహించలేం.



విశ్రాంత ఐఏఎస్ శ్రీనివాసరాజును ప్రభుత్వ సలహాదారుగా నియమించాం.. వారి ద్వారా మీరు నన్ను కలవొచ్చు. అల్లూరి సీతారామరాజు, కుమరం భీం స్ఫూర్తితో కొన్నేళ్లుగా పోరాడి ప్రభుత్వం ఏర్పాటు చేశాం. ఫ్యూచర్ సిటీలో రాజులు పెట్టుబడులు పెట్టండి.. మా ప్రభుత్వ సహకారం ఉంటుంది. క్షత్రియ భవన్ కోసం తెలంగాణ ప్రభుత్వం సహకరిస్తుంది. మళ్లీ క్షత్రియ భవన్లో కలుద్దాం" అని సీఎం రేవంత్ అన్నారు.

# ఐఫోన్ పిచ్చితో ఏం చేశాడంటే

ఫోన్లలో రారాజు ఐ-ఫోన్. మొబైల్ ధర కూడా అంతేలా ఉంటుంది. మంచి ఫీచర్స్, యాంటీ వైరస్ ఉండటంతో సాధారణ ఫోన్ల కన్నా రెట్టింపు ధర ఉంటుంది. కొత్త మోడల్ రిలీజ్ అయ్యిందంటే చాలు.. ఐ ఫోన్ లవర్స్ వెయిట్ చేసి మరి కొనుగోలు చేస్తారు. ఐ ఫోన్ అనేది స్టేటస్ సింబల్. మిడిల్ క్లాస్ పీపుల్ కొనడం, వాడటం సాధ్యం కాదు. మరి పూలు విక్రయించే వారు కొనడం సాధ్యమేనా.. లేదు.. కానీ ఓ యువకుడు మొబైల్ కోసం పట్టుబట్టాడు.

పూలు విక్రయిస్తూ..

ఆ యువకుడి తల్లి గుడి వద్ద పూలు విక్రయిస్తోంది. ఆమెకు కుమారుడు ఉన్నాడు. యువకుడికి ఐ ఫోన్ పిచ్చి పట్టుకుంది. మొబైల్ కొనుగోలు చేయాలని తల్లిపై ఒత్తిడి తీసుకొచ్చాడు. ఫోన్ అంటే ఫర్లేదు.. కానీ మొబైల్ ధర తెలిసి షాక్‌నకు గురైంది. వద్దులే అని చెప్పింది. కుమారుడు వినిపించుకోలే.. అతనికి ఉన్న ఏకైక అస్త్రం ప్రయోగించాడు. అన్నం తినడం మానేశాడు. అలా ఒకటి కాదు రెండు కాదు.. మూడు రోజుల నుంచి అన్నం తినడం లేదు. దాంతో చేసేదేమీ లేక ఐ ఫోన్ కొనిచ్చేందుకు ఆ తల్లి ఒప్పుకుంది. మొబైల్ కోసం ఇచ్చిన డబ్బులను సంపాదించి పెట్టాలని కుమారుడికి షరతు విధించింది. అందుకు కుమారుడు అంగీకరించడంతో కల నెరవేరింది.

షాపునకు రాగా..?

మొబైల్ కొనుగోలు చేసేందుకు తల్లి, కుమారుడు వచ్చారు. ఐ ఫోన్ కొనుగోలు చేసేందుకు రాగా ఇంటర్వ్యూ చేశారు. వారి గురించి తెలిసి ఆశ్చర్యపోయారు. 'నేను గుడి బయట పూలు విక్రయిస్తా. ఐ ఫోన్ కావాలని కొడుకు అడిగాడు. అంత డబ్బు పెట్టలేమని చెప్పా. గత మూడురోజుల నుంచి అన్నం తినడం మానేశాడు. ఆ క్రమంలో మొబైల్ కొనేందుకు ఇక్కడికి వచ్చా అని' ఆ తల్లి వివరించారు. ఆ వీడియోను సోషల్ మీడియా ఎక్స్‌లో షేర్ చేశారు. ఇంకేముంది ఆ వీడియో వైరల్ అయ్యింది. ఆ యువకుడి తీరును నెటిజన్లు తప్పు పట్టారు.



కష్టం తెలియదు

యువత విలువ, ప్రాధాన్యం లేకుండా ఉంటున్నారు. అందుకోసమే ఇలా కోరికలు కోరుతున్నారని నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగుల వద్ద ఇంత డబ్బు ఉండదు. నా కొడుకు అన్నం తినడం మానేస్తే.. నా సరుకులు మిగిలిపోతాయి అని ఓ యూజర్ సెటైర్లు వేశాడు. ఆ తల్లిని చూస్తే జాలి వేస్తోంది. కుమారుడికి మాత్రం అదేం పట్టదు. ఆ డబ్బుల కోసం తల్లి ఎంత కష్టపడిందో తెలియడం లేదని మరొకరు రాసుకొచ్చారు.



# మహిళల రక్షణలో బాధ్యులవ్వాలి

## ఉమెన్ సేఫ్టీ వింగ్ డీజీ శిఖాగోయెల్

**హైదరాబాద్, ఆగస్టు 18 (అక్షరం న్యూస్ ):**
సురక్షిత సమాజం కోసం రాష్ట్ర ఉమెన్ సేఫ్టీ వింగ్ చేపడుతున్న కార్యక్రమాలకు మద్దతు తెలుపాలని, మహిళల రక్షణలో బాధ్యులు కావాలని వింగ్ డీజీ శిఖాగోయెల్ ఎక్స్ వేదికగా కోరారు. దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న నేరాలపై స్వీయ అవగాహన అవసరమని తెలిపారు. మహిళలకు రక్షణ కల్పించే విషయాల గురించి తెలుసుకోవాలని సూచించారు. గృహహింస, లైంగిక వేధింపులను అడ్డుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. తమ పరిసరాల పరిధిలో ఎవరైనా అలా చేస్తే.. డయల్ 100కు కాల్ చేయాలని పిలుపునిచ్చారు. మహిళలపై జరిగే నేరాలు, లైంగిక వేధింపులు, ర్యాగింగ్, గుడ్, బ్యాడ్‌టచ్ వంటి అంశాలపై ఇంట్లోని మగ పిల్లలకు తెలియజేయాలని శిఖాగోయెల్ చెప్పారు.

# అక్కచెల్లెల్లందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు : సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 18 (అక్షరం న్యూస్ ):**
రాష్ట్రంలోని మహిళలందరికీ సీఎం రేవంత్ రెడ్డి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. మహిళల సాధికారతతో పాటు మహిళలను కోటీశ్వరులను చేసే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తోందని అన్నారు.

ఆరు గ్యారంటీల్లో భాగంగా మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్‌తో పాటు రెండు వందల యూనిట్ల ఉచిత గృహ విద్యుత్తు పథకాలను ఇప్పటికే అమలు చేసిందని గుర్తు చేశారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం తగినంత చేయూతను అందిస్తుందని తెలిపారు.

మహిళల రక్షణ, భద్రత విషయంలో ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుందని, ఎక్కడ మహిళల అభివృద్ధి, సంక్షేమం విషయంలో ఎక్కడా రాజీ పడేది లేదని అన్నారు. అక్కా చెల్లెళ్లందరికీ తమ ప్రభుత్వం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని, అందరి దీవెనలతో విజయవంతంగా ప్రజాపాలన సాగిస్తుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.

# బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకోం

**హైదరాబాద్, ఆగస్టు 18 (అక్షరం న్యూస్ ):**
బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందంటూ వస్తున్న వార్తలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. ఈ వ్యవహారంపై హాట్ హాట్ కామెంట్స్ చేశారు. విలీనం, పొత్తులు గంగలో కలవనీయండని అన్నారు. వాటితో ప్రజలకేం సంబంధం? అన్నారు. ఇదే అంశంపై ఇటీవల విపరీతమైన ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఆదివారం మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్‌పై, ఆ పార్టీ అగ్ర నేతలపై షాకింగ్ కామెంట్స్ చేశారు. కేసీఆర్, కేటీఆర్ పేరెత్తితేనే జనం రాళ్లతో కొట్టే పరిస్థితి ఉందన్నారు. బీఆర్ఎస్ అవుట్ డేటెడ్ పార్టీ అని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. ఆ పార్టీ ఎమ్మెల్యేల అవసరం కాంగ్రెస్‌కే ఉందన్నారు. అవినీతి పార్టీ బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకోవాల్సిన ఖర్మ బీజేపీకి లేదన్నారు.

రుణమాఫీ చేయలేని కాంగ్రెస్ సర్కారు..

కాంగ్రెస్ ప్రభుత్వంపైనా కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీ కాక రైతులు కాంగ్రెస్ దిష్టి బొమ్మలను కాల్చేస్తున్నా పట్టించుకోరా? అని నిలదీశారు. రుణమాఫీ సహా ఆరు గ్యారంటీలపై చర్చను పక్కదారి పట్టించేందుకే ఈ విలీన డ్రామాలను తెరమీదకు తీసుకువస్తున్నారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి ఆడుతున్న డ్రామాలని సంజయ్ ఫైర్ అయ్యారు. రుణమాఫీపై కాంగ్రెస్ మాట తప్పిందన్నారు. 64 లక్షల మంది రుణాలు తీసుకుంటే 22 లక్షల మందికే మాఫీ చేస్తారా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతులందరికీ రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చి.. ఎన్నికల్లో రూ. 40 వేల కోట్ల రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించి.. బడ్జెట్‌లో రూ. 26 వేల కోట్లు కేటాయించి.. చివరకు రూ. 17 వేల కోట్లు మాత్రమే మాఫీ చేస్తారా? అన్నారు.

# పబ్‌లు, స్పా సెంటర్లపై పోలీస్ అటాక్

స్పా సెంటర్లలోహైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాలలో స్పా సెంటర్ల ముసుగులో వ్యభిచార దందా యథేచ్ఛగా సాగుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈక్రమంలో చందానగర్‌లో పలు స్పా కేంద్రాలపై పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించి నలుగురు మహిళలు, ముగ్గురు విటులను అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు కేపీహెచ్‌బీలోని సెలూన్ షాప్‌పై పోలీసులు దాడులు చేయగా వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు బట్టబయలలైంది. దీంతో ముగ్గురు యువతులు, ఇద్దరు విటులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. స్పా సెంటర్లలో వ్యభిచారం కోసం ప్రత్యేక గదుల్ని ఏర్పాటు చేసినట్లు పోలీసులకు సమాచారం అందడంతో ఈ దాడులు నిర్వహించినట్లు తెలుస్తోంది.

# తెలంగాణకు ఐదు రోజులపాటు వర్ష సూచన..

**హైదరాబాద్, ఆగస్టు 18 (అక్షరం న్యూస్ ):**
రానున్న అయిదు రోజుల పాటు తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉత్తర ఇంటీరియర్ కర్ణాటకను ఆనుకొని తెలంగాణ మీదుగా కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం సముద్రమట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తులో నైరుతి దిశగా వంగి ఉందని తెలిపింది.

ఉపరితల ఆవర్తనంపై నుంచి ద్రోణి ఉత్తర ఇంటీరియర్ కర్ణాటక, తెలంగాణను ఆనుకొని ఉన్న ఆగ్నేయ ఆరేబియా సముద్రం మీదుగా కేరళగుండా సగటు సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్లు విస్తరించి ఉందని వివరించింది.

దీని ప్రభావంతో సోమవారం ఆదిలాబాద్, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వానలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, నాగర్ కర్నూల్, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం పేర్కొంది.

# సుప్రీంకోర్టులో వాదనల కోసమే

## అభిషేక్ మను సింఘ్వీకి రాజ్యసభ సీటు

**హైదరాబాద్, ఆగస్టు 18 (అక్షరం న్యూస్ ):**
రాష్ట్ర విభజన చట్టంలోని అపరిష్కృత అంశాలపై చట్టసభలతోపాటు సుప్రీంకోర్టులో బలంగా వాదనలు వినిపించేందుకే రాజ్యాంగ, న్యాయ కోవిదుడు అభిషేక్ మను సింఘ్వీని తెలంగాణ నుంచి రాజ్యసభకు పంపాలని కాంగ్రెస్ అధిష్ఠానాన్ని కోరినట్టు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన సీఎల్పీ సమావేశంలో ఎమ్మెల్యేలతో మాట్లాడుతూ.. అభిషేక్ మను సింఘ్వీని తెలంగాణ నుంచి రాజ్యసభకు పంపాలన్న ప్రతిపాదనను వెంటనే ఆమోదించిన కాంగ్రెస్ అధిష్ఠానానికి ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్ర పునర్విభజన చట్టం అమలులో రాజ్యాంగ, న్యాయపరమైన అనేక చికులు, అవాంతరాలు ఉత్పన్నమయ్యాయని చెప్పారు. వీటిపై చట్టసభలు, న్యాయస్థానాల్లో అభిషేక్ మను సింఘ్వీ గట్టిగా వాదిస్తారని చెప్పారు. మాజీ ఎంపీ కేకే పెద్దమనసుతో క్రమశిక్షణ కలిగిన కాంగ్రెస్ కార్యకర్తగా వ్యవహరించారని సీఎం రేవంత్ కొనియాడారు. సింఘ్వీ సోమవారం నామినేషన్ వేస్తారని చెప్పారు. రైతు కృతజ్ఞత సభ, సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహ ఆవిష్కరణపై ఢిల్లీ పెద్దలతో మాట్లాడి తేదీలు వెల్లడిస్తామన్నారు.



# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు.



**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా) ఆగస్టు 18, అక్షరం న్యూస్.**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 జయంతి వేడుకలు గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆదివారం సుల్తానాబాద్ పట్టణం లోని పాత జెండా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పం చ్ అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ మొలుగురి అంజయ్య గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వేగో ళం అబ్బయ్యగౌడ్, దళిత నేత న్యాతరి ప్రభాకర్,రజక సంఘం అధ్యక్షుడునిట్టూరి రాజేశం, పద్మశాలి నేత అడెపు అంబ దాస్ తో పాటు గౌడ సంఘం నాయకులు పులి రమేష్ గౌడ్, మంద శ్రీనివాస్ గౌడ్, అంతటి లచ్చయ్య గౌడ్, గడ్డం అంజ య్య గౌడ్, తోడేటి రాములు గౌడ్, చేపూరి రవీందర్ గౌడ్, పొన్నం తిరుపతి గౌడ్, కెక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, బత్తిని కృష్ణ గౌడ్, అంతటి చిరంజీవి గౌడ్, అనపురం శ్రీనివాస్ గౌడ్, అంతటి సాగర్ గౌడ్, కొయ్యడ ఎల్లయ్య గౌడ్, కర్ణాకర్ గౌడ్, మంద శ్రావణ్ గౌడ్, మంద శివ గౌడ్, అంతటి అబ్బి గౌడ్, మంద రంజిత్ గౌడ్, సంతోష్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్ తో పాటు అధిక సంఖ్యలో గీత కార్మికులు, బహుజన నాయకులు, గౌడ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ మహిళా మిత్ర ఆధ్వర్యంలో వృక్షాబంధన్ వేడుకలు





**జ్యోతి నగర్ ఆగస్టు 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

స్థానిక ఎన్టీపీసీ, అన్నపూర్ణ కాలనీలో తెలంగాణ మహిళా మిత్ర స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ గంగపుత్ర ఆధ్వర్యంలో ఆదివారం వృక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ మహిళా మిత్ర సభ్యురాల్లు వృక్షానికి రక్షా బందన్ కట్టారు.అనంతరం మాట్లాడుతూ " వృక్షాలు మానవ మనుగడకు రక్షణగా అనాదిగా నిలుస్తున్నాయని, వృక్షాలను మనందరం కాపాడితే అవి మనుషులకు, పర్యావరణానికి, జీవకోటి అంతటికి రక్షణగా ఉంటాయని, మనందరం చెట్లను, వృక్షాలను రక్షించుకోవాలని, అందుకోసమే వృక్షాలకు రక్షబందనం కట్టి వృక్షాబందన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని" అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మహిళా మిత్ర అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ గంగపుత్ర, మేడగోని స్వప్న గౌడ్, శ్యామల, జక్కెన శ్రీలత, గోలివాడ సరిత గంగపుత్ర, నసీమా, అక్తర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 18 అక్షరం న్యూస్**

బహుజన వీరుడు సర్దార్ సర్వయి పాపన్న 374వ జయంతి వేడుకలు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ సముదాయ మందిరం లో అంగరంగ వైభవంగా జరిగాయి. ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి పాపన్న చిత్ర పాఠానికి పూలమాలలు వేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ తో పాటు పెద్దపల్లి జిల్లా గౌడ ఆఫిసియల్స్ ప్రొఫైసినల్స్ అసోసియేషన్( గోపా) జిల్లా అధ్యక్షులు బాలసాని వెంకటేశం గౌడ్ తో పాటు జిల్లా కు చెందిన గౌడ సంఘాల నేతలు, అధికారులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన..సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్

**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 18 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండలం గొల్లగూడెం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాపా అప్పయ్య ముని మనవడు శియాన్ సింహ అన్నప్రసన కార్యక్రమానికి హాజరై చిన్నారిని సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ ఆశీర్వదించారు.
ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , సీనియర్ నాయకులు మువ్వా రోశయ్య, దీవెల కృష్ణయ్య, వేమిశెట్టి నాగన్న, గణేషుల రవి, కాపా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ ఐటి మంత్రి శ్రీధర్ బాబును అభినందించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**జ్యోతి నగర్ ఆగస్టు 18 పెద్దపల్లి జిల్లా అక్షరం**

రామగుండం. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ,
రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల శ్రీధర్ బాబు అమెరికా దక్షిణ కొరియా దేశాల్లో పర్యటన ముగించుకుని స్వదేశానికి వచ్చిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని శాలువాతో సత్కరించారు. శ్రీధర్ బాబు కి రాజ్ ఠాకూర్ కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.
కాగా రాష్ట్రానికి నిధులు తీసుకువచ్చిన తెలంగాణకు రికార్డ్ స్థాయిలో పెట్టుబడుల వెల్లువ లి36,000 కోట్లతో తిరగ రాయబడ్డ చరిత్రలి అమెరికాలో 31,502 కోట్లు, దక్షిణ కొరియాలో 4,500 కోట్లు,25 కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందాలు ముగించుకొని వచ్చిన, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎరువుల రేవంత్ రెడ్డి , మంత్రి శ్రీధర్ బాబు కి ఎమ్మెస్ రాజ్ ఠాగూర్ ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

## పాపన్న ఆశయాలను కొనసాగించాలి

## గౌడ సంఘం అధ్యక్షులు శ్రీశైలం గౌడ్



**కొడకండ్ల,ఆగస్ట్18(అక్షరం న్యూస్):**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి సందర్భంగా ఆదివారం రోజున మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు దేశగాని శ్రీశైలం గౌడ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.సంఘం అధ్యక్షుడు దేశగాని శ్రీశైలం గౌడ్ పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పాపన్న గౌడ్ ను స్మరించుకొని పాపన్న ఆశయాల ను కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం టీఎస్ ఈజిసి డైరెక్టర్ అందె యాకయ్య మాట్లాడుతూ పాపన్న ఆశయాలను బహుజనులు కొనసాగించాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో గౌడులు తమ సత్తా చాటాలని అన్నారు. అనంతరం ఉత్తమ ఉద్యోగిగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందు కున్న కొడకండ్ల ఏఎస్ఐ కత్తి రమేష్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిఎస్ ఈజీసి డైరెక్టర్ అందె యాకయ్య,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్, నాయకులు కుందూరు అమరేందర్ రెడ్డి,షేక్ అబ్దుల్లా, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎం.డి. నసీర్, బిజెపి నాయకులు సుంకర నేని కోటేశ్వర్,కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మసురం రవీందర్, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మసురం వెంకటనారాయణ, ఏఎస్ఐ కత్తి రమేష్ గౌడ్ పాల్గొనగా, గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి దూలం సతీష్, డైరెక్టర్లు మామిడి మల్లయ్య,నర్మెట శ్రీనివాస్,ఐల వెంకన్న,దూలం సోమయ్య,దూపటి వెంకన్న,సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేట మండల కేంద్రం ఒట్టిపోయింది.

## పాల కొరతతో చంటి పాపల తల్లిదండ్రులఆవేదన.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / దమ్మపేట మండలం/ ఆగస్టు 18/ అక్షరం న్యూస్ :-

గతం ఎంతో ఘన చరిత్ర కలిగిన దమ్మపేట మండల కేంద్రానికి నేడు పాలకొరత ఏర్పడిందని స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా పసిపాపల తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అసలు విషయానికి వస్తే గతంలో పాడి గేదెలను అధిక సంఖ్యలో పెంచేవారు, నేడు రైతులే గేదెలను పెంచడానికి భయపడాల్సిన పరిస్థితి వచ్చి పాడి పరిశ్రమలు వదిలేయడం వల్ల పాల కొరత ఏర్పడిందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. ఈ విషయం గురించి దమ్మపేట మండల జనసేన అధ్యక్షులు షేక్ రెహమాన్ మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ పాల కేంద్రాలను ఏర్పాటు చేసి, స్వయంగా పాలన సేకరించి ప్రజలకు సహకరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పాలకొరత గురించి దమ్మపేట మండల కాంగ్రెస్ నాయకులు పగడాల రాంబాబును వివరణ కోరగా త్వరలో జారే ఆదినారాయణ దృష్టికి తీసుకెళ్తానని స్థానిక ప్రజలు ఆవేదన చెందాల్సిన అవసరం లేదని ఆయన హామీ ఇచ్చారు

# విదేశీ విద్యకు మోక్షమెప్పుడో!

## ఆందోళనలో బ్రాహ్మణ విద్యార్థులు



హైదరాబాద్, ఆగస్టు 18 **అక్షరం న్యూస్**

పేద బ్రాహ్మణుల విదేశీ విద్యకు సంబంధించిన వివేకానంద విదేశీ విద్యా పథకంపై ప్రభుత్వం ఉదాసీన వైఖరి అవలంబిస్తున్నది. బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల విదేశీ విద్య కోసం ఇప్పటికే సంక్షేమ శాఖ దరఖాస్తులు తీసుకుంటున్నప్పటికీ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ మాత్రం దరఖాస్తులు ఆహ్వానించకపోవడంపై ఆశావహుల్లో ఆందోళన నెలకొన్నది. వివిధ కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించినప్పటికీ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ పాలకమండలిని ఏర్పాటుచేయకపోవడం, సంక్షేమ పరిషత్ చేపడుతున్న పథకాల కొనసాగింపునకు ప్రభుత్వం నుంచి గ్రీన్‌సిగ్నల్ రాకపోవడంపై బ్రాహ్మణ వర్గాలు ఆందోళన చెందుతున్నాయి.

బీఆర్ఎస్ సర్కారు హయాంలో ఏర్పాటు..

పేద బ్రాహ్మణుల సంక్షేమం కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌ను ఏర్పాటుచేసి వివిధ సంక్షేమ పథకాలను అమలుచేసిన విషయం తెలిసిందే. ఇందులో వివేకానంద విదేశీ విద్యా పథకం ముఖ్యమైనది. విదేశాల్లోని వివిధ యూనివర్సిటీల్లో ప్రవేశాలు పొందిన బ్రాహ్మణ విద్యార్థులకు ఈ పథకం కింద రూ.20లక్షల వరకు ఆర్థికసాయం అందిస్తారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏటా 100 నుంచి 150 మంది వరకు లబ్ధిపొందారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2024-25బడ్జెట్‌లో బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు రూ.50కోట్లు కేటాయించింది. అయితే, నిరుద్యోగుల కోసం ఉద్దేశించిన స్వయం ఉపాధి పథకం, వివేకానంద విదేశీ విద్యా పథకానికి సంబంధించి లబ్ధిదారుల బకాయిలు రూ.50 కోట్లకుపైగా పెండింగ్ ఉండడం గమనార్హం. విదేశీ విద్యాలయాల్లో 2024-25విద్యా సంవత్సరానికి ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతున్నది. కానీ, ప్రభుత్వం ఇప్పటివరకు ఈ పథకంపై స్పష్టత ఇవ్వకపోవడం, దరఖాస్తులు ఆహ్వానించకపోవడంతో విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారు.



# సజీవ సాక్ష్యం

**కాలం కాని సన్నల్లో కరిగిపోయే క్షణాలు రెప్పపాటులో జరిగే విశేషాలు గ్రామీణ జీవితాలు మాటల్లో చెప్పలేని ఎన్నో భావాలను ఒక్క ఫోటోతో చెప్పే విధంగా తీసిన చిత్రాలే ఈ 'పల్లవి 'చిత్రాలు**

**ప్రపంచ ఫోటోగ్రాఫర్ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం**

**భావితరాలకు మన పండగలు మన సాంప్రదాయాలు జీవన విధానం కళ్ళకు కట్టినట్టు కనబడే చాయ చిత్రాలే 'పల్లవి ఫోటోలు'**

రాజన్న సిరిసిల్ల జిల్లా /ఎల్లారెడ్డిపేట/ అక్షరం న్యూస్/ సెప్టెంబర్ :18

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన ముత్యాల ప్రభాకర్ రెడ్డి ఫోటోగ్రఫీని ఇష్టంతో నేర్చుకొని తెలంగాణ సాంస్కృతులు సాంప్రదాయలే కాకుండా వివిధ రాష్ట్రాల జీవనస్థితిగతులను తన కెమెరాతో బంధిస్తూ తనకంటూ ఒక ప్రత్యేకతను ఏర్పరచుకున్నారు తెలంగాణలోని బతుకమ్మ పండుగ ఆ2చార వ్యవహారాలు నాగోబా జాతర గుస్సాడి నృత్యాలు ఆదివాసీల జీవన విధానం గాంధారి పరిసర ప్రాంతాల్లో ఉన్న మధుర లంబాడ మరియు నాగార్జునసాగర్ ఏరియాలో ఉన్న లంబాడ పాపికొండల అందాలు అరకు గిరిజనుల దింసా డాన్స్. ఒరిస్సా లోని బోండా ఆదివాసి జీవన విధానంపై
గ్రామీణ పిల్లల ఆట పాటలను తన కెమెరాలు బంధిస్తున్నాడు
తెలంగాణ టూరిజం శాఖ ప్రభాకర్ రెడ్డి ప్రతిభను గుర్తించి అవార్డులు కూడా ప్రదానం చేసింది
ప్రభాకర్ రెడ్డి తీసిన చిత్రాలకు అంతర్జాతీయ స్థాయిలో పథకాలతో పాటు జాతీయస్థాయిలో బంగారు బతకాన్ని కూడా తెచ్చిపెట్టింది
1998 మొదటిసారి రాష్ట్రస్థాయి బహుమతి రావడంతో పాటు ఇప్పటివరకు ప్రతి సంవత్సరం ఎన్నో అవార్డులను సొంతం చేసుకున్నారు
రాబోయే తరానికి మన సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసే వారిదల ఉండాలని కొద్ది రోజుల్లో ప్రభాకర్ రెడ్డి తీసిన చిత్రాలను ఫోటో ప్రదర్శన ఏర్పాటు చేస్తానని తెలియజేశారు

సంతోషంగా ఉంది

..........

తెలంగాణ సంస్కృతులు సంప్రదాయాలలో భాగంగా బతుకమ్మ పండగ ప్రాముఖ్యత ఫోటోలను తీయడంతో పాటు భారతదేశంలో ఉన్న మారుమూల పల్లెలో ఆదివాసీల గిరిజనుల జీవన విధానాలపై తీస్తున్న ఫోటోలకు మంచి గుర్తింపు రావడం చాలా సంతోషంగా ఉంది
ముత్యాల ప్రభాకర్ రెడ్డి ఫోటోగ్రాఫర్
ఎల్లారెడ్డిపేట రాజన్న సిరిసిల్ల జిల్లా



# బడులకు వెయ్యికోట్ల బకాయి

## సివిల్ వర్క్స్ బిల్లులే 650 కోట్లు
## ఏదో ఒకటి తేల్చాలన్న విద్యాశాఖ



**హైదరాబాద్, ఆగస్టు 18 (అక్షరం న్యూస్) :**
రాష్ట్రంలో సర్కారు బడుల రూపురేఖలు మార్చేందుకు కేసీఆర్ సర్కారు చేపట్టిన 'మన ఊరు %-% మన బడి' ప్రశ్నార్థకమైంది. ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తారా? లేక ఆపేస్తారా? అన్నది ఇప్పటికీ తేలడం లేదు. దీనిపై ఏదో ఒకటి తేల్చాలని రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ప్రభుత్వానికి లేఖ రాశారు. పథకం కొనసాగింపు, పెండింగ్ బిల్లులు క్లియరెన్స్‌పై స్పష్టతనివ్వాలని లేఖలో ప్రస్తావించినట్టు తెలిసింది. మొత్తం 12 అంశాలతో బడులను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు కార్యక్రమాన్ని మూడు విడతలుగా అమలుకు గత ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధంచేసింది.

2022 మార్చి 8న వనపర్తిలో కార్యక్రమాన్ని ప్రారంభించింది. మొదటి విడతలో 9,123 స్కూళ్లను ఎంపిక చేసింది. వీటి అభివృద్ధికి రూ.3,497 కోట్లు అవసరమవుతాయని అప్పట్లో తేల్చారు. 9,123 బడుల్లో పనులు సైతం చేపట్టారు. స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలు చేపట్టిన పనులకు సంబంధించి వెయ్యికోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో రూ. 650 కోట్లు సివిల్‌వర్క్స్‌కు సంబంధించినవే! మరో రూ. 350 కోట్లు ఇతర పనులవి ఉన్నాయి. గత డిసెంబర్ నుంచి రూపాయి కూడా విడుదల కాలేదు.

# బడుగు వీరులకు గొడుగు పట్టింది కేసీఆరే

## మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, పొన్నాల లక్ష్మయ్య
## ఏదేని జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలి
## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్
## కేసీఆర్ హయాంలో గౌడన్నలకు చేయూత
## సిద్దిపేటలో మాజీ మంత్రి హరీశ్‌రావు వెల్లడి



**హైదరాబాద్, ఆగస్టు 18 (అక్షరం న్యూస్) :**
బడుగువీరులకు గొడుగు పట్టింది కేసీఆరేనని బీఆర్ఎస్ పార్టీ నేతలు పేర్కొన్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహరాజ్ 374వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న చిత్రపటానికి మాజీ మంత్రులు వీ శ్రీనివాస్‌గౌడ్, పొన్నాల లక్ష్మయ్య, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, కార్పొరేషన్ చైర్మన్లు పల్లె రవికుమార్, ఆంజనేయగౌడ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, రామమూర్తి, రాంనర్సింహగౌడ్ తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని గతంలో ఎవరూ నిర్వహించలేదని, తెలంగాణం సాధించిన తరువాత కేసీఆర్ బడుగు, బలహీనవర్గాల వీరులకు, త్యాగధనులకు సముచి గౌరవం ఇచ్చారని చెప్పారు. సర్దార్ సర్వాయి పాపన్న, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ సహా అనేకమంది త్యాగధనుల జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదని గుర్తుచేశారు. సర్వాయి పాపన్న విగ్రహానికి నిధులు కేటాయించారని, ట్యాంక్‌బండ్‌పై, అసెంబ్లీ ప్రాంగణంలోనూ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సామాన్యులందరూ సమానత్వంతో బతకాలని తన జీవితాన్ని పోరాటంగా మలచుకొన్న సర్వాయి పాపన్న ఆదర్శ ప్రాయుడని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య పేర్కొన్నారు. సిరిసిల్ల పట్టణంలో పర్యటించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. సర్వాయి పాపన్న జయంతిలో పాల్గొన్నారు. మొదటి బైపాస్‌రోడ్డులోని నర్సింగ్ కళాశాల చౌరస్తాలో పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కేటీఆర్ మాట్లాడుతూ.. బహుజన రాజ్యం కోసం, తెలంగాణపై నిరంకుశ శక్తులకు వ్యతిరేకంగా పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న పేరును జనగామ లేదా మరే జిల్లాకైనా నామకరణం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్వాయి పాపన్న ఆశయాలను సాధించే దిశగా గత కేసీఆర్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని గౌడన్నలకు తాటి, ఈత చెట్ల పన్నులు, గతంలో ఉన్న బకాయిలన్నింటినీ పూర్తి స్థాయిలో మాఫీ చేసిందని గుర్తుచేశారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకల్లో మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే హరీశ్‌రావు పాల్గొని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేసీఆర్ హయాంలో గౌడ కులస్థులకు చేయూత అందిస్తే.. కాంగ్రెస్ సర్కారు గీత కార్మికులను వేధింపులకు గురిచేస్తున్నదని ఆరోపించారు.

# దారుణంగా అవమానించారు.. తట్టుకోలేకపోయా..?

ఢిల్లీ: జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల వేళ జేఎంఎంలో సీనియర్ నేత, మాజీ సీఎం చంపై సోరెన్ కాక రేపుతున్నారు. సీఎం పదవికి రాజీనామా చేసిన నెలన్నర రోజుల తర్వాత మీడియా ముందుకొచ్చారు. పార్టీలో తనకు అవమానం జరిగిందని, తట్టుకోలేక పోతున్నానని వివరించారు. హేమంత్ సోరెన్ బెయిల్ మీద బయటకు వచ్చిన తర్వాత జరిగిన పరిణామాలను తెలిపారు.

ఏమన్నారంటే..?

'హేమంత్ సోరెన్ బెయిల్ మీద బయటకు వచ్చిన తర్వాత పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయాయి. ముఖ్యమంత్రికి తెలియకుండానే ఎమ్మెల్యేల సమావేశం ఏర్పాటు చేశారు. సీఎల్పీ మీటింగ్‌కు మూడురోజుల ముందు నా కార్యక్రమాలను రద్దు చేశారు. ఓ ముఖ్యమంత్రి కార్యక్రమాలను ఇతరులు రద్దు చేయొచ్చా..? ప్రజాస్వామ్యం అంటే ఇదేనా..? నా నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో ఘోర అవమానానికి గురయ్యా అని' చంపో సోరెన్ ఉద్వేగానికి గురయ్యారు.

బాధపడ్డా..

'సీఎల్పీ సమావేశం తర్వాత చాలా బాధపడ్డా. ఏం జరిగిందో రెండు రోజుల వరకు నాకు అర్థం కాలేదు. నిశ్శబ్దంగా కూర్చొన్నా. సీఎం పదవి చేపట్టినప్పటి నుంచి ఏదైనా తప్పు చేశానా అని ఆలోచించా. అధికారం కోసం ఏ రోజు పాకులాడలేదు. కానీ నా ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. నా మనుషులు అనుకున్న వారే ఇలా చేశారు. ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలిగిన తర్వాత నాకు మూడు ఆప్షన్లు ఉండేవి. రాజకీయాల నుంచి వైదొలగడం, లేదంటే సొంతంగా సంస్థ ఏర్పాటు చేయడం, నాతో నడిచేందుకు ముందుకొచ్చే వారితో ప్రయాణం చేయడం. అలా ఓ నిర్ణయానికి వచ్చా. జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల కన్నా ముందే మరో పార్టీలో చేరతా అని' చంపై సోరెన్ స్పష్టం చేశారు.

ఆశ్చర్యపోయా..?

'సీఎం పదవి నుంచి వైదొలిగినప్పటి నుంచి ఈ రోజు వరకు నాకు అన్ని అవకాశాలు ఉన్నాయి. సీఎల్పీ సమావేశం ఏర్పాటు చేసి సీఎం పదవికి రాజీనామా చేయాలని కోరడంతో ఆశ్చర్యపోయా. అధికారం కోసం నేను ఏ రోజు పాకులాడలేదు. అందుకే వెంటనే పదవికి రాజీనామా చేశా. అది నా



ఆత్మగౌరవాన్ని దారుణంగా దెబ్బతీసింది. నలభై ఏళ్లకు పైగా పార్టీలో పనిచేస్తే నాకు ఇచ్చిన గుర్తింపు ఇదా..? ఇప్పుడే కాదు చాలా సందర్భాల్లో అవమానానికి గురయ్యా. ఆ తర్వాత ప్రత్యామ్నాయం గురించి ఆలోచించా అని' చంపై సోరెన్ స్పష్టం చేశారు. చంపై సోరెన్ బీజేపీలో చేరతారని ఊహాగానాలు జోరందకున్నాయి. అందుకోసమే ఢిల్లీ వచ్చారని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఆయన మాత్రం వ్యక్తిగత కారణాలతో హస్తిన వచ్చానని చెప్పుకుంటున్నారు.

# కులగణన తర్వాతే 'స్థానిక' ఎన్నికలు

## బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి
## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి
## హైదరాబాద్‌లో పాపన్న విగ్రహం: భట్టి విక్రమార్క
## సర్వాయిపేట అభివృద్ధికి రూ. 4.7కోట్లు మంజూరు



**హైదరాబాద్, ఆగస్టు 18 (అక్షరం న్యూస్) :**
కులగణన తర్వాతే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న స్వస్థలాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు రూ.4.7 కోట్లు మంజూరు చేశామని, హైదరాబాద్‌లో పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఈ మేరకు రవీంద్ర భారతీలో ఆదివారం జరిగిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి కార్యక్రమంలో మంత్రులు భట్టి, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు.

పాపన్న చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. బలహీన వర్గాలకు స్ఫూర్తినిచ్చేలా ప్రభుత్వం పాపన్న జయంతి వేడుకలను నిర్వహిస్తోందని చెప్పారు. పాపన్న జీవిత చరిత్రను ప్రచారం చేసేందుకు బీసీ సంక్షేమ శాఖ ప్రణాళికలు రూపొందిస్తే తక్షణమే ఆమోదిస్తామని తెలిపారు. హైదరాబాద్‌లో పాపన్న విగ్రహ ఏర్పాటు బాధ్యతను మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అప్పగిస్తున్నట్టు ప్రకటించారు. పాపన్న గౌడ్ ఆలోచనలనే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తన సందేశాన్ని పంపారని చెప్పారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బలహీన వర్గాల కోసం పోరాడిన మహనీయుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. ఇక, ములుగు కలెక్టరేట్‌లో జరిగిన పాపన్న జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి సీతక్క మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ చేశారు. ఇక, టీపీసీసీ కల్లుగీత కార్మిక విభాగం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లోనూ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.
కాగా సర్వాయి పాపన్న స్వగ్రామం కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం సర్వాయిపేటను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు రూ.4.7కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, ట్యాంక్‌బండ్‌పై సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, జనగామ జిల్లాకు పాపన్న పేరు పెట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోరారు. సిరిసిల్లలో నిర్వహించిన కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడు తూ గౌడన్నల సంక్షేమం కోసం కేసీఆర్ ఎన్నో పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు

## ఏసీబీ వలలో శ్రీముసలమ్మ ఆలయ ఈవో

### రూ.20వే ల లంచం తీసుకుంటుండగా పట్టివేత

కొత్తగూడ, మరిపెడ (మహబూబాబాద్ జిల్లా), ఆగస్టు 18: మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం గుంజేడు గ్రామంలోని శ్రీముసలమ్మ ఆలయ ఈవో భోగోజు భిక్షమాచారి ఆదివారం ఏసీబీ వలకు చిక్కారు. ఓ దుకాణదారుడి నుంచి రూ.20వేలు లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ అధికారులు పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ సాంబయ్య తెలిపిన వివరాల ప్రకారం... శ్రీముసలమ్మ ఆలయం ఆవరణలో దేవాదాయశాఖ ఆధ్వర్యంలో కిరాణ దుకాణం ఏర్పాటు చేశారు.
గత మే 29న టెండరులో గుంజేడుకు చెందిన పాల్తి రాములు ఈ దుకాణాన్ని దక్కించుకోగా హైదరాబాద్‌కు చెందిన నల్లెపు సాంబయ్య దీన్ని నడుపుతున్నాడు. ఈ దుకాణంలో మద్యం అమ్ముతున్నారని గత జూన్ 11న దుకాణాన్ని దేవాదాయ శాఖ సీజ్ చేసింది. దాన్ని మళ్లీ తెరిచేందుకు సాంబయ్య అనుమతి తెచ్చారు.అయితే షాపు పునరుద్ధరణకు లంచం ఇవ్వాలని ఈవో భిక్షమాచారి డిమాండ్ చేయగా.. సాంబయ్య ఏసీబీ అధికారులను సంప్రదించారు. ఆదివారం పథకం ప్రకారం ఈవోకు సాంబయ్య రూ.20 వేలు ఇస్తుండగా.. ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. మరోవైపు మరిపెడలోని భిక్షమాచారి ఇంట్లో ఆదివారం రాత్రి వరకు ఏసీబీ అధికారులు తనిఖీలు జరిపారు.




# 'విభజన'లో చిక్కులు..

## పునర్విభజన చట్టం అమల్లో పలు రాజ్యాంగ, న్యాయపరమైన సమస్యలు
## కేంద్రం పదేళ్లుగా చట్టాన్ని అమలు చేయడం లేదు
## చట్టసభల్లో, కోర్టుల్లో గట్టిగా వాదించాల్సి ఉంది
## అందుకే తెలంగాణ నుంచి రాజ్యసభకు సింఘ్వీ
## ఆమోదించిన అధిష్ఠానానికి ధన్యవాదాలు
## సీఎల్పీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
## తెలంగాణ నుంచి ఎంపికవడం గౌరవంగా భావిస్తున్నా: అభిషేక్ సింఘ్వీ
## నేడు ఉదయం అసెంబ్లీలో నామినేషన్ దాఖలు

హైదరాబాద్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర పునర్విభజన చట్టం అమల్లో రాజ్యాంగపరంగా, న్యాయపరంగా అనేక చిక్కులు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ చట్టాన్ని కేంద్రం పదేళ్లుగా అమలు చేయడం లేదన్నారు. పునర్విభజన చట్టంలోని అంశాలపై చట్టసభలతో పాటు సుప్రీంకోర్టులోనూ బలమైన వాదనలు వినిపించాల్సిన అవసరం ఉందని చెప్పారు. అందుకే రాజ్యాంగ, న్యాయకోవిదుడైన అభిషేక్ మను సింఘ్వీని తెలంగాణ నుంచి రాజ్యసభకు పంపాలని కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానాన్ని కోరినట్లు రేవంత్ వెల్లడించారు.

అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం చట్టసభలు, న్యాయస్థానాల్లో సింఘ్వీ గట్టిగా వాదనలు వినిపిస్తారని ఆకాంక్షించారు. తెలంగాణ నుంచి రాజ్యసభ అభ్యర్థిగా సింఘ్వీ పేరును తాము ప్రతిపాదించిన వెంటనే ఆమోదించినందుకు పార్టీ అధిష్ఠానానికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ నుంచి రాజ్యసభ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా సింఘ్వీ నామినేషన్ దాఖలు చేయనున్న నేపథ్యంలో పార్టీ ఎమ్మెల్యేలకు ఆయన్ను పరిచయం చేసేందుకు నానక్‌రామ్‌గూడలోని ఓ హోటల్‌లో ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి సీఎల్పీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్యనాయకులు, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థిగా సింఘ్వీని పార్టీ ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్‌రెడ్డి పరిచయం చేశారు. ఆయన అభ్యర్థిత్వాన్ని ఆమోదించినందుకు అధిష్ఠానానికి ధన్యవాదాలు తెలుపుతూ చేసిన తీర్మానాన్ని సీఎల్పీ ఆమోదించింది. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు.
ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు పెద్ద మనసుతో క్రమశిక్షణ కలిగిన కాంగ్రెస్ కార్యకర్తలాగా వ్యవహరించారని ప్రశంసించారు. ఇక వరంగల్‌లో రైతు కృతజ్ఞత సభ త్వరలోనే ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ ఈ నెల 20న చేపట్టాలని భావించినా.. వీలు కాలేదని తెలిపారు. రైతు కృతజ్ఞత సభ, రాజీవ్ విగ్రహావిష్కరణపై ఢిల్లీ పెద్దలతో మాట్లాడి త్వరలోనే తేదీలను వెల్లడిస్తామని చెప్పారు. సింఘ్వీ మాట్లాడుతూ.. తెలంగాణ నుంచి రాజ్యసభకు ఎంపిక కానుండడాన్ని తనకు లభించిన గౌరవంగా భావిస్తున్నానన్నారు.
భూస్వామ్య వ్యతిరేక పోరాటానికి, మహిళా సాధికారతకు తెలంగాణ ప్రాంతం ప్రతీక అని కొనియాడారు. దేశంలో కక్ష సాధింపు రాజకీయాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణతో పాటు అనేక రాష్ట్రాల్లో ఈ పరిస్థితి ఉందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ మరింత క్రియాశీలంగా పని చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. గతంలో రెండు సార్లు రాజ్యసభ సభ్యుడిగా పని చేశానని, విద్య, వైద్యంతో పాటు అనేక సమస్యలపై పెద్దల సభలో గళం వినిపించానని తెలిపారు.

సీఎం రేవంత్‌ను కలిసిన సింఘ్వీ

రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసేందుకు హైదరాబాద్‌కు సతీసమేతంగా వచ్చిన అభిషేక్ మను సింఘ్వీ.. జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లి, ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సింఘ్వీని సీఎం రేవంత్‌రెడ్డి శాలువా కప్పి సత్కరించారు. అంతకుముందు ఆదివారం ఉదయం శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న సింఘ్వీకి ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ తదితరులు స్వాగతం పలికారు.
అక్కడి నుంచి సింఘ్వీ నేరుగా కేకే ఇంటికి వెళ్లి, ఆయన్ను కలిశారు. అనంతరం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇంటికి వెళ్లారు. టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ సింఘ్వీ దంపతులకు కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయం నుంచి తీసుకొచ్చిన ప్రసాదాన్ని అందజేశారు. ఆ తర్వాత ప్రజాభవన్‌కు వెళ్లిన సింఘ్వీ డిప్యూటీ సీఎం భట్టితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.
కాగా, రాజ్యసభ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా సోమవారం ఉదయం 11 గంటలకు అభిషేక్ మను సింఘ్వీ నామినేషన్ దాఖలు చేయనున్నారు. సింఘ్వీ అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదిస్తూ సీఎల్పీ సమావేశంలోనే పలువురు ఎమ్మెల్యేల సంతకాల సేకరణను కూడా పూర్తి చేశారు. ఈ సీటుకు పోటీ చేసి గెలిచేంత సంఖ్యాబలం శాసనసభలో ఇతర ఏ పార్టీకీ లేదు. కాబట్టి సింఘ్వీ ఎన్నిక లాంఛనమే కానుంది.



## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -18(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండల కేంద్రం లో పట్టణ గౌడ సంఘము అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ బహుజన రాజ్య స్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి సందర్భంగా పాపన్న విగ్రహానికి ఘనంగా పూలమాలలు వేసీ పాపన్న పరిపాలనలో విజయాలను సంక్షేమాలను కీర్తించారు.అనంతరం కేక్ కట్ చేశారు ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని పలువురు నేతలు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ .మండల అధ్యక్షుడు కొండ యాదగిరి గౌడ్, యాదగిరి, దేవేందర్, రాజారాం ,బాలయ్య ,ఎల్లయ్య, లక్ష్మయ్య, శ్రీనివాస్, శేఖర్, దేవదాస్, సంతోష్ ,లక్ష్మణ్ గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# వినాయక విగ్రహాల ఏర్పాటుకు తప్పనిసరి అనుమతి తీసుకోవాలి

## గణేష్ మండప నిర్వాహకులు పోలీసుల సూచనలు తప్పక పాటించాలి -డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -18(అక్షరం న్యూస్ )**



ముస్తాబాద్ మండల పరిధిలోని అన్ని గ్రామాలవినాయక చవితి సందర్భంగా మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటించాలని, వినాయక విగ్రహ ప్రతిష్ట మండపాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తీసుకోవాలనిసిరిసిల్ల డిస్పీ చంద్ర శేఖర్ రెడ్డి మంటప నిర్వాహకులకు సూచించారు ఆదివారం .స్థానిక ముస్తాబాద్ మండల కేంద్రంలో గణేష్ మంటప నిర్వాహకుల తో ఎస్ ఐ గణేష్ ఆధ్వర్యంలో ఏర్పటు చేసిన సమావేశం కు హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ శాఖ రూపొందించిన గణేష్ మండపం నిర్వహణకు సంబంధించిన ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ , మండపమునకు సంబంధించిన సమాచారం కొరకు మాత్రమే రూపొందించినదని అన్నారు. గణేష్ ఏర్పాటుకు అనుమతి కోసం టిఎస్ పోలీస్ పోర్టల్ సైట్ నందు వివరాలను పొందుపరచాలని సూచించారు. గణేష్ విగ్రహం ప్రతిష్టించిన రోజు నుండి నిమజ్జనం వరకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ముఖ్యంగా యువత భక్తిభావంతో ఉత్సవాలు, ఊరేగింపులు నిర్వహించాలన్నారు. ఏదైనా సమస్య ఉత్పన్నమైతే పోలీసులకు సమాచారం అందిస్తే వెంటనే సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. గణేష్ ఉత్సవాలలో, నిమజ్జన ఊరేగింపులో ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. గణేష్ ఉత్సవ కమిటీలు, మండప నిర్వాహకులు పోలీసు శాఖ సలహాలు, సూచనలు పాటించి ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించుకోవాలన్నారు.

సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి రూమర్స్ వదంతులను నమ్మకూడదని ఎవరికైనా ఎలాంటి సందేహాలు ఉన్న సంబంధిత పోలీసులకు లేదా డయల్ 100సమాచారం అందించాలని అన్నారు. గణేష్ ఉత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, నిమజ్జనం ఉత్సవాలను అందరూ శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఆయన సూచించారు.ఈ సమావేశం లో మంటప నిర్వాహకులు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# అమ్మ దయ ఉంటే అంతా శుభమే జరుగుతుంది

## శ్రావణమాసపు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ : కొత్వాల



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఆగస్టు.18/అక్షరం న్యూస్**

అమ్మ దయ ఉంటే అంతా శుభమే జరుగుతుందని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలోని లక్ష్మీదేవిపల్లి మండలం పరిధిలోని బంగ్లోస్ ఏరియాలోని పోచమ్మతల్లి దేవాలయంలో ఆదివారం శ్రావణమాసపు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం ధర్మకర్త పల్లా రాజనర్సు ఆధ్వర్యంలో శ్రావణ మాస బోనాల జాతర ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపు లేపాక్షి హొటల్ నుండి మొదలై లక్ష్మీదేవిపల్లి అమ్మవారి దేవాలయం వరకు సాగింది. వివిధ రకాల వేషధారణలతో ఊరేగింపులో పాల్గొన్నారు. మహిళలు బోనాలతో పూజలు చేసారు. ఈ ఊరేగింపులో కొత్వాల పాల్గొన్నారు. దేవాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అమ్మవారిని ఎంతో నిష్ఠతో కొలిస్తే లోకానికి అంతా మేలు జరుగుతుందన్నారు. అమ్మకు సేవచేసే భాగ్యం, అదృష్టం పూర్వజన్మ సుకృతమని అన్నారు. ఈ కార్యక్రమాల్లో పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వై. వెంకటేశ్వర్లు, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, పైడిపల్లి మహేష్, కాపర్తి వెంకటాచారి, చిన్న పండు, అజిత్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రక్షణకు నూతన చట్టాలు తీసుకురావాలి

## దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మి

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 18/ అక్షరం న్యూస్ :**



దేశంలో మహిళలపై రోజురోజుకీ పెరిగిపోతున్న అగత్యాలను అరికట్టేందుకు నూతన చట్టాలను తీసుకువచ్చి మహిళలపై దాడులు చేసే వారిని కఠినంగా శిక్షించాలని దిశ ప్రొటెక్షన్ వెల్ఫెపోయారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మి డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని ఏఎంసీ కాలనీలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని కలకత్తాలో వైద్య విద్యార్థినిపై అత్యంత వాశ్వీకంగా అత్యాచారం చేసి హత్య చేయటం దుర్మార్గమైన చర్యని అన్నారు. వైద్య విద్యార్థి నీపై అత్యాచారం చేసి హత్య చేసిన దోషులను బహిరంగంగా శిక్షించాలని కోరారు. 78 సంవత్సరాల స్వతంత్ర భారతంలో మహిళల మానప్రాణాలకు రక్షణ లేకుండా పోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు సంవత్సరాల చిన్నారుల నుండి 60 సంవత్సరాల వృద్ధుల వరకు ప్రతిరోజు ఏదో ఒకచోట లైంగిక వేధింపులకు గురవుతున్నారని అన్నారు. మహిళలను రక్షించేందుకు పార్లమెంటులో నూతన చట్టాలను ప్రకటించి ఆడపడుచులను కాపాడుకోవాలని కోరారు. దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ సొసైటీ జాతీయ అధ్యక్షులు ఉపాధ్యక్షురాలు లా సూచనలతో వైద్య విద్యార్థిని మృతికి నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు

# మానవ మృగాలను బహిరంగ శిక్షించాలి

## ఐద్వ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ




**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 18/ అక్షరం న్యూస్ :**

అత్యంత పాశ్వికంగా వైద్య విద్యార్థినిని అత్యాచారం చేసి హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కోరుతూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా భద్రాచలం ఐద్వా పట్టణ కార్యదర్శి డి సీత లక్ష్మి, సీనియర్ నాయకురాలు నాదెళ్ల లీలావతి లు మాట్లాడుతూ ఒక మహిళా ముఖ్యమంత్రి గా ఉన్న పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో వైద్య విద్యార్థినిని ఘోరంగా మెడలు విరిచి , కళల్లో ,నోట్లలో రక్తం వచ్చేలా నరరూప రాక్షసుల అత్యాచారం చేసి హత్య చేసిన కీచకులను బహిరంగంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సంజయ్ రాయ్ హత్యాచారం కు పాల్పడ్డ దుర్మార్గుడు కి నాలుగు పెళ్ళిలు జరగగా ముగ్గురు భార్యలు వాడి టార్చర్ తట్టుకోలేక పారిపోగా నాలుగో భార్య మృతి చెందిందని అన్నారు.అలాంటి దుర్మార్గుడిని స్వేచ్ఛగా సమాజంలో తిరగనించడం వలనే వైద్య విద్యార్థినిపై హత్యాచారానికి ఒడిగట్టారని విమర్శించారు. ప్రభుత్వం ప్రకటించిన నిందితుడితో పాటు మిగితా కామందులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.మహిళా చట్టాలను సక్రమంగా అమలు జరిపి మహిళలకు రక్షణ కల్పించాలని ఈ సందర్భంగా వారు కోరారు .ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సక్కుబాయి ,జీవన జ్యోతి, ఫాతిమా ,వై పూర్ణిమ, వి పుణ్యవతి,జి నాగ లక్ష్మి,ఎం రమ,గౌతమి, కమిటీ సభ్యులు మున్నిస,ఎస్కె సమీమ,సలెహా, అహల్య భాను,సుధ ,ఎస్ కే చోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ జీవితంలో పదవి విరమణ సర్వసాధారణం

## టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చావా రవి -పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులకు సన్మానం



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 18/ అక్షరం న్యూస్ :**

ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఏదో ఒక రోజు పదవీ విరమణ చేయక తప్పదని పదవిలో ఉన్నంతకాలం చేసిన సేవలు ప్రతి ఒక్కరు గుర్తుంచుకునే విధంగా ఉండటమే ఉద్యోగ ధర్మం అని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి అన్నారు. ఆదివారం భద్రాచలం మండలంలో ఇటీవల పదవీ విరమణ పొందిన ఆర్ఎస్ బాలాజీ రాజు, కుంజ వెంకటరమణమూర్తి ను కలిసి పదవి విరమణ పొందిన సందర్భంగా వారిని సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా చావ రవి మాట్లాడుతూ పదవి విరమణ పొందిన ఉద్యోగులు భావి జీవితం సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఉద్యోగ కాలంలో వారు సంఘం అభివృద్ధికి చేసిన కృషిని ఈ సందర్భంగా చావా రవి ప్రత్యేకంగా ప్రశంసించారు. పదవి విరమణ అనంతరం మిగిలిన సమయాన్ని సంఘ సేవకు సామాజిక స్పృహతో సమయాన్ని కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి రాజు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ కృష్ణ, బి కిషోర్ సింగ్,జిల్లా ఉపాధ్యక్షులు బి మురళీమోహన్,జిల్లా ఎఫ్ డబ్ల్యు ఎఫ్ కన్వీనర్ ఎం వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు డి.తావూరియా , ఎస్ శైలజ,ఎస్ విజయ్ కుమార్, ప్రాంతీయ కార్యాలయ కన్వీనర్ టీవీఎస్ ప్రసాద్, ఐటీడీఎస్ సబ్ కమిటీ కన్వీనర్ తేజావత్ బాలు, బూర్గంపాడు అధ్యక్షులు ఎం సత్యనారాయణ, యుటిఎఫ్ సీనియర్ నాయకులు రాజా శ్రీనివాస్, భద్రాచల మండల ఎఫ్ డబ్ల్యు ఎఫ్ కన్వీనర్ సిహెచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు

# వైద్య విద్యార్థిని మృతికి నిరసనగా జే.డీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో సంఘీభావ ర్యాలీ.




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 28 /అక్షరం న్యూస్ : కలకత్తాలో వైద్య విద్యార్థిని మృతికి నిరసనగా భద్రాచలం పట్టణంలో జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ చేపట్టారు, ఈ కార్యక్రమంలో పలువురు స్వచ్ఛంద సంస్థ సభ్యులు మరియు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చారు గుల్ల శ్రీనివాస్ పాల్గొని వైద్య విద్యార్థిని మృతి క సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మరొక ముఖ్య సభ్యులు చాంబర్ ఆఫ్ కామర్స్ అధినేత కంభంపాటి సురేష్ కుమార్ మాట్లాడుతూ ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చట్టాలు తేవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జేడీ ఫౌండేషన్ కన్వీనర్ మాట్లాడుతూ వైద్యో నారాయణో హరి అనే మాటకు అర్థం తెలిపే ప్రాణాలు కాపాడే దేవుళ్ళ ను కాపాడుకోలేని పరిస్థితుల్లో ఉండటం చాలా బాధాకరం అని, కాబట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇటువంటి సంఘటనలు మరల జరగకుండా చట్టాలను రూపొందించాలని కోరారు .ఈ కార్యక్రమంలో జేడీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ హన్సీ సభ్యులు కడాలి నాగరాజు,యూసఫ్ మీయా, వేమూరి పవన్ రామోజు రాముడు, భీమవరపు వెంకటరెడ్డి, ఎస్ కే టి గ్రూప్ రాము, కొండిశెట్టి సత్యనారాయణ, పి ,వాసు, చారు గుల్ల పండు, త్రిబుల్ ఎక్స్ చక్రవర్తి, కే శ్రీనివాస్, ఉడతా రమేష్, చెంచు సుబ్బారావు, చారు గుల్ల దుర్గాప్రసాద్ , భద్రాద్రి మహిళా సమితి సీతా మహాలక్ష్మి, పద్మ, ముంతాజ్, జ్యోతి, మల్లిక , జానకి, ప్రభమని, మీడియా మిత్రులు పలు స్వచ్ఛంద సంస్థల సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# భారత బంధు కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే తెల్లం

## ఈ నెల 21 వ తేదీన సుప్రీం కోర్టు వర్గీకరణ తీర్పు కు వ్యతిరేకంగా జరగబోవు భారత్ బంద్ కరపత్రాలను విడుదల చేసిన భద్రాచలం నియోజకవర్గ స్థానిక శాసన సభ్యులు తెల్లం వెంకట్రావ్



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 18/ అక్షరం న్యూస్ :**

సుప్రీం కోర్టు వర్గీకరణ తీర్పు కు వ్యతిరేకంగా ఈ నెల 21 వ తేదీన జరగబోవు భారత్ బంద్ కరపత్రాలను విడుదల చేసిన భద్రాచలం నియోజకవర్గ స్థానిక శాసన సభ్యులు తెల్లం వెంకట్రావ్, ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి భద్రాద్రి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ 21 వ తేదీన జరగబోవు భారత్ బంద్ కు రవాణా వ్యాపార విద్య సంస్థలు ప్రజలు స్వచ్ఛందంగా ఈ యొక్క బంద్ కు సహకరించాలి అని మాల మేధావులు మాల ఉద్యోగులు మాల విద్యార్థులు బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి ముంపు మండలాల వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షుడు దేగల వంశీ మాట్లాడుతూ దళితులంతా ఏకమత్యంగా ఉండాలి అని అప్పుడే రాజ్యాధికారాన్ని సాధించవచ్చని ఈ వర్గీకరణ కుట్రపూరితంగా వుందని 21 వ తేదీన జరగబోవు భారత్ బంద్ ని విజయవంతం చేయాలి అని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో బర్ల రామకృష్ణ, పల్లంటి వెంకన్న , దేగల శివయ్య ,సతీష్, అల్లాడి సంతోష్, నక్క సందీప్, వలపర్ల విక్రమ్, కొత్త ప్రవీణ్, పెరమల్ల సురేష్,రవి, నాని, బన్నీ, కార్తీక్ పాల్గొన్నారు.

# అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీక రాఖీ



## ఐటీడీఏ పీవో బి రాహుల్

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 18 /అక్షరం న్యూస్ :**

అన్నా చెల్లెల అనుబంధం, ప్రేమ అనురాగానికి ప్రతీక రాఖి పండుగని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ తెలిపారు. రాఖి పండుగ సందర్భంగా ఏజెన్సీ ఏరియాలోని మారుమూల ఆదివాసి గ్రామాల లోనీ అన్నా, చెల్లెలు, విద్యార్థిని, విద్యార్థులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నా, చెల్లెలు ప్రేమానురాగాలతో, అనుబంధానికి ప్రతీకగా రాఖీ పండుగ జరుపుకుంటారని తెలిపారు. నాకు నీవు రక్ష ,నీకు నేను రక్ష , ఇద్దరము కలిసి దేశానికి రక్ష, అనే సోదరీ, సోదరా భావంతో రాఖీ పండుగను ఉత్సాహంగా జరుపుకోవాలని ఆయన కోరారు.

## ప్రశాంతంగా ముగిసిన పద్మశాలి సంఘం ఎన్నికలు



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగష్టు 18/ అక్షరం న్యూస్ :**
తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఎన్నికలు ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పద్మశాలి సంఘం ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పద్మశాలి సంఘం ఎన్నికల సందర్భంగా శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ భవనం భావన ఋషి కాలనీలో రంగారెడ్డి జిల్లా పరిధిలో గల 21/3/3 బూతులో 431 ఓట్లకు గాను 384 ఓట్లు అనగా 89 శాతం ఓట్లు పోలైనట్లు పోలింగ్ బూత్ ప్రొసిడింగ్ ఆఫీసర్ రమాదేవి తెలిపారు. ఓటింగ్ ప్రక్రియ సజావుగా సాగిందని, నిర్వాహకులు వెల్లడించారు. మంగళవారం ఓట్లను లెక్కించడం జరుగుతుందన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు కన్నేటి వెంకన్న కి నివాళులు అర్పించిన.. సాధు రమేష్ రెడ్డి



**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 18 (అక్షరంన్యూస్)**
ఖమ్మం రూరల్:– మంగళ గూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కన్నేటి వెంకన్న ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని సాధు రమేష్ రెడ్డి తెలియజేశారు.ఆయన వెంట ముఖ్య నాయకులు మద్ది మల్లారెడ్డి ,వీరెల్లి అప్పారావు, కొప్పుల చంద్రశేఖర్, బోజడ్ల వెంకటయ్య ,కొప్పుల కిషన్ రావు, వీరెల్లి ప్రసాద్, విరేల్లి సత్యనారాయణ, పాతూరి మోహన్ కాంపాటి వెంకన్న , కుమారులు కన్నేటి అనిల్, దినేష్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## దమ్మపేట మండల కేంద్రంలో రాఖీ పౌర్ణమి కి ముస్తాబైన దుకాణాలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / దమ్మపేట మండలం/ ఆగస్టు 18/ అక్షరం న్యూస్ :-**
మండల కేంద్రంలో అన్నా చెల్లిల్ల రక్తసంబంధానికి ప్రతీక గా నిలిచే రాఖీ పౌర్ణమి కి మండల కేంద్రం రకరకాల రాఖీల దుకాణాలతో ముస్తాబయింది. దమ్మపేట మండలంలోని స్థానిక బాలాజీ సెంటర్ నందు విధిగా నిర్వహించే రాఖీ దుకాణాలు అక్కా, తమ్ముడు, అన్నా, చెల్లెలను ఆకర్షిస్తున్నాయి. రక్తసంబంధీకులు ఎంతో ప్రాధాన్యత గా భావించే రాఖీ పౌర్ణమి కి రాఖీలు కొనడానికి షాపుల వద్ద బారులు తీరుతున్నారు.

## బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం మోపిన హైడ్రా

**చెరువులో నిర్మాణాలు చేయడానికి సహకరించిన నాయకులు అధికారుల పైన హైడ్రా చర్యలు తీసుకుంటుందా...? ఓ మహిళ ఎన్‌జీటీ కింద కోర్టును ఆశ్రయించినట్లు సమాచారం**
**10 ఎకరాల్లో అక్రమంగా నిర్మించిన ఓఆర్ఓ స్పోర్ట్స్ విలేజీని హైడ్రా అధికారులు కూల్చివేశారు.**





**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 18/ అక్షరం న్యూస్ :**
అక్రమంగా బఫర్ జోన్లు ఎఫ్టిఎల్ పరిధిలో నిర్మించిన నిర్మాణాలను హైడ్రా బృందం కూల్చివేసింది ఆదివారం నిర్వహించిన ఈ కూల్చివేతల్లో నార్సింగి మున్సిపాలిటీ అధికారులు టౌన్ ప్లానింగ్ అధికారులు ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు. ఆదివారం మండల పరిధిలోని గండిపేట్ చెరువు సమీపంలోని ఎఫ్టిఎల్ బఫర్ జోన్ల పరిధిలో నిర్మించిన నిర్మాణాలను కూల్చివేతలు చేపట్టారు. ప్రధానంగా గండిపేట్ మండల పరిధిలోని ఖానాపూర్‌లో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల పరిధిలోని సర్వే నెంబర్ 233/2 లో నిర్మాణాలు, సర్వే నెంబర్ 246 సర్వే నెంబర్ లో ఓఆర్ఓ స్పోర్ట్స్ లో 15 స్ట్రక్చర్లు ఉండగా సాయంత్రం ఏడు గంటల లోపు 12 స్ట్రక్చర్లను కూల్చివేశారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని గండిపేట్ చెరువులోని సర్వే నెంబర్ 63 లో అక్రమ నిర్మాణాలను, ఎఫ్‌టీఎల్ పరిధిలోని పాలమూరు గ్లో అనే హోటల్ నిర్మాణం పూర్తికాక ముందే అధికారులు కూల్చివేశారు. ఉదయం నుంచే టౌన్‌ప్లానింగ్, ఇరిగేషన్, జలమండలి అధికారులు కూల్చివేతలు చేపట్టగా పోలీసు శాఖ భారీ బందోబస్తును ఏర్పాటు చేసింది. దీంతో నిర్మాణదారులు హైడ్రా అధికారులతో వాదనకు దిగినా వారిని లెక్క చేయకుండా కూల్చివేతల ప్రక్రియను నిర్వహించారు. అధికారులకు యజమానులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. అడ్డుగా వచ్చిన వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

# బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్పూర్తిగా రాజ్యాధికారం సాధించాలి

**దొరల గుండెల్లో రైల్లు పరిగెత్తించి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిబీ యెర్రా కామేష్**
**బీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఆగస్టు.18/ అక్షరం న్యూస్:**
బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ హాజరయ్యి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా రఘునాథ పల్లి మండలం లోని ఖిలాసపూర్ గ్రామంలో 18 ఆగస్టు 1650లో కల్లుగీత కార్మికుల కుటుంబంలో జన్మించిన నారగోని సర్వాయి పాపన్న గౌడ్ నాటి గోల్కొండ పాలకులు కుతుబ్షాహీల ఆగడాలు సహించలేక తిరుగుబాటు చేసి గోల్కొండ కోటను పాలించిన బహుజన యోధుడని, యుద్దాలు వద్దురా కొడుకా మనది గీత వృత్తి..మనం అది చేసే బతకాలి అని సర్వాయి పాపన్న తల్లి అన్నప్పుడు, తాటి చెట్టు ఎక్కితే ఏమొస్తదమ్మ..ముంత కల్లు తప్ప, కొడితే గోల్కొండ కోటను కొట్టాలి రాజై పాలించాలని రాజ్యాన్ని ఏలిన, వెన్ను చూపని బహుజన యోధుడని, గడీల దొరల గుండెల్లో రైల్లు పరిగెత్తించి గోల్కొండ కోటపై బహుజన జండా ఎగురవేసి బహుజన రాజ్యం స్థాపించిన తొలి యోధుడని పేర్కొన్నారు. సర్వాయి పాపన్న స్పూర్తిగా తీసుకుని బహుజనులు బహుజన రాజ్యం స్థాపించాలని, ఆయన ఆశయ సాధన కోసం యువత ముందుకు సాగాలని అన్నారు. బహుజన పోరాట యోధుల చరిత్ర అగ్రవర్ణ పాలకులు మరుగున పడేట్లు చేస్తున్నారని నేటి యువత వారి కుట్రలను గ్రహించి సర్వాయి పాపన్న గౌడ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయ సాధన కోసం బహుజన రాజ్య స్థాపన కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో బహుజన కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు సాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి వీరు నాయక్, సుజాతనగర్ మండల అధ్యక్షుడు తడికమల్ల దిలీప్, తాటిపాముల హరికృష్ణ, వినయ్, సోను తదితరులు పాల్గొన్నారు.

## కోల్కత్తా లో డాక్టర్‌పై అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి..



**దళితరత్న డా. ఏర్పుల శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు – ఏ ఐ ఎస్ ఎస్ డి. తెలంగాణ రాష్ట్ర శాఖ**

**మెదక్ బ్యూరో, నర్సాపూర్ ఆగస్టు 19 ( అక్షరం న్యూస్ ):**
దేశంలోఆడపిల్లలకి రక్షణ కల్పించాలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్న లిదళితరత్న డా. ఏర్పుల శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు – ఏ ఐ ఎస్ ఎస్ డి. తెలంగాణ రాష్ట్ర శాఖ..ప్రభుత్వం బాధిత కుటుంబానికి ఒక ప్రభుత్వ ఉద్యోగం, 50 లక్షల ఆర్థిక సహాయం చేయాలి. ఇటువంటి ఉదాంతాలు తలెత్తకుండా కేంద్రాల రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలి. నిందితుని కఠినంగా శిక్షించాలని ఆల్ ఇండియా సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర పక్షం డిమాండ్‌జాతీయ భూమి దినపత్రిక సంగారెడ్డి జిల్లా.కోల్కత్తా నగరంలో ఆర్జిగర్ ప్రభుత్వ ఆసుపత్రిమెడికల్ కాలేజ్ లో జూనియర్ డాక్టర్ గా పనిచేస్తున్న మహిళ డాక్టర్ ను అమానుషంగా అత్యాచారం చేసి చంపేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ... ఈ సందర్భంగా దళిత రత్న డా. ఏర్పుల శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర నాయకుడు మాట్లాడుతూ దేశంలో ప్రతిరోజు ఆడపిల్లలపై అత్యాచారాలు జరుగుతున్నాయి అని అత్యాచారం– హత్యలను నివారించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నాయని, నిర్లక్ష్యం వీడకపోతే ఇవి ఇంకా పెరిగి అరాచకత్వం పెరిగే ప్రమాదం ఉన్నదని, డాక్టర్ పై జరిగిన అత్యాచారం– హత్య ఒకరే చేశారని నమ్మించి ఒక వ్యక్తిని అరెస్టు చేసి చేతులు దులుపుకునే ప్రయత్నం జరుగుతుందని, ఇది సామూహిక అత్యాచారమని డాక్టర్లు చెబుతున్నా ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్టు ఉండడం సరికాదని అన్నారు.ప్రభుత్వాలు భేటీ బచావో బేటి పడావో సబ్కా సాథ్ –సబ్ కా వికాస్ అని ఘనమైన నినాదాలు ఇస్తున్న దేశంలో ఉన్న ఆడపిల్లలకి రక్షణ కల్పించలేకపోవడం వైఫల్యానికి నిదర్శనమని తెలిపారు, బాధిత కుటుంబాని ప్రభుత్వం అన్ని రకాల ఆదుకోవాలని ఆ కుటుంబానికి ఒక ప్రభుత్వ ఉద్యోగం 50 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం రాష్ట్ర ప్రభుత్వం అందించాలని, నిందితులు ఎంతటి వారైనా అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

## గోల్కొండ కోటపై తెలంగాణ కీర్తి పతాకాన్ని ఎగరవేసిన సాహస వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న ...

**– జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి**



**ఖమ్మం /తల్లాడ ఆగస్టు 18 (అక్షరంన్యూస్)**
ఢిల్లీని పరిపాలించిన మొఘలులను ఎదిరించడమే కాకుండా, గోల్కొండ కోటపై తెలంగాణ కీర్తి పతాకాన్ని ఎగరవేసిన సాహస వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి అన్నారు. ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతిని పురస్కరించుకొని జిల్లా రెవెన్యూ అధికారిణి లకారం ట్యా%శీ%క్ బండ్ వద్ద ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం పోరాటం చేసిన గొప్ప వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో సర్దార్ సర్వాయి పాపన్న వీరగాథలను జానపద పాటలు, బుర్రకథల రూపంలో తెలంగాణ ప్రజలు పాడుకొని చైతన్యం పొందారన్నారు. నేటి తరానికి సర్దార్ సర్వాయి పాపన్న ఆదర్శమని, వారిని స్మరించుకుంటు, వారి ఆశయాలను కొనసాగించాలని జిల్లా రెవిన్యూ అధికారిణి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ.. అధికారిణి జి. జ్యోతి, తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కత్తి నెహ్రూ, రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షులు అమరగాని వెంకటేశ్వర్లు, వివిధ సంఘాల నాయకులు పెరుగు వెంకటరమణ యాదవ్, దూసరి శ్రీరాములు గౌడ్, కుమిలి శ్రీనివాసరావు, గాలి ఆంజనేయులు, ఆర్జేసి కృష్ణ, కూరాకుల నాగభూషణం, మామిడి వెంకటేశ్వర్లు, మూడు ముంతల సంగరాజు, అమరగాని వెంకన్నగౌడ్, బిచ్చాల తిరుమలరావ్ గౌడ్, బోడపట్ల సుదర్శన్ గౌడ్, గాలి అంజయ్య, మార్కం లింగయ్య గౌడ్, పగడాల నాగరాజు, బచ్చు విజయ్ కుమార్, లింగాల రవికుమార్, గోపగాని శంకర్ రావు, గద్దె వెంకట్రామయ్య, పి. విజయ్ కుమార్, వల్లెపు సోమరాజు, బట్టిపల్లి వెంకటేష్ గౌడ్, పిండిప్రోలు రామ్మూర్తి, బండి నాగేశ్వరరావు, డా. సురేందర్ గౌడ్, మందా రామారావు, వి. నిరోషా, ఎస్కె. సకీనా, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత, టెక్స్ టైల్ టెక్నాలజీ డిప్లొమా కోర్స్ లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపిన..

**జిల్లా చేనేత, జౌళీ శాఖ సహాయ సంచాలకులు ఎం. విజయలక్ష్మి**

**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 18( అక్షరంన్యూస్ )**
2024–25 సంవత్సరానికి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ, హైదరాబాద్ లో చేనేత, టెక్స్ టైల్ టెక్నాలజీ డిప్లొమా కోర్స్ లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా చేనేత, జౌళీ శాఖ సహాయ సంచాలకులు ఎం. విజయలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి లేదా తత్సమాన పరీక్షల్లో ఉత్తీర్ణులై, 1 జూలై, 2024 నాటికి బిసి/జనరల్ అభ్యర్థులు 23 సంవత్సరాలు, ఎస్సి/ఎస్టీ అభ్యర్థులు 25 సంవత్సరాల వరకు వారు కోర్సుకు అనుమతించబడతారని ఆమె అన్నారు. ఆసక్తి, అర్హత కల అభ్యర్థులు, వారి సర్టిఫికెట్లు www.tsht.telangana.gov.in వెబ్సైట్ ద్వారా పొందే అప్లికేషన్ తో నేరుగా కమీషనర్, చేనేత జౌళీ శాఖ కార్యాలయం, చేనేత భవనం 3వ అంతస్తు, నాంపల్లి, హైదరాబాద్–500001 కి లేదా సహాయ సంచాలకులు, చేనేత జౌళీ శాఖ, హన్మకొండ కార్యాలయానికి ఈ నెల 31లోగా సంప్రదించాలని ఆమె తెలిపారు. దరఖాస్తుల స్వీకరణకు 31ఆగస్టు, 2024 చివరి తేదీ అని సహాయ సంచాలకులు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.%రిరి

## మౌ మీతపై జరిగిన పైశాచిక దాడిని ఖండించండి ...

**కామందులను కఠినంగా శిక్షించాలి.. ప్రగత శీల మహిళా సంఘం.**




**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 18 (అక్షరంన్యూస్)**
తల్లాడ మండలం కేశవాపురం గ్రామంలో ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో కలకత్తా ఆర్ జి ఆర్ మెడికల్ కాలేజీ ఆస్పత్రిలో ఆగస్టు 8న నైట్ డ్యూటీ లో ఉన్న జూనియర్ రేసి డెంట్ డాక్టర్ మౌ మీత ను అత్యాచారం చేసి అతి దాయిణంగా ప్రాణాలు తీసిన కామందులను కఠినంగా శిక్షించాలని. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇంతవరకు దుండగులను అరెస్టు చేయకపోవడం ఆ ప్రభుత్వం వైఫల్యం అన్నారు. నిత్యం ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న డాక్టర్స్ ను అత్యాచారం చేసి హత్య చేయడం దుర్మార్గమని ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడే ప్రభుత్వాలు ఎంక్వైరీ కమిటీ పేరుతో కాలయాపన చేస్తూ నిర్లక్ష్యం చేస్తున్నారు. అలా కాకుండా పక్షపాతం లేకుండా విచారించి కామందులను కఠినంగా శిక్షించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఉప్పెర కుమారి అన్నారు. ఈ కార్యక్రమంలో బాసటి వెంకటమ్మ, మరియమ్మ, నతానేలు, యేసు, –కేత్, తదితరులు పాల్గొన్నారు.

# అవయవ దానంచేసి ఆరుగురికి జీవితలో వెలుగు పోసిండు

## -బ్రెయిన్ డెడ్ అయిన కుమారుడి అవయవదానానికి సహకరించి తల్లి



**రాజన్నసిరిసిల్ల జిల్లా/గంబిరావుపేట/ఆగస్టు18(అక్షరం న్యూస్)**

పుట్టెడు దుఃఖంలో ఉండి కూడా కన్నీటి శోకాన్ని కంట్రోల్ చేసుకొని బ్రెయిన్ డెడ్ అయిన తమ కొడుకు అవయవాలు దానం చేసి ఆరుగురి జీవితాల్లో వెలుగులు నింపిన సంఘటన గంభీరవుపేట మండలం నర్మల గ్రామంలో పలువురికి ఆదర్శంగా నిలిచింది.పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ మాతృమూర్తి చూపిన ఔదార్యం ఆరుగురికి పునర్జన్మనిచ్చింది. బ్రెయిన్ డెడ్ అయిన అ కొడుకు అవయవాలను దానం చేసి ఆదర్శంగా నిలిచింది ఆ కన్నతల్లి.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నర్మాల గ్రామానికి చెందిన ద్యానబోయిన నర్సింలు-దేవలక్ష్మి లకు కుమారడు ద్యానబోయిన నరేష్ (27), కూతురు నవిత ఉన్నారు.ద్యానబోయిన నర్సింలు రెండు సంవత్సరాలక్రితం అనారోగ్యంతో మృతి చెందగా,తండ్రి అనారోగ్యానికి చేసిన అప్పులు తీర్చడానికి, కుటుంబానికి అండగా నిలబడడానికి ద్యానబోయిన నరేష్ దుబాయి వెళ్లి, చెల్లి పెళ్లి చేసి మల్లి తిరిగి దుబాయ్ వెళ్దామని ఐదు నెలల క్రితం స్వగ్రామం నర్మాలకి వచ్చాడు. గత మంగళవారం లింగన్నపేట గ్రామంలో నరేష్ బంధువులు చనిపోగా,పోయి తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో గంభీరావుపేట మండల కేంద్రంలో రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొనడంతో నరేష్ కు తలకు తీవ్ర గాయాలయ్యాయి.నరేష్ తలలో రక్తస్రావం కావడంతో ఉన్నత వైద్యం కోసంఎల్లారెడ్డిపేట లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. నరేష్ పరిస్థితి విషమించడంతో ఇక బతికే అవకాశం లేదని ఇంటికి తీసుకెళ్లిపోవాలని వైద్యులు చెప్పడంతో,చేసేది లేక హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడివైద్యులు పరీక్షించి బ్రెయిన్డెడ్ అయ్యిందని, బతకదని చెప్పడంతో డాక్టర్స్ అవయవ దానం ఆవశ్యకత, అవగాహన కల్పించారు. అవయవదానం చేయాలని జీవన్ దాన్ సిబ్బంది కోరడంతో అ మాతృమూర్తి పుట్టాడు దుఃఖం లో ఉన్నా పెద్ద మనసు చేసుకుని అవయవ దానానికి అంగీకరించారు. దీంతో అతని రెండు మూత్రపిండాలు,కాలేయం,ఊపిరితిత్తులు మరియు గుండె తీసి జీవన్దాన్ ద్వారా భద్రపరిచారు.అవయవాల దానం ద్వారా మరో ఆరుగురికి ప్రాణదానం చేసినట్లయ్యిందని వైద్యులు తెలిపారు.శనివారం నరేష్ మృతదేహాన్ని స్వగ్రామం నర్మాల లో అంత్యక్రియలు నిర్వహించారు.

నరేష్ భౌతికంగా లేకున్నా అతని అవయవాల వితరణతో మరో ఆరుగురులో జీవించే ఉంటాడని అవయవ దానం చేయడం పట్ల నరేష్ మాతృమూర్తి కి పలువురు అభినందనలు తెలిపారు.ఇటు భర్త నర్సింలు,కొడుకు నరేష్ ఇద్దరు మృతి చెందడంతో ఆ కుటుంబం దిక్కులేని స్థితిలో పడింది.స్థానిక ప్రజాప్రతినిధులు,ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని,ప్రభుత్వ పరంగా సహాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**కామారెడ్డి జిల్లా/కామారెడ్డి:**

**ఎల్లారెడ్డి/ఆగస్టు 18/అక్షరంన్యూస్:**



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రంలోని తాడ్వాయి మండలం ఎర్రపహాడ్ గ్రామంలో సర్దార్ స ర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి ఉ త్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. ఈసందర్భంగా పాపన్న గౌడ్ విగ్రహా నికి పూలమాలలు వేసి ఘన నివాళులు అ ర్పించారు.బడుగు బలహీన వర్గాలనుఏకం చేసి గోల్కొండ కోటను ఏలిన మహావీరుడ ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జైగౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రం గోల్ల మురళి గౌడ్ నాయకులు అశోక్ గౌడ్, శివ గౌడ్, నందగౌడ్, లక్ష్మీనారాయణగౌడ్, కిషన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారి బదిలీ



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఆగస్టు 18(అక్షరం న్యూస్):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల వ్యవసాయ అధికారిగా పనిచేస్తున్న ఎండి. అఫ్జల్ పాషా వరంగల్ రైతు శిక్షణ కేంద్రానికి బదిలీ అయ్యారు. గత పది సంవత్సరాలుగా మండలంలో విధులు నిర్వర్తిస్తూ, వ్యవసాయ సేవలు, సలహాలు, సూచనలు ఇచ్చి మండల పరిధిలోని రైతుల మన్ననలు పొందారు. కాగా ఆయన స్థానంలో ఏవోగా ఎల్. పద్మ, ధర్మసాగర్ మండలం నుండి భీమదేవరపల్లి కి బదిలీపై రానున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

## కలకత్తా వైద్య విద్యార్థిని ని అత్యాచారం చేసిన నిందితుడిని నడిరోడ్డు పై ఉరితీయాలి

### 78 ఏళ్ల స్వతంత్ర భారతంలో మహిళలకు రక్షణ కరువు

### వైద్య విద్యార్థినిపై అత్యాచార ఘటనను నిరసిస్తూ గర్ల్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ (జిఐవో) ఆధ్వర్యంలో భారీ నిరసన




**ఖమ్మం జిల్లా/ కమాన్ బజార్/ ఆగస్టు.18/ అక్షరం న్యూస్ :**

గర్ల్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ పట్టణ శాఖ అధ్వర్యంలో ఆదివారం నాడు ఉర్దూ ఘర్ షాదీ ఖానా నుండి ర్యాలీ నిర్వహంచి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశం గర్ల్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ రిజినల్ ఆర్గనెజర్ హఫ్సా మేహ్విన్ మాట్లాడుతూ.... కలకత్తాలో డాక్టర్ మౌమిత అర్ధరాత్రి 36 గంటల వరకు కష్టపడి డ్యూటీ చేసి నిద్రపోతున్న ఆమెను, తెల్లవారుజామున మూడు గంటల సమయంలో సంజయ్ రాయ్ అనే దుర్మార్గుడు సభ్య సమాజం తలదించుకొనే విధంగా దారుణంగా అత్యాచారం చేసి దయ కరుణ, జాలి లేకుండా ముక్క ముక్కలుగా చేసి దారుణంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని అన్నారు. 78 ఏళ్ల స్వతంత్ర భారతంలో మహిళలకు రక్షణ లేకపోవడం ముఖ్యంగా మహిళా ఉద్యోగులు డాక్టర్లకి రక్షణ లేకపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. అనంతరం జిఐవో పట్టణ అధ్యక్షురాలు మాట్లాడుతూ ఖదిజతుల్ కుబ్రా దేశంలో నిర్భయ తరువాత దిశ తర్వాత అత్యంత దారుణమైన సంఘటన భారతదేశంలో జరగడం సభ్య సమాజాన్ని తలదించుకునే పరిస్థితిని తీసుకువచ్చిందని, ఇటు వంటి సంఘటనలకు పాల్పడిన వ్యక్తులను నడిరోడ్డులో ఉరితీసి గుణపాఠం చెప్పాలని అటువంటి చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో పట్టణ సెక్రటరీ సీమా నాజినీన్, క్యాంపస్ ఆర్గనైజర్ షిమ్రా , దావా ఆర్గనైజర్ అస్కియ అసఫ్, హలీమ, హఫ్సా సాదియ , షిఫా, నాహియ, ఫరీన అఫ్రీన్, అమ్రీన్ జమాఅతె ఇస్లామి హింద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు అస్మా అన్జుమ్, ఖిల్లా అధ్యక్షురాలు అస్ఫియ అన్జుమ్ నస్రీన్ , హాజిరా, సీమ, సుమయ్య మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు .

## హైకోర్టు న్యాయమూర్తి కాజా శరత్ ను కలిసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్...



**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 18 (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లాకు వచ్చిన హైకోర్టు న్యాయమూర్తి కాజా శరత్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఎన్ఎస్పీ గెస్ట్ హౌజ్ లో మర్యాదపూర్వకంగా కలిసి, పూలమొక్క అందించారు.

## ఖమ్మం నగర బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి.

### సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కి ఘన నివాళి ..



**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 18 (అక్షరంన్యూస్)**

బహుజనులకు రాజ్యాధికారం కోసం మొగలు రాజులను చీల్చి చెండాడి వాళ్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి గోల్కొండ కోటను ఏలిన యుద్ధ వీరుడు 12 మంది సైన్యంతో ఏర్పాటైన తన ప్రస్థానం అంచలంచలుగా 12 వేల మంది సైన్యాన్ని తయారు చేసిన గొప్ప వీరుడు మహానీయుడు బహుజన బిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఖమ్మం నగర బిఆర్ ఎస్ పార్టీ అద్వర్యంలో ఖమ్మం లకారం ట్యాంక్ బండ్ వద్ద వున్న పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆ మహానుభావుడిని స్మరించుకున్నారు. ఖమ్మం నగర బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చెర్మన్ కూరాకుల నాగభూషణం, గుండాల కృష్ణ ,మాజీ సుడా చెర్మన్ బచ్చు విజయ్ కుమార్, బిచ్చాల తిరుమలరావు ,అమరాగాని వెంకన్న, డోకుపర్తి సుబ్బారావు, మేకల సుగుణారావు, షకీనా, నిరోష, గౌతంబాబా, పొదిల నాగరాజు, ఉస్మాన్, దానయ్య, ముందటి కృష్ణారావు ,కోటి తదితరులు పాల్గొన్నారు.

## 20వేల లంచం తీసుకుంటు ఏసీబీ అధికారులకు చిక్కిన దేవాలయ ఈవో బిక్షమ చారి....





**మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ మండలం/ఆగస్టు 18 / అక్షరం న్యూస్ : -**

దేవాలయ ఆవరణలో పూజా సామాగ్రి విక్రయిస్తున్న యజమాని నుండి 20వేల లంచం తీసుకుంటుండగా దేవాలయ ఈవో బిక్షమ చారి ఏసీబీ అధికారులకు అడ్డంగా చిక్కిన ఘటన మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం చోటు చేసుకుంటుంది.మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం గుంజేడు ముసలమ్మ దేవాలయంలో ఈవోగా విధులు నిర్వహిస్తున్న బిక్షమాచారి. దేవాలయ ఆవరణలో పూజా సామాగ్రి విక్రయిస్తున్న దుకాణ యజమాని సాంబయ్యను గత మూడు సంవత్సరాలుగా ఇబ్బందులకు... గురి చేస్తూ... తన నుండి ప్రతి సంవత్సరం డబ్బులు వసూలు చేస్తున్నాడని అందులో భాగంగా గత కొద్ది రోజులుగా డబ్బులు ఇవ్వాలని లేకుంటే ఇక్కడ నుండి దుకాణం తీసేయమని బెదిరిస్తుండడంతో ఏసీబీ అధికారులను ఆశ్రయించానని అన్నారు. దేవాలయంలోని కౌంటర్ వద్ద పూజారి బిక్షమాచారికి 20వేల రూపాయలు ఇస్తుండగా ఏసీబీ డీఎస్పీ సాంబయ్య, ఎస్సై శ్యాంసుందర్, ఎల్ రాజు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

## భయభక్తులు కలిగి ఉండి చెడు తనమును విడనాడండి..

### ఆరాధనలో టీసీసీ వ్యవస్థాపక అధ్యక్షులు డేవిడ్ సుదర్శనం..

**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 18 (అక్షరంన్యూస్)**



కల్లూరు:సమాజంలో ప్రతిఒక్కరు దేవుని యందు భయభక్తులు కలిగి ఉండి చెడుతనమును విడిచి పెట్టాలని తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు భిషఫ్ ఎం. డేవిడ్ సుదర్శనం సూచించారు. ఆదివారం కల్లూరులోని చర్చిలో జరిగిన ఆరాధనలో ఆయన ప్రసంగించారు. ప్రజలు తమ తోటి వారిపై ప్రేమ, దయ, కరుణ కలిగి ఉండాలని సూచించారు. ప్రజలు దాతృత్వం చేసేటప్పుడు ఎంత గొప్పగా చేస్తే.. దేవుడు అంత సమృద్ధిగా మనకు వరాలు కురిపిస్తాడని పేర్కొన్నారు. నిత్యం ప్రశాంతత, నిండు మనసుతో దేవునికి సమర్పించాలని, అలా చేసినప్పుడే మనకు సమృద్ధిగా ఆరోగ్యం, శక్తి ఉంటుందని అన్నారు. పంచభూతాలు దేవుని వద్ద ఉన్నాయని, వాటిని ఆయన అందరికీ అందిస్తారని గుర్తు చేశారు. ప్రతిఒక్కరూ నమ్మిన వారిని మోసం చేయకుండా మనకు సహాయం చేసిన వారికి కృతజ్ఞత కలిగి ఉండాలని సూచించారు. యేసుక్రీస్తు సూచించిన మార్గంలో నడిస్తే ఎవరికి ఎటువంటి కొదవ ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అణిచివేతలకు వ్యతిరేకంగా సమర శంఖం పూరించిన ధీశాలి సర్వాయి పాపన్న

### సర్వాయి పాపన్నగౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలి జిల్లా కలెక్టర్ : జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ ఆగస్టు.18/ అక్షరం న్యూస్**



సర్వాయి పాపన్నగౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు.అదివారం బీ.సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐడిఓసి కార్యాలయం సమావేశ హాలులో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ , అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తో కలిసి పాల్గొని పాపన్న చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి అనుసరణీయమని పేర్కొన్నారు. మహనీయుల త్యాగ నిరతి నేటి తరాల వారు తెలుసుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. అన్యాయాన్ని ఎదురించేందుకు సర్వాయి పాపన్న గౌడ్ పోరాట తెగువ అసామాన్యమైనదని కొనియాడారు. మొఘల్ రాజుల కాలంలో దౌర్జన్యాలు, అణిచివేతలకు వ్యతిరేకంగా సమర శంఖం పూరించిన ధీశాలి సర్వాయి పాపన్న అన్నారు. పాపన్న గౌడ్ పోరాటాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. రాచరిక వ్యవస్థ కొనసాగుతున్న ఆ రోజుల్లో కులవృత్తిని నమ్ముకుని జీవిస్తున్న ఓ సాధారణ వ్యక్తి కుల వృత్తిపై పన్ను విధించడాన్ని వ్యతిరేకిస్తూ అసమాన ధైర్య సాహసాలతో పోరాటం చేయడం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని సర్వాయి పాపన్న తెగువను కొనియాడారు. సర్వాయి పాపన్నగౌడ్ మార్గదర్శకత్వం ఎంతో అనుసరణీయమని, ఆ మహనీయుని ఆశయాలకు అనుగుణంగా సామాన్యులకు ఫలాలు అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో అందరూ సమానులేననే భావన పెంపొందేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌడ కులాల వారికి తాటి బెల్లం తయారీకి, తాటి చెట్లు స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం ద్వారా నాటుటకు, మహిళా శక్తి సంఘాల ద్వారా తాటి బెల్లం విక్రయాల గురించి మరియు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్ర మన పిల్లల, భావితరాల వారికి తెలియజేయాలని, కులవృత్తిని ప్రోత్సాహకంగా సాగేందుకు పలు సూచనలు చేశారు. కాటమయ్య రక్ష పథకం ద్వారా గౌడ కులస్తులకు రక్షణ కిట్స్ అందించడం మరియు శిక్షణఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి ఇందిర, జిల్లా పరిపాలన అధికారి గన్యా, బండి రాజుగౌడ్, అందెం గంగరాజు , కె. గౌతమ్, ఆబ్కారి శాఖ టాస్క్ ఫోర్స్ ఎస్.ఐ., జె. రమేష్, ఆబ్కారి శాఖ ఎస్.ఐ , పాసిని వెంకన్నగౌడ్ , బి. రవి గౌడ్ , ఇజ్జగాని రవి గౌడ్ , కొదుమురి సత్యనారాయణ , బొర్రా జయమ్మ , మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని కలిసిన అభిషేక్ మను సింఘ్వీ..



**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 18 (అక్షరంన్యూస్)**

తెలంగాణ నుంచి రాజ్యసభ అభ్యర్థిగా సీనియర్ కాంగ్రెస్ నేత అభిషేక్ మను సింఘ్వీ సోమవారం నామినేషన్ దాఖలు చేయనున్న సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం ప్రజా భవన్ లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రజాభవన్ కి విచ్చేసిన అభిషేక్ మను సింఘ్వీకి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సోమవారం అసెంబ్లీలో రాజ్యసభ అభ్యర్థిత్వానికి దాఖలు చేయనున్న నామినేషన్ కార్యక్రమానికి రావలసిందిగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని ఆహ్వానించిన అభిషేక్ మను సింఘ్వీ. దీంతో ఆయన సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

## నేడు రాఖీ పౌర్ణమి పర్వదినం..



**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 18 (అక్షరంన్యూస్)**

అన్నా చెల్లెలు, అక్క తమ్ముడు అనురాగానికి ఆప్యాయతకు ప్రతీకగా నేడు రక్షాబంధన్ వేడుకలను జిల్లా ప్రజలు జరుపుకోనున్నారు. రక్షాబంధన్ పర్వదినం సందర్భంగా ఆడపిల్లల ందరూ ఇప్పటికే తమ పుట్టింటికి పయనం అయ్యారు. చిన్నారులు పెద్దలు ఆప్యాయత నడుమ వేడుకలను జరుపుకుంటా రు. దీంతో జిల్లాలో రాఖీలను అమ్ముకునే వ్యాపారస్తులు టెంట్లు వేసి వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా రకరకాల స్వీట్స్ తయారు చేసి అమ్మకాలు చేపడుతున్నారు. నేడు సోమవారం భారీగా రాఖీలు కామ స్వీట్లు అమ్ముడుపోయే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. దీంతో జిల్లాలోని అన్ని గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

# రైతులను మోసం చేసిన రేవంత్ రెడ్డి తక్షణమే పదవికి రాజీనామా చేయాలి

- రెండు లక్షల రుణమాఫీ ప్రతి రైతుకు వర్తించేలా చర్యలు తీసుకోవాలి బిఆర్ఎస్ పార్టీ నాయకులు :కిలారు నాగేశ్వరరావు
- పాల్వంచ లోని 1832 మంది రైతులకు గాను 591 మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగింది .....
- కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత శాంతి భద్రతలు అదుపు తప్పాయి కో అపరేటివ్ సొసైటీ వైస్ చైర్మన్ : కనకేశ్
-హరీష్ రావు క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ మూకలు దాడి మంచి పద్ధతి కాదు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు :రాజు గౌడ్



భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ ఆగస్టు.18/అక్షరం న్యూస్

రైతులను మోసం చేసిన రేవంత్ రెడ్డి తక్షణమే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కిలారు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. పాల్వంచ పట్టణ సీనియర్ నాయకులు కిలారు నాగేశ్వరరావు స్వగృహం నందు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్వంచ కో ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ తో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కిలారు నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేస్తానన్నటువంటి రెండు లక్షల రుణమాఫీని ప్రతి రైతుకు అందేలా చేయాలని ,కొంతమందికి మాత్రమే రుణమాఫీ చేయడం జరిగిందని, తక్షణమే ఈ ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీని ప్రతి రైతుకు వర్తించేలా చర్యలు తీసుకొని అందరికీ రుణ మాఫీ చేయాలని కోరారు. పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఇచ్చినటువంటి 6 గ్యారంటీలు, 420 హామీలలో ఒకటైనటువంటి రైతులకు రెండు లక్షల రుణమాఫీ అధికారంలోకి రాకముందు డిసెంబర్ 9వ తేదీనే రుణమాఫీ చేస్తామని, గద్దెనెక్కి ఆ తర్వాత మాటమార్చి ఆగస్ట్ 15 లోగా రాష్ట్రంలోని రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, ఎక్కడికి వెళితే అక్కడ ఉన్నటువంటి దేవుళ్లపై ప్రమాణాలు చేస్తూ ,కనీసం సగం మంది రైతులకు కూడా రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేసినటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని అన్నారు. ఆగస్టు 15వ తేదీకి రెండు లక్షల రుణమాఫీ సంపూర్ణంగా జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఆయన అనుచర మంత్రులు ప్రగల్బాలు పలుకుతున్నారని, తెలంగాణ రాష్ట్రంలో ఏ గ్రామంలో సంపూర్ణంగా రెండు లక్షల రుణమాఫీ జరిగిందో చూపించాలని, అందుకు తమ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఎక్కడికి రావడానికి అయినా సిద్ధంగా ఉన్నారని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ రైతులకు సంపూర్ణంగా జరగలేదు అనడానికి పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీలో ఉన్నటువంటి రైతుల జాబితాను పరిశీలిస్తే తెలుస్తుందని, ఈ యొక్క కో-ఆపరేటివ్ సొసైటీలో రెండు లక్షల రుణమాఫీకి 1832 మంది రైతులు అర్హులని జాబితా పంపించగా, మొదటి విడత లక్ష రూపాయల జాబితాలో 436 మంది రైతులకు రుణమాఫీ రాగా, రెండో విడత లక్షా యాభై వేల జాబితాలో 94 మంది రైతులకు రుణమాఫీ రాగా, మూడవ విడత రెండు లక్షల జాబితాలో 61 మంది రైతులకు మాత్రమే రుణమాఫీ వర్తించిందని, మొత్తం 1832 మంది రైతులకు గాను 591 మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని, మిగిలిన 1241 మంది రైతులకు రుణమాఫీ ఎందుకు చేయలేదో చెప్పాలని, పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ లో ఉన్నటువంటి 1832 మంది రైతులలో 32 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసి, 68 శాతం మంది రైతులకు రుణమాఫీ చేయకుండా ఉన్నటువంటి విషయాన్ని పరిశీలిస్తే, రాష్ట్రం మొత్తం కూడా రుణమాఫీ విషయంలో ఈ విధంగానే ఉన్నదని అర్థమవుతుందని, రాష్ట్రంలో ఏ గ్రామంలో సంపూర్ణంగా రుణమాఫీ జరిగిందో తెలపాలని ముఖ్యమంత్రి ఆయన సహచర మంత్రులను అడుగుతున్నామని, 6 గ్యారంటీలు 420 హామీలు ఏమయ్యాయని, మహిళలకు ఇస్తానన్న 2,500 రూపాయలు ఏమయ్యాయని, రైతు భరోసా 15,000 రూపాయలు ఎక్కడికి పోయాయని, కౌలు రైతు డబ్బులు, వ్యవసాయ కూలీలకు ఇస్తానన్న డబ్బులు ఏమయ్యాయి అని, వృద్ధులకు, వికలాంగులకు పెంచి ఇస్తానన్న పెన్షన్ ఏమైందని, నిరుద్యోగ భృతి ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. కల్ల బొల్లి కబుర్లు చెప్పి అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఇప్పుడు హామీలు అమలు చేయలేకపోతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఈ ఎనిమిది నెలల కాలంలో రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ అదుపు తప్పిందని ,ఎక్కడ చూసినా దాడులు, దౌర్జన్యాలు, మర్డర్లు, గంజాయి స్మగ్లింగ్లు మితి మీరిపోయాయని, గత తొమ్మిదిన్నర సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ పార్టీ పాలనలో లాండ్ ఆర్డర్ అదుపులో ఉండేదని, ఎక్కడ ఎటువంటి దాడులు జరగలేదని ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై గాని ఇతర ప్రజా ప్రతినిధులపై గాని ఎలాంటి దాడులు జరగలేదని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు క్యాంపు కార్యాలయం పై మొన్న అర్ధరాత్రి కాంగ్రెస్ మూకలు దాడి చేసి గేట్లను ధ్వంసం చేసి, ఫ్లెక్సీలను చింపివేసి నానా బీభత్సం సృష్టించడం చూస్తే ఒక శాసనసభ్యునికే రక్షణ లేకపోతే ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటో అని భయమేస్తోందని, ఈ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి ఏ విధంగా ఉందొ అర్థమవుతున్నదని, హరీష్ రావు క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ మూకలు దాడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని, కాంగ్రెస్ మూకలు ఈ విధంగానే భౌతిక దాడులకు దిగితే బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు చూస్తూ ఊరుకోరని తాము కూడా ఎదురుదాడులు చేయవలసి వస్తుందని హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్ మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినట్లుగా రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ కచ్చితంగా చేయాలని, కొంతమందికి మాత్రమే రుణమాఫీ చేసి మిగిలిన వారికి చేయక పోవడం రైతులను మోసం చేయడమేనని, తక్షణమే రుణమాఫీ కానీ రైతులందరికీ రుణమాఫీ చేయాలని, రైతు రుణమాఫీ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చకు కేటీఆర్ తో కలిసి రాష్ట్రంలోని ఏ గ్రామానికైనా వెళ్దాము ఎక్కడ సంపూర్ణంగా రుణమాఫీ జరిగిందో చూపించాలని విసిరిన సవాలను ముఖ్యమంత్రి స్వీకరించక పోవడంలోనే అర్థమవుతుందని, రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ మాట తప్పిందని ,అలాగే మొన్న రాత్రి సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావు క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ మూకలు దాడి చేయడం మంచి పద్ధతి కాదని, ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో పట్టణ మహిళా అధ్యక్షురాలు బట్టు మంజుల, టిఆర్ఎస్వి పట్టణ అధ్యక్షులు జూపల్లి దుర్గాప్రసాద్, కాలేరు సింధు తపస్వి, పత్తిపాటి శ్రీనివాసరావు, వాడపల్లి మహేష్, కంచర్ల రామారావు, వల్లపిన్ని వెంకటేశ్వర్లు, తోట లోహిత్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 20న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన..



ఖమ్మం/తల్లాడ ఆగస్టు 18 (అక్షరంన్యూస్)

ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఈ నెల 20న మంగళవారం పర్యటించనున్నారు. ఈ మేరకు క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా తొలుత పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తారన్నారు. అనంతరం ఉదయం 11.30 గంటలకు ములకలపల్లి మండలం మంగపేట గ్రామంలో పబ్లిక్ హెల్త్ సెంటర్ ను, అశ్వారావుపేట మండలంలోని నారాయణపురం, వినాయకపురం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనాలను ప్రారంభిస్తారని తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధి కార్యకలాపాలపై జిల్లా, నియోజకవర్గ, మండలస్థాయి అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తారని దయాకర్ రెడ్డి తెలిపారు.

## రైతు రుణమాఫీ సమస్యలు పరిష్కారం చేయాలి..

**రెండు లక్షల రూపాయలు రైతు ఎకౌంటు జమ చేయాలి..అఖిల పక్షం డిమాండ్.**



ఖమ్మం/ వైరా ఆగస్టు 18 (అక్షరంన్యూస్)

వైరా:- రైతు రుణమాఫీ సమస్యలు పరిష్కారం చేయాలి, రెండు లక్షల పైగా రుణం ఉన్న రైతులకు కూడా రుణమాఫీ డబ్బులు జమ చేయాలి వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో జరిగిన అఖిలపక్ష సమావేశం డిమాండ్ చేసింది , వైరా సాగు జీవం రైతుకు ఊతం సభ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణమాఫీ పూర్తి అయింది అని ప్రకటించారు కాని ఏభై శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ కాలేదు రుణమాఫీ లో ఉన్న సమస్యలు పరిష్కారం చేయాలి అని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మాజీ ఎంపిపి కట్టా కృష్ణార్జునరావు, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎస్ కె లాల్ అహ్మద్, కొప్పుల వెంకటేశ్వరరావు, వైరా సోస్తైటి మాజీ అధ్యక్షులు మందడపు మధుసూదనరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాణాల, వెంకటేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, మాదినేని ప్రసాద్ తెలుగు దేశం నాయకులు మేదరమెట్ల పూర్ణయ్య, మోత్కూరు వెంకటేశ్వరరావు, రామారావు, సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్ మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు రైతు సంఘం నాయకులు చింత నిప్పు చలపతిరావు, మల్లెంపాటి రామారావు, వనమా చిన్న సత్యనారాయణ, బాణాల శ్రీనివాసరావు, పైడిపల్లి సాంబశివరావు , ఎస్ డి పాషా వడ్లమూడి మధు యనమద్ది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రేచర్ల వారి వివాహ వేడుకో హాజరైన టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు ..



ఖమ్మం/ వైరా ఆగస్టు 18 (అక్షరంన్యూస్)

వైరా స్థానిక ఎస్విఎస్ గార్డెన్ నందు రేచర్ల శీను, అంజలి దంపతుల కుమారుడు రేచర్ల సాయిరాం ,అపర్ణ దంపతులను ఆశీర్వదించారు. వివాహ కార్యక్రమంలో వెంపటి రంగారావు, రేచర్ల రామారావు, రేచర్ల నాగేశ్వరావు, షేక్ అన్వర్ పాషా, కట్ల శ్రీ కాంత్, దండ్యాల నరసింహారావు, కంభంపాటి సత్యనారాయణ, రేచర్ల నరసింహారావు, బండ్ల కృష్ణయ్య తదితరులు వేడుక కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రసాయన ఎరువులు చల్లుతూ అస్వస్థకు గురైన కూలీలు..

**ఆరా తీసిన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి..**



ఖమ్మం/తల్లాడ ఆగస్టు 18 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని నూతనకల్ గ్రామానికి చెందిన 9 మంది వ్యవసాయ కూలీలు అన్నారు గూడెం లోని ఓ రైతు కు చెందిన వరి పొలంలో రసాయనిక మందులు చల్లుతూ వాంతులు తలనొప్పి కడుపునొప్పితో అస్వస్థతకు గురయ్యారు ఈ సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. దీంతో సకాలంలో స్పందించిన రైతులు అస్వస్థకు గురైన బాధితులను ఆటోలలో నూతనకల్లు గ్రామం తరలించి ఆర్ఎంపీ వద్ద ప్రాథమిక వైద్యం చేయించారు. తదుపరి 108 సహాయంతో కొంతమందిని నూతనకల్ గ్రామానికి చెందిన వరి కొల్లి రమేష్ ఆటోలో మరి కొంతమందిని కల్లూరు లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపర్డెంట్ వైద్యులు డాక్టర్ రమేష్, పీహెచ్సి వైద్యులు శ్రీవిద్య , శ్రీ జన్య, చెన్నూరు , తల్లాడ వైద్యులు గోపి తదితరులఆధ్వర్యంలో వైద్య సిబ్బంది వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రస్తుతానికి ఎటువంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు.స్పందించిన ఎమ్మెల్యే రాగమయి..నూతనకల్ గ్రామానికి చెందిన 9 మంది అస్వస్థ గురి కావడంతో ఇదే గ్రామానికి చెందిన రమేష్ సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కు ఫోన్ చేసి పరిస్థితిని వివరించారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే కల్లూరు పిహెచ్ సీ లోని డాక్టర్లను అలర్ట్ చేశారు. సకాలంలో అస్వస్థకు గురైన వారికి మెరుగైన వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకున్నారు. తల్లాడ మండలంలో ఎక్కడ ఏ ప్రమాదం జరిగిన తక్షణం స్పందించి ప్రజల ప్రాణాలు కాపాడుతున్న రమేష్ ను గ్రామస్తులు అభినందించారు.

## రాష్ట్ర సినియర్ అథ్లెటిక్స్ చంపియన్షిప్ లో భద్రాద్రి జిల్లా ఆథ్లెట్లు కు 6 పతకాలు ...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 18 (అక్షరంన్యూస్)



తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెదక్ , ఇందిరాగాంధీ స్టేడియం లో ఈ నెల 17 మరియు 18వ తేది లలో జరిగిన రాష్ట్ర సినియర్ అథ్లెటిక్స్ చంపియన్షిప్ లో భద్రాద్రి కొత్తగుడెం జిల్లా ఆథ్లెట్లు 10 మంది పాల్గొని 6 పతకాలు గెలుపొందారు. ఇందులో మూడు బంగారు పతకాలు ,మూడు రజిత పతకాలు గేలుపొందారని బద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ తెలిపారు .భద్రచలం కు చెందిన వర్స రాజు 800 మీటర్ల పరుగుపందెం లో పురుషుల విభాగం లో బంగారు పతకం , పాల్వంచ కు చెందిన స్ .మహేశ్వరీ ,జవెలిన్ త్రో మహిళ విభాగం లో బంగారు పతకం ,జె.రాజేశ్వరీ ,హేమార్ త్రో మహిళ విభాగం లో బంగరు పతకం ,రుద్రంపూర్ కు చెందిన పి .స్ .అభిలాష్ 200 మీటర్ల పరుగుపందెం పురుషుల విభాగం లో రజిత పతకం ,పాల్వంచ కు చెందిన వి .శృతి ,ట్రిపుల్ జంపు లో మహిళ విభాగం లో రజిత పతకం ,పి .హర్షిత ,జవెలిన్ త్రో యూత్ విభాగం లో రజిత పతకం గేలుపొందారని ఈ సందర్బముగా జిల్లా అథ్లెటిక్ కోచ్ పి .నాగేందర్ ,అథ్లెటిక్ కోచ్ శివ ,ఎం.శ్రీనివాస పీడీ శ్వేత లను జిల్లా క్రీడల అధికారి ఎం.పరంధామ రెడ్డి , రాష్ట్ర అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రటరి కె.సారంగపాణి ,అర్గనైజింగ్ సెక్రటరి పి .వెంకటేస్వరరెడ్డి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యకులు గొట్టపు రాధాకృష్ణ ఆభినందిచారు .

## రాఖీ పర్వదినం పురస్కరించుకొని ప్రజలకు మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు..

**భారతీయ సంప్రదాయంలో తోబుట్టువుల ప్రేమకు రక్షాబంధన్ ప్రతీక - మాజీ ఎంపీ నామ**

ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 18 (అక్షరంన్యూస్)



ఖమ్మం/హైదరాబాద్: సోదర, సోదరీమణుల ప్రేమకు ప్రతిరూపంగా రాఖీ నిలుస్తుందని బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు. రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలకు నామ నాగేశ్వరరావు ఆదివారం శుభాకాంక్షలు తెలిపారు. అన్న చెల్లెళ్ల అనుబంధం గురించి మాటల్లో చెప్పలేమన్నారు. తోబుట్టువుల మధ్య ప్రేమానుబంధాలకు రక్షాబంధన్ ప్రతీకగా నిలుస్తుందన్నారు. అక్కా చెల్లమ్మలందరికి రాఖీ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మహిళల కోసం బతుకమ్మ చీరెలు, ఒంటరి మహిళలకు ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్టు, కళ్యాణ లక్ష్మీ వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారన్నారు. 17వ లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ల బిల్లు ఆమోదం కోసం పార్లమెంట్‌లోనూ, బయటా బిఆర్ఎస్ ఎంపీలు పోరాడిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## మున్సిపాలిటీలోని సమస్యలను పరిష్కరించాలి ..

**ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజిత.**
**ఐద్వా ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై సర్వే...**



ఖమ్మం/ వైరా ఆగస్టు 18 (అక్షరంన్యూస్)

వైరా మున్సిపాలిటీలో పేరుకుపోయిన స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజిత కోరారు. ఆదివారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ బజార్, సోమవారం గ్రామంలో స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజిత మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీలో అంతర్గత రోడ్లు, డ్రైనేజీలను నిర్మించాలని, మురుగు నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని, కాళీ స్థలాల్లో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని, ప్రతిరోజూ త్రాగునీరు సరపరా చేయాలని, కరెంట్ కోతలు లేకుండా చూడాలని, పారిశుధ్యం మెరుగు పరిచి సీజనల్ వ్యాదులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. జ్వరాలతో బాధపడుతున్న వారి సంఖ్య పెరుగుతోందని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని కోరారు. ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని, మహిళలకు నేలకు 2500 పథకాన్ని ప్రారంభించాలని, రేషన్ షాపుల్లో అన్ని రకాల నిత్యావసర వస్తువులు అందించాలని, నూతన రేషన్ కార్డులు, వితంతు, ఒంటరి మహిళలకు పెన్షన్లు మంజూరు చేయాలని చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల ప్రమీల, బందెల అమృతమ్మ, రాయల సౌజన్య, బండారు కరుణ, బందెల సుశీల, యామాల రాణి, నూలు రోహిణేశ్వరి, బత్తుల అనిత, మేఘన, అనిత, కురువెల్లి సంధ్య, వేముల విజయకుమారి, సోను, షేనాజ్, కంకిపూడి శివరమ్మ, ప్రబావతి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాయిలు-అబ్బాయిలు మాట్లాడుకోవడం వల్లే.. అత్యాచారాలపై దీదీ పాత వ్యాఖ్యలు వైరల్



జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటన పశ్చిమ బెంగాల్ రాజకీయాలను కుదిపేస్తోంది. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా వైద్యులు ఆందోళనలకు దిగారు.మరోవైపు, రాష్ట్ర ప్రభుత్వంపైనా పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిణామాల వేళ అత్యాచారాలపై బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గతంలో చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు తాజాగా వైరల్‌గా మారాయి. అమ్మాయిలు, అబ్బాయిలు యథేచ్ఛగా మాట్లాడుకోవడం వల్లే రేప్ కేసులు పెరుగుతున్నాయంటూ నాడు ఆమె వ్యాఖ్యలు చేయడం గమనార్హం.
2012లో కోల్‌కతాలోని పార్క్ స్ట్రీట్ ప్రాంతంలో ఓ యువతి కదులుతున్న కారులో సామూహిక అత్యాచారానికి గురైంది. ఇది అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దీనిపై నాడు దీదీ స్పందిస్తూ.. "ఈ కాలంలో అమ్మాయిలు, అబ్బాయిలు స్వేచ్ఛగా మాట్లాడుకోవడం పెరుగుతోంది. గతంలో అమ్మాయి, అబ్బాయి ఒకరినొకరు చేయి పట్టుకుని కన్పిస్తే వారిని పట్టుకుని తల్లిదండ్రులకు అప్పగించేవారు. తల్లిదండ్రులు వారిని మందలించి సరిదిద్దేవారు. కానీ ఇప్పుడు అంతా ఓపెన్ అయిపోయింది. ఓపెన్ మార్కెట్ మాదిరిగా యువతకు అవకాశాలు ఉంటున్నాయి" అని వ్యాఖ్యానించారు.
కోల్‌కతా ఘటన.. వైద్యుల బదిలీలను ప్రశ్నించిన భాజపా.. ఇది అప్పట్లో తీవ్ర దుమారం రేపడంతో దీదీ తర్వాత వివరణ ఇచ్చుకున్నారు. తన వ్యాఖ్యలను వక్రీకరించారని మండిపడ్డారు. తాజాగా కోల్‌కతా హత్యాచార ఘటన వేళ నాటి మమతా బెనర్జీ వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. ఇలాంటి సీఎం హయాంలో న్యాయం దక్కుతుందని ఆశిస్తున్నారా? అంటూ కొందరు నెటిజన్లు విమర్శలు గుప్పిస్తున్నారు.ఇదిలా ఉండగా.. హత్యచార ఘటన వేళ రాష్ట్రంలో 42 మంది వైద్యులను ప్రభుత్వం బదిలీ చేయడం చర్చనీయాంశమైంది. మరోవైపు ఆ దారుణ ఘటనపై సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది. హత్యాచారం చోటుచేసుకున్న ఆర్‌జీ కార్ ఆసుపత్రి మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌ను సీబీఐ వరుసగా రెండో రోజు విచారించింది.

## ఉద్యోగుల బదిలీలకు ఏపీ ప్రభుత్వం ఆమోదం



**అమరావతి: (అక్షరంన్యూస్)**

ఉద్యోగుల బదిలీలకు సంబంధించి ఏపీ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. మొత్తం 12 శాఖల్లో బదిలీలకు ఆమోదం తెలిపింది. ఆగస్టు 19 నుంచి 31వ తేదీ వరకు ఉద్యోగుల బదిలీలపై ఉన్న నిషేధాన్ని తాత్కాలికంగా నిలివేస్తూ ఆదేశాలు జారీ చేసింది.రెవెన్యూ, పంచాయితీ రాజ్, పురపాలక, గ్రామ వార్డు సచివాలయలు, గనులు, పౌర సరఫరాలు, అన్ని ప్రభుత్వ శాఖల్లోని ఇంజినీరింగ్ ఉద్యోగులు, దేవాదాయ, అటవీ, రవాణా, పరిశ్రమలు, విద్యుత్, వాణిజ్య పన్నులు, స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖలోని ఉద్యోగుల బదిలీలకు అనుమతిచ్చింది. మరోవైపు ఉపాధ్యాయులు, వైద్యారోగ్య సిబ్బంది బదిలీలకు దూరంగా ఉన్నారు. ప్రజా సంబంధిత సేవల్లో ఉండే శాఖల్లో మాత్రమే బదిలీలకు అనుమతించినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఈ నెలాఖరు లోగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఎక్సైజ్ శాఖలో బదిలీలకు సెప్టెంబర్ 5 నుంచి 15వరకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## వైరల్ కావాలనుకున్నాడు.. విగతజీవిగా మారాడు..

### భయానకదృశ్యాలు వైరల్..



నాగ్‌పూర్: రీల్స్ సరదాతోనే లేదా ఫేమస్ అయ్యేందుకు ఈ మధ్య కొందరు ప్రమాదకర రీతిలో స్టంట్‌లు చేస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఎన్ని సంఘటనలు జరిగినా యువతలో ఈ వైరల్ పిచ్చి మాత్రం దలట్లేదు.తాజాగా మహారాష్ట్ర లోని నాగ్‌పు ర్‌లోనూ ఇలాంటి విషా దకర ఘటనే చోటుచే సుకుంది. సెలవు రోజున స్నేహితులతో కలిసి విహారయాత్రకు వెళ్లిన ఓ యువకుడు.. ప్రమాదకర స్టంట్ చేసి మృత్యువును కోరితెచ్చుకున్నాడు. పొంగిపొర్లుతున్న డ్యామ్ గోడపైకి ఎక్కి ప్రమాదవశాత్తూ నీటిలో కొట్టుకుపోయాడు. వివరాల్లోకి వెళితే..నాగ్‌పూర్ లోకి కాలామ్న ప్రాంతానికి చెందిన 23 ఏళ్ల ఆకాశ్ చకోలే.. స్వాతంత్ర్య దినోత్సవం రోజున స్నేహితులతో కలిసి స్థానిక పర్యటక ప్రాంతమైన మకర్‌ధోక్డా డ్యామ్‌కు వెళ్లాడు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఈ డ్యామ్ నిండి అలుగుపారుతోంది. దీంతో టూరిస్టులను ఆకర్షిస్తోంది. దీన్ని చూసేందుకు వెళ్లిన ఆకాశ్.. మరో ఇద్దరు స్నేహితులతో కలిసి ప్రమాదకర స్టంట్‌కు యత్నించాడు.ఈ ముగ్గురు నీరు పారుతున్న డ్యామ్ గోడను ఎక్కేందుకు ప్రయత్నించారు. వీరిలో ఆకాశ్ ఒక్కడే డ్యామ్ పైకి చేరగలిగాడు. మిగతా ఇద్దరు అతడిని కిందకు తీసుకొచ్చేందుకు చేయందించగా.. బ్యాలెన్స్ కోల్పోయి ప్రమాదవశాత్తూ అతడు డ్యామ్‌లో పడిపోయాడు. అప్రమత్తమైన రెస్క్యూ బృందాలు గాలింపు చేపట్టినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. కొన్ని గంటల తర్వాత అతడి మృతదేహాన్ని గుర్తించారు. ఇందుకు సంబంధించిన భయానక దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

## యథావిధిగా ఎన్టీఆర్ వైద్య సేవలు.. నెట్‌వర్క్ ఆస్పత్రుల సంఘం

అమరావతి: ఏపీలోని నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో యథావిధిగా ఎన్టీఆర్ వైద్యసేవలు కొనసాగుతాయని ఆస్పత్రుల సంఘం వెల్లడించింది. మంత్రి సత్యకుమార్‌తో రాష్ట్ర నెట్‌వర్క్ ఆస్పత్రుల సంఘం నేతలు శనివారం చర్చలు జరిపారు. అనంతరం.. సంఘం అధ్యక్షుడు విజయ్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. తమ సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించారని చెప్పారు. సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారన్న ఆయన.. పెండింగ్ బకాయిలు సోమవారం రూ.500 కోట్లు విడుదల చేస్తామని చెప్పారన్నారు. వచ్చే నెలాఖరు నాటికి మరో రూ.250 కోట్లు విడుదల చేయాలని మంత్రిని కోరినట్లు విజయ్‌కుమార్ పేర్కొన్నారు. నెట్‌వర్క్ ఆస్పత్రుల సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు.

# నిర్మాణంలో ఉండగానే మూడోసారి కుప్పకూలిన వంతెన



పట్నా: బిహార్‌లో నిర్మాణంలో ఉన్న ఓ వంతెన కూలిపోయింది. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదని అధికారులు వెల్లడించారు. బిహార్‌లోని ఖగారియా జిల్లాలో గంగా నదిపై అగువాని సుల్తాన్‌గంజ్ గంగా ) పేరుతో నిర్మిస్తున్న ఈ బ్రిడ్జ్‌లో ఓ భాగం ఒక్కసారిగా గంగానదిలో కూలిపోయింది.వంతెన కూలుతున్న సమయంలో అక్కడే ఉన్న స్థానికులు ఆ దృశ్యాలను రికార్డు చేశారు. ప్రస్తుతం ఆ వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఈ వంతెనకు ప్రమాదం జరగడం ఇది మూడోసారి. గతేడాది ఏప్రిల్‌లో తుఫాను కారణంగా వంతెన పిల్లర్లు కొంతభాగం కుప్పకూలిపోగా తిరిగి నిర్మాణం చేపట్టారు.
దీని నిర్మాణం కోసం బిహార్ ప్రభుత్వం రూ.1,717 కోట్లు కేటాయించింది. 2015లో నీతీశ్‌కుమార్ ఖగారియా - అగువాని ప్రాంతాల మధ్య గంగా నదిపై ఈ వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 2020 నాటికి ఈ వంతెన నిర్మాణం పూర్తికావాల్సి ఉండగా ఇప్పటికీ పూర్తికాలేదు. ఒకే వంతెన నిర్మాణం పూర్తికాకముందే మూడుసార్లు కూలడంతో నిర్మాణంలో నాణ్యత, ప్రాజెక్టు అమరికపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయినిర్మాణంలో ఉన్న వంతెన మూడుసార్లు కూలిపోవడంతో ప్రతిపక్షాలు నీతీశ్ కుమార్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నాయి. దీనిపై స్పందించిన ప్రభుత్వం నిర్మాణం చేపడుతున్న ఎస్ కే సింగ్లా కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు జరిమానా విధించింది. వంతెనను సొంత ఖర్చుతో పునర్నిర్మించాలని ఆదేశించింది. 2022 డిసెంబర్‌లో కూడా బిహార్‌లోని బెగుసరాయ్ ప్రాంతంలో బుర్హి గండక్ నదిపై నిర్మించిన వంతెనలో కొంత భాగం కూలిపోయింది. అదే ఏడాది నవంబరులో సీఎం నీతీశ్‌కుమార్ సొంత జిల్లా నలందలో నిర్మాణంలో ఉన్న వంతెన కూలిన ఘటనలో ఒక కూలీ చనిపోగా, మరో వ్యక్తికి తీవ్రంగా గాయాలయ్యాయి. అంతకుముందు కిషన్‌గంజ్, సహర్సా జిల్లాలో ప్రారంభానికి ముందే రెండు వంతెనలు కూలిపోయాయి.

# కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో హ్యూమన్ ట్రాఫిక్ పోలీసుల దాడి

**హైదరాబాద్: (అక్షరంన్యూస్)**

నగరంలోని కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాలుగవ రోడ్‌లో సెలూన్‌పై హ్యూమన్ ట్రాఫిక్ పోలీసులు తనిఖీ చేశారు. సెలూన్, స్పా ముసుగులో నిర్వహకులు వ్యభిచారం నిర్వహిస్తున్నారంటూ విశ్వసనీయ సమాచారం అందడంతో పోలీసులు రంగంలోకి దిగారు.నాలుగవ రోడ్డులో ఉన్న సెంటర్‌పై శనివారం రాత్రి ఆకస్మిక దాడి చేశారు. ముగ్గురు యువతులు, ఇద్దరు విటులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌లో పోలీసులు కేసు నమోదు చేశారు.
గచ్చిబౌలిలో పోకిరీల హల్‌చల్..గచ్చిబౌలిలో అర్ధ రాత్రి పోకిరీలు హల్‌చల్ చేశారు. పబ్‌లో ఇరువర్గాలు మధ్య ఘర్షణ, తోపులాట జరిగింది. మద్యం మత్తులో యువతిని వేధించారని ఆరోపణలు వస్తున్నాయి. అర్ధరాత్రి రోడ్డుపైకి వచ్చి యువకులు ఘర్షణ పడ్డారు.
కిరాణా షాప్‌లో ఎస్‌వోటీ తనిఖీలు..మేడ్చల్ జిల్లా పేట్ బాషీరాబాద్ పీఎస్ పరిధిలోని సుభాష్ నగర్‌లో ఉన్న కోమల్ కిరాణా షాప్‌లో మేడ్చల్ ఎస్‌వోటీ తనిఖీలు చేశారు. గత 6 నెలలుగా వినియోగదారులకు గంజాయి చాక్లెట్లు అమ్ముతున్నట్టు పోలీసులు వెల్లడించారు. నిందితుడు పివేష్ పాండే(32)ను అరెస్ట్ చేసినట్టు వివరించారు. అతడి నుంచి 200 గంజాయి చాక్లెట్ల స్వాధీనం చేసుకున్నట్టు వివరించారు. పేట్ బాషీరాబాద్ పోలీసులకు అప్పగించి కేసు నమోదు చేశారు.
హబ్సిగూడ యాక్సిడెంట్ కేసులో డ్రైవర్ అరెస్ట్.. హబ్సిగూడ రోడ్డు యాక్సిడెంట్ కేసులో డ్రైవర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. లారీ డ్రైవర్ సూరజ్ సింగ్‌ను ఓయూ పోలీసులు అరెస్ట్ చేశారు. నిన్న (శనివారం) ఉదయం హబ్సిగూడలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ ఢీ కొట్టడంతో 10వ తరగతి విద్యార్థిని మృతి చెందింది. ఆటోలో ప్రయాణిస్తున్న విద్యార్థినీ ఈ ప్రమాదంలో మృత్యువాతపడింది. లారీ ఢీ కొట్టడంతో ఆటో ఓ బస్సు కిందకు వెళ్లింది. ఈ ఘోర ప్రమాదంలో విద్యార్థిని అక్కడికక్కడే చనిపోయింది. ఇక ప్రస్తుతం ఆటో డ్రైవర్ పరిస్థితి కూడా విషమంగానే ఉంది. లారీ డ్రైవర్ సురాజ్ సింగ్‌పై 106 బీఎన్‌ఎస్ సెక్షన్ కింద పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు.

# వృద్ధులకు అమెరికా తరహా నివాసాలు అవసరం



యూఎస్‌ఏలోని డల్లాస్‌లో సీనియర్ సిటిజన్ హౌసింగ్ ప్రాజెక్టును పరిశీలిస్తున్న నరెడ్కో తెలంగాణ అధ్యక్షుడు ఎం.విజయసాయి'అమెరికాలో పెద్దవాళ్ల నివాసాల కోసం ప్రత్యేకించి కొన్ని ప్రాంతాలు ఉన్నాయి. ఈ తరహాలో మన దగ్గర చేసేందుకు అవకాశం ఉంది. క్రమంగా మనదేశంలో పెద్దవాళ్ల సంఖ్య పెరుగుతోంది. కాబట్టి జీవో 111 ప్రాంతంలో సీనియర్ సిటిజన్ హౌసింగ్‌ను ప్రభుత్వం ప్రోత్సహిస్తే బాగుంటుంది. జంట జలాశయాలను పర్యావరణ పరంగా కాపాడుకుంటూనే ఈ ప్రాంతంలో పెద్దల ఇళ్లు నిర్మించేలా సర్కారు ప్రణాళిక రూపొందిస్తే మేలు. మరో ఏడాదిలో అందుబాటులోకి రాబోతున్నట్లు సర్కారు చెబుతున్న 2050 మాస్టర్‌ప్లాన్‌లో ఇందుకు అవకాశం కల్పించాల'ని నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్(నరెడ్కో) తెలంగాణ అధ్యక్షుడు ఎం.విజయసాయి అన్నారు. ఇటీవల అమెరికా వెళ్లి వచ్చిన ఆయన.. అక్కడి రియాల్టీ తీరుతెన్నులను పరిశీలించారు. సీనియర్ హౌసింగ్ ప్రాజెక్టులను సందర్శించారు. ఈ నేపథ్యంలో అమెరికా రియాల్టీ నుంచి మన నగరం అందిపుచ్చుకోవాల్సిన అంశాలపై 'ఈనాడు' ముఖాముఖిలో పంచుకున్నారు.
అమెరికా రియాల్టీలో మీ దృష్టిని బాగా ఆకర్షించిన ప్రాజెక్టులు?.. పదవీ విరమణ అనంతరం వృద్ధాప్య జీవితం గడిపేందుకు ఫ్లోరిడా, డల్లాస్ వంటి ప్రాంతాలకు వెళ్లి స్థిరపడుతున్నారు. సముద్ర తీర ప్రాంతం.. వాతావరణం బాగుండటం, మిగతా ప్రాంతాల కంటే జీవన వ్యయం తక్కువగా ఉండటంతో ఈ ప్రాంతాల వైపు చూస్తున్నారు. పెద్ద ఎత్తున సీనియర్ సిటిజన్ హౌసింగ్ ప్రాజెక్టులు ఉన్నాయి. వీటిని అద్దెకు తీసుకోవచ్చు. దీర్ఘకాలానికి లీజ్‌కు ఇస్తారు. ఈ రెండూ కాకుండా జీవించి ఉన్నంత వరకు మాత్రమే ఇంటిపై హక్కులు ఉండేలా.. ఆ తర్వాత నిర్మాణ సంస్థ సొంతమయ్యేలా ప్రాజెక్టులు చేపడుతున్నారు. మన దగ్గర వీటి అవసరం కనిపిస్తోంది.
ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రోత్సాహకాలు ఉన్నాయి?.. అమెరికాలో అద్దె ఇళ్ల ప్రాజెక్టులు చేపట్టే సంస్థలకు అక్కడ ప్రభుత్వాలు 2 శాతం తక్కువ వడ్డీకే రుణాలు ఇస్తున్నాయి. దీంతో పెద్దలపై అధికభారం పడకుండా ఆయా ప్రాజెక్టులను లాభసాటిగా చేపట్టగల్గుతున్నారు. సింగపూర్‌లో పెద్దల కోసం వ్యక్తిగత గృహాలకు అనుమతి లేదు. నాలుగు టవర్ల ప్రాజెక్టులు చేపడితే అందులో ఒకటి పెద్దల అవసరాలు తీరేలా ఉండే నివాస ప్రాజెక్టుకు అనుమతి ఇస్తున్నారు. మన దగ్గర కూడా ఇలా చేయవచ్చు. పెద్దల ఇళ్ల ప్రాజెక్టులు, వారి అవసరాలు తీర్చే అనుబంధ సంస్థల ఏర్పాటుతో పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు ఉంటాయి.
మన దగ్గర వీటికి అంత ఆదరణ ఉంటుందా? ఎక్కడ అనువుగా ఉంటుంది?.. వైద్య, ఆరోగ్య సదుపాయాలు పెరగడంతో మన దగ్గర జీవితకాలం పెరిగింది. పదవీ విరమణ తర్వాత ఇరవై నుంచి ఇరవై ఐదేళ్ల పాటు జీవిస్తున్నారు. ఇదివరకు మాదిరి ఉమ్మడి కుటుంబాలు లేకపోవడం, సిటీలో నివాసాలు చిన్నగా ఉండటం, పిల్లలు ఇతర నగరాలు, దేశాల్లో స్థిరపడటంతో పెద్దల ఆలనాపాలనా పెద్ద సమస్యగా ఉంది. ప్రత్యేకంగా పెద్దల కోసం, వారి అవసరాలు, వైద్య సదుపాయాలు చేరువలో ఉండే ఆవాసాలకు సిటీలో డిమాండ్ ఉంది. ఇందుకు జీవో 111 ప్రాంతం అనువుగా ఉంటుంది. సిటీకి చేరువలో ఉండటంతో ఎక్కడో దూరంగా ఉన్నామనే భావన కూడా పెద్దల్లో ఉండదు. జంట జలాశయాలకు ముప్పు లేకుండా పర్యావరణ పరిరక్షణ చర్యలతోనే 2050 మాస్టర్‌ప్లాన్‌లో జోనింగ్ చేస్తే మంచిది. ఈ ప్రాంత రైతులకు ప్రయోజనం చేకూరుతుంది. పెద్దల ఇళ్లతోపాటు వారి అవసరాలు తీర్చేలా క్లినిక్, ఇతర సదుపాయాలు ఉండేలా చూడాలి. అమెరికాలో ప్రాజెక్టు చేపట్టిన సంస్థలే ఆసుపత్రులతో ఒప్పందం చేసుకుని అత్యవసర వైద్య సదుపాయాలు కల్పిస్తున్నాయి. ఆహారం నుంచి వినోదం వరకు ఆస్వాదిస్తూ.. మరింత చురుగ్గా ఉంటూ ఆరోగ్యంగా జీవించేలా అక్కడ సౌకర్యాలు కల్పిస్తున్నాయి.
మనవాళ్లు అక్కడ రియల్ ఎస్టేట్ రంగంలోకి అడుగుపెట్టారు కదా? ఏ నగరాల్లో మనవారి ప్రభావం ఉంది?
మనవాళ్లు ఇళ్లు కొనడం, అమ్మడం వంటి పనులతో పాటు కొత్త నివాస ప్రాజెక్టులు చేస్తున్నారు. తెలుగువారు అధికంగా ఉండే బోస్టన్, డల్లాస్ వంటి ప్రాంతాల్లో మన రియల్ ఎస్టేట్ వ్యాపారులు కనిపిస్తున్నారు. అక్కడ విస్తీర్ణం ఎక్కువ కాబట్టి.. వ్యక్తిగత ఇళ్లే అధికంగా ఉన్నాయి. నివాస అపార్ట్‌మెంట్లు అంటే 3 అంతస్తులకు మించవు. వాణిజ్య భవనాల్లోనే ఆకాశహర్మ్యాలు చూడొచ్చు.మనం ఇంకా ఏ విషయాల్లో మెరుగు కావాల్సి ఉంది? అక్కడి నుంచి అందిపుచ్చుకునే అంశాలేమైనా ఉన్నాయా?మన దగ్గర టైటిల్ విషయంలో చాలా వివాదాలు చుట్టుముడుతుంటాయి. అమెరికాలో ల్యాండ్ టైటిల్ గ్యారంటీ ఉండటంతో పాటు ల్యాండ్ టైటిల్ బీమా సదుపాయం ఉంది. దీంతో డెవలపర్లు భరోసాతో ఉంటారు. మన దగ్గర ఇది రావాల్సి ఉంది.రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా చాలా సులువుగా అయిపోతుంది. ప్రభుత్వ లైసెన్స్ ఇచ్చిన అటార్నీ రిజిస్ట్రేషన్ చేస్తారు. రిజిస్ట్రేషన్ కాగితాలు రెండే రెండు ఉంటాయి. అందులోనే అవసరమైన సమాచారం ఉంటుంది.ఇల్లు అద్దెకు రెంటల్ అగ్రిమెంట్లు ఉంటాయి. అంతా పద్ధతిగా జరుగుతుంది. అద్దెకుండేవారి సమగ్ర వివరాలు అందుబాటులో ఉంటాయి.. కాబట్టి 90 శాతం లావాదేవీలు సాఫీగా జరుగుతుంటాయి. 10 శాతం వాటిలో ఏమైనా సమస్యలు ఉన్నా 6 నెలల లోపే పరిష్కారం అవుతాయి. మన దగ్గర ఇల్లు ఖాళీ చేయించాలంటే కొన్నిసార్లు యజమానులు తిప్పలు పడాల్సి వస్తోంది. అందుకే ఇక్కడ రెంటల్ హౌసింగ్ అంతగా విస్తరించలేదు. రెంట్ కంట్రోల్ యాక్ట్‌ను అమల్లోకి తీసుకొస్తే మంచిది.

# అషాఢంలోనూ అమ్మకాల జోరు

**హైదరాబాద్: (అక్షరంన్యూస్)**



ఈ ఏడాది జులైలో అత్యధికంగా నమోదయ్యాయి. 7124 స్థిరాస్తుల రిజిస్ట్రేషన్లు జరిగాయి. గత ఏడాది ఇదే నెలలో జరిగిన 5557తో పోలిస్తే 28 శాతం పెరుగుదల నమోదైంది. ప్రభుత్వం భూముల ధరలను పెంచేందుకు కసరత్తు చేస్తుండటంతో... అంతకంటే ముందే రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ఎక్కువ మంది మొగ్గుచూపారు. భూముల ధరలను సవరిస్తే రిజిస్ట్రేషన్ ఛార్జీలు ఆ మేరకు పెరుగుతాయి. కాబట్టి ఆషాఢమైనా సెంటిమెంట్‌ను పక్కన పెట్టి రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. దీంతో ఇప్పటివరకు ఏడు నెలల వ్యవధిలో 46,386 ఇళ్ల లావాదేవీలు అధికారికంగా రికార్డుల్లో నమోదయ్యాయి. క్రితం ఏడాది 39,794తో పోలిస్తే ఏకంగా ఇది 40 శాతం పెరుగుదల అని నైట్ ఫ్రాంక్ ఇండియా తాజా నివేదికలో వెల్లడించింది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాలోని కొన్ని ప్రాంతాలు రాజధాని పరిధినే ఉన్నాయి. ఇక్కడ బహుళ అంతస్తుల అపార్ట్‌మెంట్లు, విల్లాల నిర్మాణాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి.్ జులైలో రిజిస్ట్రేషన్ల పరంగా రంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా 41 శాతం జరిగాయి. ఈ జిల్లాతో దాదాపుగా పోటీపడుతున్న మేడ్చల్-మల్కాజిగిరిలో 40 శాతం లావాదేవీలు జరిగాయి. హైదరాబాద్ వాటా 19 శాతంగా ఉంది.
టాప్‌లో బంజారాహిల్స్..అత్యధిక విలువైన రిజిస్ట్రేషన్లు కొన్ని నెలలుగా కోకాపేట, రాయదుర్గం ప్రాంతాలు ఉంటుండగా.. జులై 24లో బంజారాహిల్స్ టాప్‌లోకి వచ్చింది.జులైలో జరిగిన అత్యంత ఖరీదైన రిజిస్ట్రేషన్ బంజారాహిల్స్‌లో 3 వేల చ.అ.విస్తీర్ణం పైబడిన స్థిరాస్తి నమోదైంది. డాక్యుమెంట్ విలువ రూ.7.47 కోట్లుగా ఉంది.
రెండో స్థానంలో కోకాపేటలోని 3వేల చ.అ.విస్తీర్ణం కల్గిన ఇల్లు రూ.6.01 కోట్లకు రిజిస్ట్రేషన్ జరిగింది.
విలువ పరంగా మొదటి అయిదు స్థానాల్లో నిల్చిన రిజిస్ట్రేషన్లలో బంజారాహిల్స్‌లో రూ.5.37 కోట్లు, రాయదుర్గంలో రూ.4.35 కోట్లతో రెండు ఫ్లాట్లు నమోదయ్యాయి. ఇవన్నీ కూడా 3వేల చ.అ.పైన విస్తీర్ణంకల్గి ఉన్నాయి.
ఏ ధరల్లో ఎన్ని ఏళ్లు..ప్రభుత్వం నిర్ణయించిన మార్కెట్ ధర ప్రకారం రూ.50 లక్షల లోపు జులైలో 4342 ఇళ్లు రిజిస్ట్రేషన్ అయ్యాయి. అంతక్రితం ఏడాది ఈ సంఖ్య 3854గా ఉంది. పెరుగుదల 13 శాతం.రూ.50 లక్షల నుంచి కోటి రూపాయల మధ్య పెరుగుదల 51గా ఉంది. ఈ ధరల్లో 1216 నుంచి 1839 ఇళ్లకు పెరిగాయి.
కోటిపైన ధర పలికే ఇళ్ల రిజిస్ట్రేషన్లలో 94 శాతం వృద్ధి కన్పించింది. గత జులైలో 487 ఉంటే.. ఈసారి 943కి పెరిగాయి.

# రిలయన్స్‌లో ఉద్యోగాలు.. బీటెక్ విద్యార్థులకు సదవకాశం




దిల్లీ: ప్రముఖ వ్యాపార సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్ ఇంజినీరింగ్ విద్యార్థులకు గుడ్‌న్యూస్ చెప్పింది. తమ కంపెనీలోని వివిధ విభాగాల్లో ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లను నియమించుకునేందుకు గ్రాడ్యుయేట్ ఇంజినీరింగ్ ట్రైనీ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది.ఇందులో భాగంగా పెట్రో కెమికల్ నుంచి న్యూ ఎనర్జీ వరకు రిలయన్స్‌కు చెందిన వివిధ వ్యాపార విభాగాల్లో ఉద్యోగావకాశాలను కల్పించనుంది.క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించే కంపెనీలు కొన్ని విద్యా సంస్థలకే పరిమితమవుతున్నాయని, దీనివల్ల టాప్ 50 లేదా టాప్- 100 సంస్థల విద్యార్థులకే అవకాశాలు లభిస్తున్నాయని రిలయన్స్ ఓ ప్రకటనలో పేర్కొంది. దేశవ్యాప్తంగా ఉన్న ఇంజినీరింగ్ విద్యార్థులందరికీ సమాన అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో ఈ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను చేపట్టినట్లు తెలిపింది. గ్రాడ్యుయేట్ ఇంజినీర్ ట్రైనీ (%+జు%) 2024 పేరిట ప్రారంభించిన ఈ డ్రైవ్‌లో భాగంగా జనవరి 11 నుంచి 19 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు.బీటెక్, బీఈ గ్రాడ్యుయేట్లు దరఖాస్తు చేసుకోవచ్చు. ఏఐసీటీఈ ఆమోదం పొందిన విద్యా సంస్థల నుంచి కెమికల్, ఎలక్ట్రికల్, మెకానికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజినీరింగ్ పూర్తి చేసిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. షార్ట్‌లిస్ట్ చేసిన విద్యార్థులకు ఫిబ్రవరి 5 నుంచి 8 వరకు ఆన్‌లైన్ అసెస్‌మెంట్ టెస్ట్ నిర్వహిస్తారు. అందులో ఎంపికైన వారిని ఫిబ్రవరి 23 నుంచి మార్చి 11 వరకు వ్యక్తిగతంగా ఇంటర్వ్యూ చేస్తారు. మార్చి నెలాఖరుకు ఈ ఎంపిక ప్రక్రియ పూర్తవుతుంది.రిలయన్స్ అందిస్తున్న ఈ సదావకాశాన్ని ఇంజినీరింగ్ విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించింది. ఇందుకోసం ఓ వెబ్‌సైట్‌ను సైతం రిలయన్స్ అందుబాటులో ఉంచింది. అందులో అర్హత, నియామక ప్రక్రియ, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ వివరాలను అందులో పొందుపరిచింది. అభ్యర్థులు 10, 12, డిప్లొమాలో 60 శాతం మార్కులు లేదా 6 %జ+ూా% సాధించి ఉండాలి. ఇంజినీరింగ్‌లో 60 శాతం (ఏడో సెమిస్టర్/గ్రాడ్యుయేషన్) మార్కులు సాధించిన వారు అర్హులు.

# ఐటీ స్టాక్స్ ర్యాలీ.. ఆల్‌టైమ్ గరిష్ఠాలకు సూచీలు



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి సరికొత్త రికార్డులను నెలకొల్పుతూ భారీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, ఐటీ షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో..సెన్సెక్స్ 72,720.96 పాయింట్ల వద్ద, నిఫ్టీ 21,928.25 పాయింట్ల వద్ద సరికొత్త జీవనకాల గరిష్ఠాలను అందుకున్నాయి. ఆఖర్లో స్వల్పంగా క్షీణించాయి.ఉదయం 72,148.07 పాయింట్ల వద్ద లాభాల్లో సెన్సెక్స్ ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 71,982.29- 72,720.96 మధ్య సూచీ కదలాడింది. చివరికి 847.27 పాయింట్ల లాభంతో 72,568.45 వద్ద ముగిసింది. నిఫ్టీ 247.35 పాయింట్ల లాభంతో 21,894.55 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, విప్రో, టీసీఎస్ షేర్లు లాభపడ్డాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫిన్‌సర్వ్, అల్ట్రాటెక్ సిమెంట్, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు స్వల్పంగా నష్టపోయాయి. డాలరుతో రూపాయి మారకం విలువ 9 పైసలు బలపడి 82.92 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 79.53 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. ఔన్సు బంగారం ధర 2043 డాలర్లు పలుకుతోంది.ఐటీ షేర్లు జూమ్: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీల భారీ లాభాల వెనుక ఐటీ స్టాక్స్ ముఖ్య భూమిక పోషించాయి. గురువారం ఇన్ఫోసిస్, టీసీఎస్ మెరుగైన త్రైమాసిక ఫలితాలు ప్రకటించడం ఇందుక్కారణం. మార్కెట్ అంచనాలను ఇన్ఫోసిస్ అందుకోగా.. టీసీఎస్ 8.2 శాతం వృద్ధి నమోదు చేసింది. ఈ క్రమంలో మిగిలిన ఐటీ స్టాక్స్ కూడా రాణించాయి. శుక్రవారం నాటి ట్రేడింగ్‌లో ఇన్ఫీ 7 శాతానికి పైగా లాభపడగా.. టీసీఎస్ షేర్లు దాదాపు 4 శాతం మేర ఎగిశాయి.

# నైపుణ్యాలు మెరుగుపర్చుకుంటేనే వేతన పెంపు: టీసీఎస్




చెన్నై: ప్రస్తుతం సెంటిమెంట్ కాస్త బలహీనంగా ఉన్నప్పటికీ.. ఇప్పటికీ దేశంలో చాలా మంది ఐటీ సర్వీసెస్‌నే తమ కెరీర్ ఆప్షన్‌గా ఎంచుకుంటున్నారు.అయితే, ఈ రంగంలోని కంపెనీలు కొత్త వారికి గత కొన్నేళ్లుగా వార్షిక వేతనాన్ని రూ.3-4 లక్షలకే పరిమితం చేస్తున్నాయి. దీనిపై తాజాగా ప్రముఖ ఐటీ సంస్థ 'టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్' స్పందించింది.టీసీఎస్ మానవ వనరుల విభాగాధికారి మిలింద్ లక్కడ్ మాట్లాడుతూ.. అభ్యర్థుల నైపుణ్యాల ఆధారంగానే తాము వేతనాన్ని చెల్లిస్తున్నామన్నారు. కొత్త వారైనా లేక ఇతర సంస్థల నుంచి వచ్చి చేరే వారైనా తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకుంటే రెండింతల వేతనం పొందొచ్చని పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రతిభ చూపిన వారి వేతనాన్ని రూ.10 లక్షల వరకు పెంచుతున్నామని వెల్లడించారు. కంపెనీలో చేరిన తర్వాత ఫ్రెషర్లు తమ నైపుణ్యాలను పెంచుకోవడంపై దృష్టి సారించాలని సూచించారు.ఈ ఏడాదీ కళాశాల ప్రాంగణాల్లో ఎంపికలు నిర్వహిస్తామని లక్కడ్ తెలిపారు. డిసెంబరు ఆఖరుకు టీసీఎస్‌లో నికరంగా ఉద్యోగుల సంఖ్య 10,669 మంది తగ్గి 6,03,305కు చేరిందని వెల్లడించారు. కృత్రిమమేధలో ఇప్పటివరకు 1.68 లక్షల మంది ఉద్యోగులకు శిక్షణ ఇప్పించామని, జెనరేటివ్ ఏఐలో 14,000 మంది నిపుణులకు శిక్షణ ఇచ్చామని, మరో 17,000 మంది ఇదే ప్రక్రియలో ఉన్నారని తెలిపారు. తమ మొత్తం సిబ్బందిలో 65% మంది కార్యాలయాలకు రోజూ వస్తుండగా, మిగిలిన వారు హైబ్రిడ్ విధానంలో పనిచేస్తున్నారని చెప్పారు.డిసెంబరు త్రైమాసికంలో టీసీఎస్ రూ.11,735 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. ఇది 2022-23 త్రైమాసిక లాభం కంటే 8.2% అధికం. ఆదాయం కూడా రూ.58,228 కోట్ల నుంచి 4% పెరిగి రూ.60,583 కోట్లకు చేరింది.

# నువ్వులు-డ్రైఫ్రూట్స్ లడ్డు



**కావలసినవి:** తెల్ల నువ్వులు: ఒకటిన్నర కప్పు, బాదం: కప్పు, జీడిపప్పు: కప్పు, వాల్‌నట్ పలుకులు: అరకప్పు, వేయించిన పల్లీలు: కప్పు, కొబ్బరి తురుము: కప్పు, నెయ్యి: కప్పు, గోధుమపిండి: కప్పు, యాలకులపొడి: అర చెంచా, బెల్లంపొడి: రెండు కప్పులు. **తయారీ విధానం:**స్టవ్‌మీద కడాయిని పెట్టి నువ్వుల్ని వేయించుకుని తీసుకోవాలి. అలాగే బాదం, జీడిపప్పు, వాల్‌నట్ పలుకులు, కొబ్బరి తురుమును కూడా విడివిడిగా వేయించుకుని తీసుకోవాలి. అదే కడాయిలో నెయ్యి వేయాలి. అది వేడెక్కాక గోధుమపిండి, యాలకులపొడి వేసి కలిపి... రెండు నిమిషాలయ్యాక దింపేయాలి. ఇప్పుడు బెల్లంపొడిని మరో కడాయిలో వేసుకుని స్టవ్‌మీద పెట్టి పావుకప్పు నీళ్లు పోయాలి. బెల్లం కరిగి తీగపాకం వస్తున్నప్పుడు దింపేసి ఇందులో బాదం, జీడిపప్పు, పల్లీలు, వాల్‌నట్లు కలిపి చేసిన పొడితోపాటు మిగిలిన పదార్థాలను వేసుకుని అన్నింటినీ కలిపి లడ్డూల్లా చుట్టుకోవాలి.




# బరువు తగ్గడం కోసం ఉపవాసం ఉంటున్నారా?

**-గ్రీన్ టీ తాగితే రెట్టింపు ప్రయోజనం ఉంటుంది!**

ఈమధ్యకాలంలో ఆరోగ్యంపై స్పృహ పెరిగింది. అధిక బరువు ఉన్నామని అనుకునే వారు జిమ్ లకు వెళ్లడం మొదలు పెట్టారు. ఒకప్పుడు ఆరోగ్యంపై ఉన్నంత నిర్లక్ష్యం ఈ మధ్యకాలంలో కనిపించడం లేదు. ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండాలన్న కోరిక చాలా మందిలో క్రమంగా మొదలవుతోంది. బరువు తగ్గాలని, ఊబకాయం నుండి బయట పడాలని కోరుకునే వాళ్లు ఇప్పుడు చాలా మంది ఉపవాసాలు చేస్తున్నారు. వారానికి ఒకసారి ఉపవాసం ఉండటం వల్ల శరీరం శుభ్రం అవుతుందన్న విషయాన్ని వైద్యులు, న్యూట్రిషనిస్టులు అంగీకరిస్తున్న వేళ చాలా మంది ఉపవాసం ఉండేందుకు సిద్ధపడుతున్నారు. అలాగే బరువు తగ్గేందుకు గ్రీన్ టీ కూడా తాగుతున్నారు.అయితే ఈ రెండింటిని అంటే ఉపవాసం చేస్తున్నప్పుడు గ్రీన్ టీ తాగవచ్చా.. తాగితే కలిగే లాభాలు ఏంటి, ఏమైనా నష్టాలు ఉన్నాయా అనే చాలా మందిలో ఓ ప్రశ్న వస్తోంది. ఆ ప్రశ్నకు ఇప్పుడు సమాధానం చూద్దాం.

**ఉపవాసం ఉన్నప్పుడు గ్రీన్ టీతో కలిగే ప్రయోజనాలు:**

గ్రీన్ టీతో చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఆరోగ్యానికి అత్యంత ప్రయోజనకరమైన ఫ్లేవనాయిడ్లు, మొక్కల ఆధారిత ఫైటోకెమికల్స్ గ్రీన్ టీలో ఉన్నాయి. ఫ్లేవనాయిడ్స్ మీ కణాల జీవక్రియ, సిగ్నలింగ్‌ను మెరుగుపరచడంలో సహాయపడతాయి. మెదడు పనితీరు, జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది. ఫ్యాట్ బర్నింగ్, మెరుగైన అథ్లెటిక్ పనితీరు. రొమ్ము క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గుతుంది.

అల్జీమర్స్, పార్కిన్సన్స్ వ్యాధి వచ్చే ప్రమాదం తగ్గుతుంది. ఇన్ ఫ్లమేషన్ తగ్గడం ఊబకాయం, సంబంధిత రుగ్మతల ప్రమాదం తగ్గడం. గుండె జబ్బుల ప్రమాదం తగ్గుదల. టైప్-2 డయాబెటిస్ రిస్క్ తగ్గుదల. ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్ చేస్తూ గ్రీన్ టీ తాగడం వల్ల ఈ ప్రయోజనాలు చేకూరుతాయి. భవిష్యత్తులో దీర్ఘకాలిక వ్యాధులకు మీ ప్రమాదాలను తగ్గిస్తుంది. ముఖ్యంగా గ్రీన్ టీ బరువు తగ్గడానికి అలాగే అథ్లెటిక్ పనితీరును మెరుగుపరచడానికి ఉపయోగపడుతుంది. గ్రీన్ టీ డిటాక్సిఫైయర్‌గానూ పనిచేస్తుంది.

**బరువు తగ్గడానికి గ్రీన్ టీ ప్రయోజనాలు**

ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్ అనేది శక్తివంతమైన బరువు తగ్గించే వ్యూహం. మీ ఆహారంలో గ్రీన్ టీని జోడించడం వల్ల ఆ ప్రయోజనాలను రెట్టింపు చేయవచ్చు.



ముందుగా, గ్రీన్ టీ అనేది జీరో క్యాలరీ డ్రింక్. ఇది ఆకలిని అణిచివేసేందుకు, తదుపరి భోజనంలో శక్తి తీసుకోవడం తగ్గించడానికి ఉపయోగపడుతుంది. ఉపవాసంలో ఉన్నప్పుడు గ్రీన్ టీ మీ ఆకలిని అరికట్టడంలో సహాయపడుతుంది. గ్రీన్ టీ తాగుతూ ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్ ను చాలా సులభంగా చేయవచ్చు. వ్యాయామానికి ముందు గ్రీన్ టీ సారం తీసుకోవడం వల్ల కొవ్వు ఆక్సీకరణ రేట్లు, ఇన్సులిన్ సెన్సిటివిటీ, యువకులలో గ్లూకోస్ టాలరెన్స్ పెరుగుతాయని పరిశోధనలు చెబుతున్నాయి.గ్రీన్ టీ కాటెచిన్‌లు తాగడం వల్ల విశ్రాంతి సమయంలో, వ్యాయామం చేసే సమయంలో ఆరోగ్యకరమైన మగవారిలో కొవ్వు ఆక్సీకరణ మొత్తం పెరుగుతుందని మరొక అధ్యయనం కనుగొంది. చాలా ఎక్కువ యాంటీఆక్సిడెంట్ చర్యతో టీ, కోకో, బెర్రీలలో కనిపించే సమ్మేళనాలు కాటెచిన్‌లకు ఆకలిని తగ్గించడం, కొవ్వు ఆక్సీకరణ ప్రభావాలను పరిశోధకులు ఆపాదించారు.

గ్రీన్ టీ కెఫిన్ యొక్క సహజ మూలం. ఇది జీవక్రియ రేటును పెంచడానికి, కొవ్వు ఆక్సీకరణ రేటును గణనీయంగా పెంచడానికి కూడా సహాయపడుతుంది. ఆకలిని అణిచివేసేందుకు, కొవ్వు ఆక్సీకరణ రేటును పెంచడానికి, జీవక్రియ రేటును పెంచడానికి గ్రీన్ టీ ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్ కు అదనపు ప్రయోజనాన్ని అందిస్తుంది.

**గ్రీన్ టీ, ఉపవాసం: లోపాలు ఏమిటి?**

గ్రీన్ టీ తాగితే అలెర్జీలు రావడం చాలా చాలా అరుదు. అయితే కొంత మందిలో గ్రీన్ టీ తాగితే కడుపు నొప్పి వచ్చే అవకాశం ఉంది. అలాగే ఇది మలబద్ధకాన్ని కలిగిస్తుంది. గ్రీన్ టీ పదార్థాలు కాలేయం, మూత్రపిండాల సమస్యలకు కారణమవుతాయని నివేదించబడింది. అయితే దీనికి సైంటిఫిక్ ఆధారాలు మాత్రం లేవు. గ్రీన్ టీ వల్ల ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నా.. దానిని మితంగానే తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. అతి ఎక్కడా పనికి రాదని హెచ్చరిస్తున్నారు. గ్రీన్ టీ అధికంగా తీసుకోవడం వల్ల ఐరన్ శోషణకు ఆటంకం కలిగిస్తుందని, రక్తహీనతకు కారణమవుతుందని కొన్ని పరిశోధనలు చూపిస్తున్నాయి. గ్రీన్ టీలోని కెఫిన్ స్థాయిలు అవాంఛిత దుష్ప్రభావాలకు మరొక కారణం కావొచ్చు. రోజుకు ఎనిమిది కప్పులు లేదా అంతకంటే ఎక్కువ గ్రీన్ టీ తాగడం వల్ల తలనొప్పి, తలతిరగడం, వికారం వంటివి కలుగుతాయని పలు పరిశోధనల్లో తేలింది. గ్రీన్ టీ అధికంగా తాగితే భయం, నిద్ర సమస్యలు, వాంతులు, విరేచనాలు, చిరాకు, క్రమం లేని హృదయ స్పందన, వణుకు, గుండెల్లో మంట, మైకము, చెవులలో మోగడం, మూర్ఛలు, గందరగోళం వంటివి ఏర్పడతాయి.



**శరీరాన్ని నిర్విషీకరణ చేయడానికి గ్రీన్ టీ**

ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్ చేయడం వల్ల కలిగే ప్రధాన ప్రయోజనాల్లో ఒకటి ఆటోఫాగి అని పిలువబడే ప్రక్రియ. పాత సెల్యులార్ మెటీరియల్‌ని క్షీణింపజేసే "హౌస్ కీపింగ్" లేదా "రీసైక్లింగ్" ప్రక్రియ. ఆటోఫాగి సమయంలో, మీ శరీరం పనిచేయని ప్రోటీన్లు, కణాలను రీసైకిల్ చేస్తుంది.

## ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి వేడుకలు



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్టు - 18 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం కోరుట్ల బస్ స్టాండ్ ఆవరణ లోని శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి వేడుకలు. గోపా పట్టణ అధ్యక్షులు దూలం సంపత్ గౌడ్, మరియు గౌడసంఘ అధ్యక్షులు పొన్నం రవిచంద్ర గౌడ్, మండల అధ్యక్షుడు బత్తిని ఎల్ల గౌడ్, సభ్యులు బాలసాని తిరుపతి గౌడ్, పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించరు. బహుజనుల చక్రవర్తి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని దూలం సంపత్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల గౌడ సంఘం నాయకులు గౌడ యువజన సభ్యులు, తదితరులు పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## మహిళలు భద్రత కోసమే షీ టీంలు



**జ్యోతి నగర్ ఆగస్టు 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** మహిళల భద్రత కోసమే షి టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని షీ టీమ్ ఇన్చార్జ్ ఏఎస్ఐ మల్లన్న అన్నారు. అంతర్గంలోని కేజీబీవీ స్కూల్లో ని విద్యార్థులకు భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని అన్నారు. ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది స్నేహలత , సురేష్ తో పాటు విద్యార్థులు మరియు కాలేజీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి వేడుకలు



**జ్యోతి నగర్ ఆగస్టు 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** గోదావరిఖని ప్రధాన చౌరస్తా లో కోట రవి గౌడ్ గున్నాల శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. నాయకులు మాట్లాడుతూ అరాచక పాలనలో వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వారి పట్ల అధిక పనులు కఠినంగా వ్యవహరిస్తూ ఆడవారిపై అఘైత్యాలు చేస్తూ ఉండడాన్ని సహించలేని సర్దార్ సర్వాయి పాపన్న తన ఇతర కులాలకు చెందిన మిత్రులతో వారిపై ఎదురు తిరుగుతూ అందరినీ సమీకరించి ఒక సైన్యాన్ని తయారు చేసుకొని మెల్లిమెల్లిగా కోటలను కొల్లగొడుతూ సైన్యానికి తరపున ఇస్తూ చివరకు గోల్కొండ ఖిల్లా ను వశపరచుకున్న గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని వక్తలు కొనియాడారు ఇదే విధమైన స్ఫూర్తిని కొనసాగిస్తూ రాబోయే కాలంలో గౌడులు ఇతర కులాల వారిని కలుపుకొని రాజ్యాధికారం సాధించే దిశగా అడుగులు వేయాలని కోరడం జరిగింది పెద్ద ఎత్తున జోహార్ సర్దార్ సర్వాయి పాపన్న ఆశలను సాధిద్దాం సాధిద్దాం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మెరుగు హనుమంతు గౌడ్ వంగ శ్రీనివాస్ గౌడ్ మండ రమేష్ గౌడ్ బాలసాని స్వామి గౌడ్ తోడేటి శంకర్ గౌడ్ బందే నాగభూషణం గౌడ్ మూల అశోక్ గౌడ్ మూడం సురేందర్ గౌడ్ గడ్డం రవి గౌడ్ తాళ్లపల్లి కృష్ణ గౌడ్ పొన్నం విద్యా లక్ష్మణ్ గౌడ్, నీడ రమేష్ గౌడ్, రంగు రాజయ్య గౌడ్ మద్ది శ్రీనివాస్ గౌడ్ చిన్న యాదగిరి గౌడ్ గోపగోని సతీష్ గౌడ్ గోపగోని నవీన్ గౌడ్ బండ రాము గౌడ్ వేరుకొండ ప్రవీణ్ గౌడ్, సిరిసెట్టి తిరుపతి గౌడ్ బుర్ర దేవేందర్ గౌడ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ భూసారపు సంతోష్ తిరుపతి గౌడ్ సంపత్ గౌడ్ పొన్నం అంజయ్య గౌడ్ ఇంకా అధిక సంఖ్యలో గౌడులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నా, చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్.వడ్ల బాలరాజు



**నాగర్ కర్నూల్ ఆగస్టు 18 శేరిలింగంపల్లి ప్రతినిధి :** అక్క, చెల్లెళ్లకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపిన వడ్ల బాలరాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నా, చెల్లెల్ల అనురాగ బంధం మరింత బలపడే రోజు..అమ్మ చూపించే ప్రేమ, నాన్న కనబరిచే భద్రత కలిపి ప్రతిబింబించే రూపం అన్న రాకా అంటే నిండు పున్నమి. నిండుపున్నమి రోజు ధరించే రక్షకు రాఖీ అని పేరు. ఈ రక్షాబంధనంలో దాగిన మూడు పోగుల దారం..మూడు ముడులు...ఆరోగ్యం, ఆయువు, సంపదకు సంకేతం. చిరునవ్వుకు చిరునామావి మంచిమనసుకి మారురూపానివిమమతలకు యతకు నిలువెత్తు రూపానివి అని వడ్ల బాలరాజు తెలిపారు.అన్ని మతాల ప్రజలను గౌరవించాలి,బంగ్లాదేశ్ హిందువులపై జరుపుతున్న దాడులు ఖండించిన ముస్లిం సోదరులు జ్యోతి నగర్ ఆగస్టు 18 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ...గోదావరిఖని జామ మజీద్ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం నిరసన వ్యక్తం చేశారు.

## గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ర్యాలి

**- హిందు ప్రజలపై జరుగుతున్న దాడులను ఖండించారు**



**ఆగస్టు 18, అక్షరం న్యూస్:** ప్రజా స్వామ్య దేశంలో అన్ని వర్గాల ప్రజల కుల మతాలను గౌరవించాలని సూచించారు..తక్షణమే..హిందు మత బంధువులపై దాడులను నిలిపివేస్తూ...శాంతి నెలకోల్పే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఒక మతాన్ని కించపరచడం..మరొక మతాన్ని దూషించమని ఈ మత గ్రంథం ప్రోత్సహించదని పేర్కొన్నారు...ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా...అన్ని మతాల ప్రజలకు శాంతి సందేశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సనా ఫకృద్ధిన్ .. ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డివిజన్ ప్రెసిడెంట్ రియాజ్, అబ్దుల్ సత్తార్ ,సర్వర్, అబ్దుల్, మైనారిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముత్యాలమ్మ బోనాల పండుగ





**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 18 (అక్షరంన్యూస్):** 57వ డివిజన్ వడ్డెర కాలనీలో గత వంద సంవత్సరాల చరిత్ర కలిగి సత్యం కలిగిన తల్లి వడ్డెర కాలనీ ముత్యాలమ్మ,పురాతన గుడి స్థానంలో గత సంవత్సరం నూతన గుడి నిర్మించటం జరిగింది. ఈ ఏడు శ్రావణమాసం రెండో ఆదివారం సందర్భంగా మొదటి సంవత్సరం బోనాల జాతర ఘనంగ జరిగాయి వందలాది మంది భక్తులు ఉదయం నుండే గుడికి వచ్చి ఉదయం. 8గంటలకు అమ్మవారికి అభిషేకం చేయటం జరిగింది. తర్వాత 11:30 గంటలనుండి బోనాలు పెద్దఎత్తున ఆ ప్రాంత ఆడబిడ్డలు వారి ఇండ్లల్లో బోనాలు వండుకొని అంబరానంటే సంబరాలతో డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా బొనమెత్తుకొని ఆసత్యంగల్ల ముత్యాలమ్మ తల్లికి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా గుడి వ్యవస్థాపకులు ఖమ్మం నగర బిఆర్ ఎస్ అధ్యక్షులు 53 డివిజన్ కార్పొరేటర్ పగడాల నాగరాజు శ్రీవిద్య వారు హాజరై బోనం ఎత్తి అమ్మవారికి మొక్కులు చెలించి ప్రత్యేక పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో గుడి కమిటీ సభ్యులు ఆలకుంట శ్రీను,సంపంగి రాములు, ఆలకుంట రవి,సంపంగి లక్ష్మయ్య, నారాయణ, ఆలకుంట ఎల్లయ్య,దండుగుల కోటేశ్వరావు , సంపంగి మంగయ్య,దండుగుల రమేష్, ఆలకుంట నాగేశ్వరావు,వల్లెపు బాలకృష్ణ, సంపంగి మల్లయ్య ,వల్లెపు వెంకన్న ,సంపంగి రాజా, దేవిశెట్టి ప్రభాకర్,ఆలకుంట నర్సింహారావు, దుంప కృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

# తబితా ఆశ్రమంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**- తబితా ఆశ్రమ పిల్లలకు అండగ ఉంటాం**
**- మేడ చక్రపాణి, మంచిగట్ల దయాకర్**



**జ్యోతి నగర్ ఆగస్టు 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఆత్మీయ బంధానికి ప్రతీక రక్షాబంధన్ అన్నచెల్లేళ్ల బంధానికి చేప్పలేనీ ప్రేమ రక్షాబంధన్, అన్నా చెల్లెళ్ల అనురాగ బంధానికి అంతులేని గౌరవం కల్పించే పండుగే రాఖీ పండగ అని గోదావరిఖని బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు మేడ చక్రపాణి ఐక్య వేదిక స్వచ్ఛంద సంస్థల అధ్యక్షులు మంచికట్ల దయాకర్ పేర్కొన్నారు. రామగుండం తబితా ఆశ్రమంలో బుధవారం రోజున ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ లిమద్దెల దినేష్లి నేతృత్వంలో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. . రాఖీ పండుగ వేడుకలు అంటే కుటుంబంలో అన్నయలకు తమ్ములకు ఆక్క చెల్లెళ్ల ఆత్మీయత అనురాగాలు వారి వివాహాల అనంతరం కూడా కొనసాగెందుకు ఈ రాఖీ పండుగ తోడ్పాడుతుందనీ అన్నయ్య క్షేమంగా ఉండాలని అమ్మలా లాలించి నాన్న ల ఆదరించాలని ఆకాంక్షిస్తూ సోదరి తన అన్నదమ్ములకు రక్ష కట్టి నా రక్షణ బాధ్యత నీదే అంటు గుర్తు చేస్తారు. జీవితాంతం రక్షణగా నిలుస్తానని మాట ఇస్తూ సోదరుడు తన తోబుట్టువుకు శుభాకాంక్షలు ఆశీస్సులతో పాటు కానుకలు ఇచ్చి సంతోష పెట్టడం సంప్రదాయం గా వస్తుందన్నారు. మద్దెల దినేష్ మాట్లాడుతూ తబితా ఆశ్రమంలో సేద తీరుతున్న పిల్లల మా కుటుంబ సభ్యులే అని వారి మధ్య ప్రతి ఎడాది రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. అడ్వకేట్స్ కొప్పుల నరేష్, బాను కృష్ణ మాట్లాడుతూ తబితా ఆశ్రమ పిల్లలను చూసుకోవడం వారికి అండగా నిలవడం చాలా గొప్ప విషయం అని వారందరినీ గారు ప్రత్యేకంగ అభినందించారు. మావంతు కూడా పిల్లలకు సహాయ సహకారాలు ఉంటాయని అతిథులు పిల్లలకు హామీ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కాంట్రాక్ట్ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఏం.ఏ గౌస్, కళాకారులు రచయిత వై లెనిన్, తోడుకునూరి రమేష్ తో పాటు వీరేందర్ నాయక్ విమల భారత్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రైనీ డాక్టర్‌పై జరిగిన అత్యాచారం హత్యను ఖండిస్తున్నాం







**- ఖమ్మం డిస్టిక్ బార్ అసోసియేషన్**

**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 18 (అక్షరంన్యూస్):** ఖమ్మం డిస్టిక్ బార్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలోని ప్రెస్క్లబ్లో వారు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నేరెళ్ల శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ, కలకత్తాలో ట్రైనీ డాక్టర్ పై జరిగిన అత్యాచార హత్యను తాము ఖండిస్తున్నామని ప్రస్తుతం డాక్టర్లు చేస్తున్న విధుల బహిష్కరణ ర్యాలీని తాము పూర్తి మద్దతు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ విషయంలో డాక్టర్స్ ఏ నిర్ణయం తీసుకున్న తామంతా వారికి సపోర్ట్ గా ఉంటూ వాళ్లతో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కేసును తప్పుదోవ పట్టించే విధంగా అక్కడే కొందరు వ్యక్తులు ప్రయత్నించారని అయితే హైకోర్టు ఈ విషయమై సంబంధిత అధికారులకు చివాట్లు పెట్టి సిబిఐకి కేసును అప్పగించిందని ఈ విషయంలో అక్కడి సీఎం మమతా బెనర్జీ గవర్నమెంట్ ఫెయిల్ అయిందని, మమత బెనర్జీ రాజీనామా చేసి తన నిజాయితీని నిరూపించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని పత్రిక ముఖంగా ఆయన తెలియజేశారు. అసలైన నిందితులను తప్పించడానికి కొందరు అధికారులు ప్రయత్నిస్తున్నారని తెలిపారు.తాము ర్యాలీని నిర్వహించబోతున్నట్లుగా పేర్కొన్నారు . త్వరలో తమ బృందం కలకత్తా వెళ్లి ఆమె తల్లిదండ్రులను కలిసి పరామర్శించి, ఈ సంఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలుసుకోవడానికి తమ బృందం కలకత్తా వెళ్లబోతున్నట్లుగా వెళ్లేముందు ప్రెస్ కు తెలుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుగ్గాల వెంకటేశ్వర గుప్తా న్యాయవాదా పరిషద్ ఖమ్మం, డిస్ట్రిక్ట్ సెక్రటరీ తాళ్లూరి దిలీప్ చౌదరి , సహస్ర వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ , పసుపులేటి శ్రీనివాస్ , %వఙ% పబ్లిక్ ప్రాసెక్యూటర్ రుద్రాక్ష దుర్గారని , విస్తరణ హిందూ పరిషద్ ఉమెన వింగ్ ప్రెసిడెంట్ పాల్గొన్నారు.

# స్నేహితుల కుటుంబాలకు ఆర్థిక సాయం..







**- వైరా ఏసిపీ రెహమాన్, వనమా విశ్వేశ్వర రావు ల చేతుల మీదుగా 1,20,000 సాయం అందజేత..**

**ఖమ్మం/ వైరా ఆగస్టు 18 (అక్షరంన్యూస్):**

బాల్యంలో తమ తోటి చదువుకున్న ఇద్దరు స్నేహితులు మృతి చెందటంతో వారి కుటుంబాలకు మధు - ఠాగూర్ 1997-98 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆర్థిక చేయూత నందించారు...అంతేకాక మానసిక సమస్యతో బాధపడుతున్న మరో స్నేహితునికి కూడా సాయం అందించారు.

వైరాకు చెందిన తల్లపురెడ్డి కొండారెడ్డి కుటుంబానికి 50వేలు రూపాయలు వైరా మండలం కోష్టాల గ్రామానికి చెందిన మానసిక సమస్యతో బాధపడుతున్న లింగాల ప్రసాద్ కు 40వేలు, అంతేకాక వైరాకు చెందిన సూతకాని రజినీకాంత్ కుటుంబానికి 30వేలు ఆర్థిక సాయం వైరా ఏసీపి రెహమాన్ వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు ల చేతుల మీదుగా ఆయా కుటుంబాలకు నగదు సాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చనిపోయిన మిత్రులకు సైతం గుర్తుపెట్టుకుని వారి కుటుంబాలకు ఆర్థిక చేయూతను అందించడం ఎంతో అభినందనీయమని మధు - ఠాగూర్ విద్యాలయం 1997-98 బ్యాచ్ విద్యార్థులను వారు అభినందించారు.. స్నేహితులంతా ఒకే కుటుంబంగా మారి ఇటువంటి సేవ దృక్పథం అలవర్చుకోవడం ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మిట్టపల్లి కిరణ్ కుమార్, నందిగామ మనోహర్, సముద్రాల మురళీకృష్ణ, బట్టు నరసింహారావు సింగు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మహిళలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

**- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి విక్రమార్క..**



**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 18 (అక్షరంన్యూస్):** నేడు రాష్ట్ర వ్యాప్తంగా రాఖీ పౌర్ణమి జరుపుకుంటున్న మహిళలందరికీ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క ఆదివారం శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను మహరానులుగా చూడటమే ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యం. ప్రతి అక్కకు, ప్రతి చెల్లెమ్మ కు ఇందిరమ్మ రాజ్యం లో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం పెద్దన్నగా అండగా ఉంటుంది. మహిళల సంక్షేమమే లక్ష్యంగా ...వారి రక్షణే ధ్యేయంగా ప్రజా పాలన సాగిస్తున్నాం. ఎన్నికలకు ముందు మహిళలకు మాట ఇచ్చినట్టుగా అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత ఆర్టీసీ బస్సు రవాణా పథకాన్ని ప్రారంభించాం. రూ. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ను మహిళలకు అందిస్తున్నాం.అదే విధంగా డ్వాక్రా మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి వడ్డీ లేని రుణాలను ఇచ్చాం. మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడానికి ఈ ఐదు సంవత్సరాలలో వడ్డీ లేని రుణాలు లక్ష కోట్ల రూపాయలు అందిస్తాం. మహిళలను మహాలక్ష్మి గా మా ప్రభుత్వం చూసుకుంటుంది. ఒక అన్నగా ఒక తమ్ముడిగా ఎప్పుడు అండగా ఉంటాము. రాఖీ పౌర్ణమి సందర్భంగా మహిళాలోకానికి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క్ తెలిపారు.

## ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



**కరీంనగర్, తిమ్మాపూర్ ఆగస్టు 18 (అక్షరం న్యూస్):** మొగలాయి పాలకుల ఆధిపత్యంపై తిరుగుబాటు చేసిన తెలంగాణ శివాజీ, సర్దార్ సర్వాయి పాపన్న 374 వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పలు కుల సంఘాలు, రాజకీయ పార్టీల నేతల ఆధ్వర్యంలో నగర శివారులోని మానేరు వంతెనపై ఉన్న సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌడ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నల్లగొండ తిరుపతి గౌడ్ మాట్లాడుతూ బహుజన ఆశాజ్యోతి సర్వాయి పాపన్న గౌడ్ సమాజానికి చేసిన సేవలను గుర్తు చేశారు.గోల్కొండ నవాబులను ఎదిరించి తెలంగాణ కీర్తి పతాకాన్ని ఎగరవేసిన గొప్పవీరుడని కొనియాడారు. పాపన్న అడుగుజాడల్లో అందరు నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్యాల రాములు గౌడ్, నియోజవర్గ ఇన్చార్జ్ గోపగోని నవీన్ గౌడ్, తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ గౌడ్, కరీంనగర్ మండలం అధ్యక్షులు బుస శ్రీనివాస్ గౌడ్,కలర్ సత్తన్న గౌడ్, ఎరకల శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సోదర సోదరీమణులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు

**- బేరి రామచంద్ర యాదవ్**



**శేరిలింగంపల్లి ఆగస్టు 18 అక్షరం ప్రతినిధి :** శేరిలింగంపల్లి అన్నాచెల్లెళ్ల మధ్య అనుబంధాన్ని చాటే రాఖీ పండుగ వచ్చేస్తోంది. రాఖీ అంటే 'రక్షణ' అని అర్థముంది. రాఖీ పండుగనే రక్షా బంధన్ అని పిలుస్తారు. 'రక్ష' అంటే రక్షించడం, 'బంధన్' సూత్రం కట్టడం అని అర్థం. అన్న లేదా తమ్ముడు విజయం దిశగా అడుగేయాలని, అత్యున్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకుంటూ.. రాఖీ కడుతుంది. సోదరుడి విజయాన్ని సోదరి కాంక్షిస్తే.. ఏ కష్టమైనా నీకు అండగా నిలుస్తానని సోదరుడు హామీ ఇస్తాడు. తనను సంతోషపెట్టడానికి చిరుకానుకలు ఇస్తాడు అని బేరి రామచంద్ర యాదవ్ తెలిపారు.

## ఆవుల రాజిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు...



**మెదక్, బ్యూరో, నర్సాపూర్, ఆగస్టు, 18( అక్షర న్యూస్ ):** మెదక్ జిల్లా నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో పిసిసి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన తాజా మాజీ సర్పంచ్ చంద్ర గౌడ్ మహేష్ గౌడ్ శ్రీశైలం శ్రీకాంత్ గౌడ్ హిమాయత్ అలీ దుర్గేష్ పెంటయ్య రాజు రవి కృష్ణ నర్సింగ్ రావు బిక్షపతి యాదవ్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజనేయులు గౌడ్ హత్నూర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్రే కృష్ణ నాయకులు కొన్యాల వెంకటేష్ యాద గౌడ్ సురేందర్ రెడ్డి అశోక్ సందీప్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి



**మెదక్, బ్యూరో, నర్సాపూర్, ఆగస్టు, 18( అక్షరం న్యూస్):** మెదక్ జిల్లా నర్సాపూర్ లో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలలో పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా నాయకులు వాల్టాస్ మల్లేష్ గౌడ్ సొసైటీ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ రమేష్ గౌడ్ ఆంజనేయులు లక్ష్మణ్ గౌడ్, సుధీర్ గౌడ్ నర్సింహా గౌడ్ వెంకట్ గౌడ్ కిరణ్ గౌడ్ గణేష్ గౌడ్ కృష్ణ గౌడ్ విజయ్ గౌడ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బిల్లుపాడు ఏఈఓ నాగులు బాణాపురంకు బదిలీ..



**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 18 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలోని బిల్లుపాడు వ్యవసాయ విస్తరణ అధికారిగా పనిచేస్తున్న షేక్ నాగుల్ మీరా బదిలీపై ముదిగొండ మండలం బాణాపురం క్లస్టర్ కి వెళ్లారు. 2017 నుంచి తలాడ మండలం బిల్లుపాడులో ఏడు సంవత్సరాల ఆరు నెలలుగా విధులు నిర్వహించారు. సాధారణ బదిలీలో భాగంగా ఇక్కడి నుంచి ముదిగొండ వెళ్లడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఇంతకాలం సహకరించిన గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సమస్యలు పరిష్కారంలో తన వంతు కృషి చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా హనుమాండ్ల ఝాన్సీరెడ్డి జన్మదిన వేడుకలు



**కొడకండ్ల,ఆగస్ట్18(అక్షరం న్యూస్):** కొడకండ్ల మండలంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో ఝాన్సీ రెడ్డి పుట్టినరోజు వేడుకలు కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సురేష్ నాయక్ మాట్లాడుతూ పాలకుర్తిలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ, నిరంతరం ప్రజాసేవచేస్తూ పాలకుర్తి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అని ఇలాంటి జన్మదిన వేడుకలు ఆమె మరెన్నో జరుపుకోవాలని కలకాలం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యా లతో ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరారు. అనంతరం రైతులకు ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు. అనంతరం మండల ముఖ్య నాయకులు కీసర సునీల్ రెడ్డి రుణ మాఫీ అయిన రైతులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు హనుమాండ్ల తిరుపతిరెడ్డి,నిరంజన్ రెడ్డి,కొడకండ్ల మండల ఇన్చార్జి ప్రసాద్ రెడ్డి,జిల్లా నాయకులు, నియోజకవర్గ యూత్ నాయకులు, మహిళా మండల నాయకులు, మండల యూత్ నాయకులు, నియోజకవర్గ ఎన్ ఎస్ యు ఐ నాయకులు,సోషల్ మీడియా కోఆర్డినేటర్లు,ముఖ్యకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రజక జనసేన సంఘం పట్టణ అధ్యక్షులుగా సుంకర అజిత్



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఆగస్టు 18/ అక్షరం న్యూస్:** రజక జనసేన సంఘం పట్టణ అధ్యక్షులుగా సుంకర అజిత్ విజయం సాధించారు. కొత్తగూడెం పట్టణ ఉర్దూఘర్ లో ఆదివారం జరిగిన రజక జనసేనా సంఘం ఎన్నికలు కోలాహలంగా మారాయి. ఎన్నికల్లో సుంకర అజిత్ మేడిపల్లి, మల్లయ్య, మంచినీళ్ల భిక్షం, అనంత సరోజ, తదితర అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేశారు. పోటీ చేసిన అభ్యర్థులను ఎన్నికైనందుకు కొత్తగూడెంలోని రజక కుటుంబాలు బారులు తీరారు. ఎన్నికలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటలకు జరిగాయి. అనంతరం జరిగిన ఓట్ల లెక్కింపులో ఎన్నికల గుర్తు అయిన కుర్చీ పై పోటీ చేసిన సుంకర అజిత్ కు 306 ఓట్లు రాగా, కుండ గుర్తుపై పోటీ చేసిన మేడిపల్లి మధ్యలోనే విత్ డ్రా చేసుకున్నారు. బరిలో ఉన్న బ్యాట్ గుర్తుపై పోటీ చేసిన మంచినీళ్ల బిక్షంకు 28 ఓట్లు రాగా, మిక్సీ గుర్తుపై పోటీ చేసిన అనంత సరోజ కు 79 ఓట్లు పోలయ్యాయి. రజక జనసేవ సేవా సంఘం తొలిసారిగా ప్రజాస్వామ్య పద్ధతిలో బ్యాలెట్ బాక్స్ నమూనాతో ఎన్నికలు నిర్వహించారు. సుంకర అజిత్ కు 306 ఓట్లు అత్యధికంగా నమోదు చేసుకుని చివరికి విజయం సాధించారు. తాను రజక జనసేన సంఘం తరఫున పట్టణ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం ఎంతో సంతోషంగా ఉందని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం పట్టణంలో ఉన్న రజకుల సంక్షేమం కోసం నిత్యం కృషి చేస్తానని సుంకర అజిత్ హామీ ఇచ్చారు. రాష్ట్రాన్ని వెళుతున్న పాలకులు రజకుల సంక్షేమం కోసం చిన్నచూపు చూస్తున్నారని, రజకుల సమస్యలు పరిష్కారం కోసం రానున్న రోజుల్లో దశలవారి ఉద్యమానికైనా సిద్ధంగా ఉంటానని, అందుకు రజక కుటుంబాలు అందరూ తమకు సహకరించాలని కోరారు. గెలుపొందిన సుంకర అజిత్ కు వివేకానంద యూత్ సభ్యులు లగడపాటి రమేష్ సీనియర్, పాత్రికేయులు సీమకుర్తి రామకృష్ణ, నక్క శాంసన్ రాజులు అభినందనలు తెలిపారు.

# గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు







**ఖమ్మం/వైరా ఆగస్టు 18 (అక్షరంన్యూస్):** వైరా నియోజకవర్గ కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ మున్సిపల్ చైర్మన్ జైపాల్ గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ముందు సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహానికి సంఘం నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ సర్దార్ పాపన్న గౌడ్ తెలంగాణ సాయుధ పోరాటంలో భూమికోసం భుక్తి కోసం బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పనిచేసిన మహోన్నత వ్యక్తి అని కొని ఆడారు ఆయన త్యాగాల ఫలితంగా బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బాల బోయిన నరసింహారావు చీపు వెంకటేశ్వరరావు చలమల రామకృష్ణ దారగాని కృష్ణమూర్తి పరస రవి పిచ్చయ్య గాలిబు సైదులు మాచర్ల ఆదినారాయణ కారుకొండ నరేష్ చింతల నరసింహారావు, నాగేశ్వరరావు ఎం హరిబాబు ఉయ్యూరు నాగేశ్వరరావు పరస రామకృష్ణ పామర్తి సురేష్ సత్యనారాయణ మిద్ద శీను కృష్ణ, పరస శీను పరసవెంకటేశ్వర్లు, రవికాంత్,గున్నాల సురేష్, రామకృష్ణ, పూర్ణ కంటి రామారావు ,తదితరులు పాల్గొన్నారు.

# పాపన్న చరిత్రను మార్గదర్శకంగా తీసుకోవాలి





**- మాజీ ఎంపీపీ వై కుమార్ గౌడ్**

**జనగామ జిల్లా /రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ )ఆగస్టు 18:** మొఘల్ సామ్రాజ్యవాదులను గడగడలాడించిన బహుజన పోరాట వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న బహుజనుల పాలిట బాహుబలి అని మాజీ ఎంపీపీ వై.కుమార్ గౌడ్ అన్నారు. మూడున్నర శతాబ్దాల … నిరూపించిన బహుజన పోరాట విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి వేడుకలు మండలంలో ఆదివారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలో సర్వాయి పాపన్న చి త్రపటానికి మాజీ ఎంపీపీ వై.కుమార్ గౌడ్ తదితరులు. అలాగే పాపన్న పురుడు పోసుకున్న మండలంలోని ఖిలాషాపూర్ లో జయంతి వేడుకలు మండలంలో ఆదివారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలో అలాగే పాపన్న పురుడు పోసుకున్న మండలంలోని ఖిలాషాపూర్ పోరు గడ్డలో ఆయన … లర్పించారు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వై.కుమార్ గౌడ్ మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధికార రుచి చూపించిన సర్వాయి పాపన్న ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. స్వయం శక్తితో పాపన్న బహుజనుల రాజు అయ్యాడని, ఆయన చరిత్రను బహుజన లందరూ మార్గదర్శకంగా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కోళ్ల రవిగౌడ్, మల్కపురం లక్ష్మయ్య, కోళ్ల రాజుగౌడ్, గైని శ్రీనివాస్, యాకస్వామి, బండి కుమార్, ఉప్పలయ్య, రంగు రాజు, శ్రీకాంత్, సురేష్, సతీష్, ముప్పిడి సాంబ, చెరుకు నర్సిం హులు, మధు, సాయి, హరీష్, బాల్నె రాజయ్య, ఖిలాషాపూర్ తాజా మాజీ సర్పంచ్ ముప్పిడి శ్రీధర్, రంగు మురళి, బీమగోని చంద్రయ్య,

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609